29-6Pg1exHMNWJQEBPRCK.qxd:29-6Pg1exHMNWJQEBPRCK.qxd 1/1/02 7:06 AM Page 1

ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
29-6-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 150 పేజీలు: 12 వెల: 6.50

జవహర్ రెడ్డి, పూనంకు మళ్లీ పోస్టింగ్‌లు 2లో

'నీట్'పై దద్దరిల్లిన ఉభయసభలు 5లో

# రాష్ట్రానికి జీవనాడి పోలవరం


## ఇంత అసాధారణ ప్రాజెక్టును ధ్వంసం చేసిన జగన్

### గత ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లే దెబ్బతిన్న డయాఫ్రంవాల్

### జగన్ ప్రమాణం చేస్తూనే పోలవరం ఆపేశారు..

### గత ఐదేళ్లలో 3.84% పనులే జరిగాయి

### ప్రాజెక్టు శ్వేతపత్రంలో వివరించిన సిఎం చంద్రబాబు



శుక్రవారం పోలవరంపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా ప్రాజెక్ట్ గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:**నదుల అనుసంధానానికి పోలవరం గుండెవంటిదని సీఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు.రాష్ట్ర అభివృద్ధికి జీవనాడి ఈ బృహత్తర ప్రాజెక్ట్ అన్నారు. బహుశా ఇంత ప్రాజెక్టు ఎక్కడా ఉండదన్నారు. ఇటువంటి పోలవరానికి శాపంగా గత ముఖ్యమంత్రి జగన్ పాల్పడ్డారన్నారు.ఆయన జాతికి తీవ్ర విఘాతం కలిగించారన్నారు. ఒక వ్యక్తి మూర్ఖత్వం వల్ల జాతికి ఎంత నష్టం వాటిల్లుతుందో పోలవరం విషయంలో జగన్ వ్యవహరించిన తీరు స్పష్టం చేస్తుందన్నారు. వ్యవస్థలన్నింటినితో పాటు గత ఐదేళ్ళలో ఇరిగేషన్ సిస్టమ్‌ను ఆయన విధ్వంసం చేసారన్నారు. పోలవరం అంశంపై మేధావులు,నిపుణులు,మీడియా,ప్రజాభిప్రాయం తీసుకున్న తరువాతనే ఒక నిర్ణయం తీసుకోగలమన్నారు. ఇప్పుడొక అనిశ్చితి ఉందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్‌పై శ్వేతపత్రం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన గత అయిదేళ్ళలో పోలవరం నిర్మాణంలో చోటు చేసుకున్న అనేకంశాలపై సమగ్రంగా వివరించారు.రాష్ట్రానికి విభజన కంటే జగన్ వలనే ఎక్కువ నష్టం జరిగిందన్నారు. ఎటువంటి అవగాహన లేకుండా ప్రాజెక్ట్ విషయంలో వ్యవహరించాలన్నారు.నిజాలన్ని దాచిపెట్టి ప్రాజెక్ట్ నిర్మాణం ఇప్పుడు పూర్తవుతుంది, అప్పుడు పూర్తవుతుందంటూ అబద్దాలు చెప్పారన్నారు. గతంలో జగన్ శాసనసభలో చేసిన ప్రసంగాలను ఆయన ఈ సందర్భంగా మీడియాకు చూపించారు.గత అయిదేళ్ళలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు సంబంధించిన పురోగతిని రాష్ట్ర ప్రజల ముందుంచాలన్న ఉద్దేశ్యంతో శ్వేత >>2

# 100 రోజుల్లో 203 అన్న క్యాంటీన్లు

## మంత్రి పి.నారాయణ

**విజయవాడ జూన్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని 203 అన్న క్యాంటీన్ లను వంద రోజుల్లోగా తిరిగి ప్రారంభించేలా ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించిందన్న పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖలోని పలు విభాగాల శాఖాధిపతులు, సీనియర్ అధికారులతో మంత్రి నారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ సింఘాలతో కలిసి విజయవాడలోని సీఆర్డిఏ ప్రధాన కార్యాలయంలో పలు కీలక అంశాలపై అధికారులకు సూచనలు చేశారు..సెప్టంబర్ 21వతేదీ నాటికి అన్న క్యాంటీన్లు పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గతంలో >>2

# జలదిగ్బంధంలో ఢిల్లీ

## దేశీయ విమాన సర్వీసులు రద్దు

### టెర్మినల్-1 పైకప్పు కూలడంతో ఆరుగురికి గాయాలు, ఒకరి మృతి

### ఢిల్లీ మంత్రుల నివాసాల్లోకి వర్షపునీరు


శుక్రవారం విమానాశ్రయం టెర్మినల్ వన్‌లో కూలిన పైకప్పు పరిశీలిస్తున్న విమానయానశాఖమంత్రి రామ్మోహన్‌నాయుడు

**న్యూఢిల్లీ,జూన్ 28:** దేశరాజధాని ఢిల్లీనగరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాజధాని నగరానికి నైరుతి తీవ్రత ఎక్కువగా ఉంది. పలుప్రాంతాల్లోకి పెద్ద మొత్తంలో వరదనీరు వచ్చింది. గడచిన 24 గంటల్లో సఫ్దర్‌జంగ్‌లో 228.1 మిల్లీమీటర్ల వాన పడింది. ముందురోజరాత్రి కేవలం మూడు గంటల్లోనే 148.5 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. చాలా కాలనీలో >>2

# ముగ్గురు ఐపిఎస్ అధికారుల బదలీ

## ఎసిబి డిజిగా అతుల్ సింగ్

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ ప్రభుత్వం ముగ్గురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది.విశాఖ పట్టణం కమీషనర్ ఆఫ్ పోలీసును అదనపు డీజీపీగా నియమించింది. ఆయన సిఐడి విభాగానికి నిర్వహిస్తారు.ఇప్పటి వరకు ఈ బాధ్యతలను అదనంగా నిర్వహిస్తున్న హరీష్‌కుమార్ గుప్తా రిలీవ్ అవుతారు.విశాఖ పోలీసు కమీషనర్ శంకా బ్రాత బాగ్చీ నియమితులయ్యారు.ఎడీజీపీ ఎపీఎస్పీ బెటాలియన్ ఆతుల్ సింగ్ ఎసీబీ డైరెక్టర్ జనరల్‌గా నియమితులయ్యారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత పలువురు ఐపిఎస్ >>2

# మాజీమంత్రి పెద్దిరెడ్డి వెంకన్న దర్శనాల దందా

## ఆయన సిఫార్సు లేఖపై ఒకేరోజు 58మందికి బ్రేక్ దర్శనాలు

## విజిలెన్స్ దర్యాప్తులో వెలుగులోకి

**తిరుపతి,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్యభక్తులకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలు గగనమైపోయి, క్షణకాల దర్శనం కన్నీరుపెట్టిస్తున్న తరుణంలో ఏకంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తన పాలనలో గత మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సిఫార్సు లేఖపై ఒకేరోజు 58మందికి దర్శనాలు జారీచేయడం సంచలనంగా మారింది. సహజంగానే ఎవరైనా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిల సిఫార్సు లేఖలు తీసుకువస్తే సవాలక్ష ప్రశ్నలు వేసే తిరుమలలోని అదనపు ఇఒ/జెఇఒ కార్యాలయంలోని సూపరింటెండెంట్‌లు ఇన్ని దర్శనాలు ఎలా మంజూరుచేశారనేది ఇప్పుడు టిటిడిని కుదిపేస్తోంది. అంతేగాక సిఫార్సు లేఖపై 6మందికి పరిమితం చేసే జెఇఒ కార్యాలయం సిబ్బంది ఒకేరోజు భారీసంఖ్యలో నాలుగు తోమాల దర్శనాలు, 3 కల్యాణాలు, 54విఐపి బ్రేక్ దర్శనాలు జారీచేయడం వెనుక ఎవరికి ఎంత భాగస్వామ్యం ఉందనేది బయటకు రానుంది. ఈ దర్శనాల దందా వెనుక మాజీ మంత్రి పెద్దిరెడ్డి హస్తం ఉందా?లేక ఆయన అనుచరులు అక్రమాలు పాల్పడ్డారా!?అనేది రాష్ట్ర విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం దర్యాప్తులో వెలుగుచూడనున్నాయి. ఆలస్యంగా బయటకు వచ్చిన పెద్దిరెడ్డి దర్శనాల సిఫార్సు లేఖ దందా బాగోతం మాత్రం ఇప్పుడు టిటిడి మాజీ ఇఒ ధర్మారెడ్డి, మాజీమంత్రి పెద్దిరెడ్డి మెడకు చుట్టుకోనుందనేది మాత్రం అధికార కూటమి పార్టీల నేతల్లో వినిపిస్తోంది. సాధారణంగా ఏ మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే సిఫార్సు లేఖలు ఇస్తే రద్దీని బట్టి, సాధారణ రోజుల్లో పరిస్థితులు బట్టి 6 మందికి విఐపి బ్రేక్ దర్శనాలు గానీ, 300 రూపాయలు ఎస్ఇడి దర్శనాలు మంజూరు చేస్తుంటారు. అయితే 2024 ఫిబ్రవరి 12వతేదీ అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సిఫార్సుచేసిన లేఖలో 58మంది >>2



E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI:** (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms and conditions apply. Offer valid for select models/ variants and in select states only. Accessories and features shown may not be part of standard equipment and may vary from variant to variant. Images used are for illustration purpose only. Appearance of black shade on glass is due to lighting effect. Maruti Suzuki reserves the right to withdraw the offers at any point in time without any advance notice.

# రాష్ట్రానికి జీవనాడి పోలవరం

>> పత్రం విడుదల చేసామన్నారు.తాను అధికారం చేపట్టిన వెంటనే పోలవరం వెళ్ళానన్నారు.అక్కడి పరిస్థితులు చూస్తుంటే కళ్ళవెంట నీరు వచ్చిందన్నారు.పోలవరంపై తాము మొదటి శ్వేత పత్రాన్ని విడుదల చేస్తున్నామన్నారు.సాగునీటి ప్రాజెక్టులపై రెండో శ్వేత పత్రం ఇస్తామన్నారు.రాష్ట్ర అభివృద్ధికి మనం జీవనాడికి పోలవరాన్ని భావిస్తున్నామన్నారు.పోలవరం ప్రాజెక్ట్ విషయంలో జగన్ క్షమించరాని నేరం చేసారు. రాష్ట్రానికి అమరావతి,పోలవరం రెండు ప్రధాన ప్రాజెక్టులు,ఈ రెండు రాష్ట్రానికి రెండు కళ్ళులాంటివి. ఈ రెండు పూర్తి చేసుకుంటే విభజనలో జరిగిన అన్యాయాన్ని, నష్టాన్ని పూడ్చుకొనే అవకాశం ఉంటుందన్నారు.రాష్ట్రాన్ని నాశనం చేసే పాత్ర ఎవ్వరికి లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి జలవిద్యుత్తు కేంద్రం,ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే వ్యవసాయరంగానికి ఊతం వస్తుంది.2014-19 మధ్య పోలవరానికి 11,762 కోట్లు ఖర్చు చేసామన్నారు.వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేవలం రూ.4,167 కోట్లు మాత్రమే ఖర్చుచేసింది. జగన్ మూర్ఖత్వం వల్లే డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. జగన్ ప్రమాణం చేస్తూనే పోలవరం పనులు ఆపేసారు. ప్రత్యామ్నాయంగా లేకుండా కాంట్రాక్టర్లను తొలగించారు.సమర్థులైన అధికారులను బదిలీ చేసారు.డయాఫ్రమ్వాల్ దెబ్బతిందని హైదరాబాద్ ఐఐటీ బృందం చెప్పింది. ఈ విషయం జగనుకు రెండేళ్ళ తరువాత తెలిసింది. కాంట్రాక్టర్లను మార్చొద్దని పీపీఏ హెచ్చరించింది. 2009లోను వైఎస్ కాంట్రాక్టర్లను మార్చడం వల్ల హెడ్వర్క్స్ నిలిపివేసారు.ఆయన చేసిన తప్పే జగన్ కూడా చేసారు. పీపీఏ హెచ్చరికలను జగన్ పెడచెవిన పెట్టారు. 2019 ఆగష్టు 16న సీఎస్ కు పీపీఏ లేఖ రాసింది. ఏజెన్సీలను మార్చొద్దని స్పష్టంగా చెప్పింది.నీతి ఆయోగ్ బృందం నాటి ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపించింది.కాఫర్ డ్యామ్ గ్యాప్లు పూర్తి చేసేటప్పుడు ఏజెన్సీని మార్చారు. 2018 డయాఫ్రమ్వాల్ను రూ.436 కోట్లుతో మేం పూర్తి చేస్తే దాని మరమ్మత్తులకే రూ.447 కోట్లు ఖర్చయింది. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి రూ.990 కోట్లు ఖర్చవుతుంది. దీని నిర్మాణానికి కనీసం రెండు సీజన్లు అవసరం, కాఫర్ డ్యామ్ సీపేజ్ వల్ల ఏ పనులు చేసే పరిస్థితి లేదన్నారు,జగన్ చేసిన విధ్వంసంతో పోలవరం ప్రాజెక్టు భౌగోళిక పరిస్థితులు మారాయన్నారు. గత ప్రభుత్వ అసమర్థతతో గైడ్బండ్ కుంగిపోయింది. రూ.80 కోట్లతో నిర్మించిన ఈ గైడ్బండ్ నిరుపయోగంగా మారింది. తెలుగుదేశం ప్రభుత్వ హయంలో పోలవరం 72శాతం పూర్తయితే, వైకాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కేవలం 3.84శాతం పనులే జరిగాయి. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధుల్లో రూ.3,385 కోట్లు మళ్లించారు.తెలుగుదేశం హయంలో పోలవరం పనులకు ప్రశంసలు దక్కాయి.గిన్నిస్ బుక్ రికార్డు పనుల సందర్భంలో లభించింది. వైకాంగ్రెస్ పార్టీ హయంలో పీపీఏ, ఐఐటీ నిపుణులు చీవాట్లు దక్కాయి, పోలవరం మరమ్మత్తుల కోసం అమెరికా, కెనడా నుంచి నిపుణుల్ని రప్పిస్తున్నామన్నారు.వాళ్ళు ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తారు. ఏజెన్సీ మార్చకపోతే 2020 నాటికే ప్రాజెక్టు పూర్తయింది. జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో విద్యుత్ ఉత్పత్తి కోల్పోయాం,దీని ద్వారా రూ.3వేల కోట్లు నష్టపోయామన్నారు.పోలవరం ఆలస్యంతో రైతులకు రూ.45వేల కోట్లు నష్టం జరిగిందని వివరించారు.అంతర్జాతీయ ,దేశీయ నిపుణుల సాయంతో సమస్యని అధిగమిస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతో సవాళ్ళు అధిగమిస్తామన్నారు. ప్రాజెక్టు కట్టడం కంటే మరమ్మత్తు ఇంకా కష్టమైన పని, పోలవరం కోసం మేం పడిన శ్రమను జగన్ వృధా చేసారు.,అర్హత లేనివారికి అధికారం వస్తే అరాచకాలే జరుగుతాయన్నారు.,కాఫర్ డ్యామ్ ఎక్కడ ఉందో తెలియని వారు మాపై విమర్శలు చేసారు.పోలవరం ఎంత కాలంలో బాగు చేయగలమో అంచనా వేయలేమని తేల్చిచెప్పారు. జగన్ అరాచకంతో నిపుణులు కూడా భయపడే పరిస్థితి వచ్చింది. పోలవరంలో తప్పులు చేసిన అధికారులన్ని మారుస్తున్నామన్నారు. పోలవరంలో ప్రధాన డ్యామ్ ని జగన్ ఇంటికి పంపారు.పోలవరం ఎత్తు విషయంలో రాజీ లేదన్నారు,దగ్గరదగ్గరగా 45 .72 అడుగుల వరకు ప్రాజెక్టు ఉండాలన్నది తమ ప్రభుత్వ నిర్ణయమన్నారు.దీని ఎత్తును 41 అడుగులు మేరకు ఉంచాలని జగన్ ప్రభుత్వం ఆలోచించిందన్నారు. పోలవరం ప్రాజెక్టును దారిలో పెట్టడానికి విదేశీ నిపుణులను పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ నెలాఖరు లేదా వచ్చేనెల మొదటివారంలో పోలవరానికి విదేశినిపుణులు రానున్నారు. అమెరికా,కెనడా నుంచి వీరు వస్తున్నారు.నెలలో 10 రోజులు ఇక్కడే ఉండి పోలవరం ప్రాజెక్టును విదేశీ నిపుణులు పరిశీలించనున్నారని తెలిపారు.ఎన్నికల్లో ప్రజలు గెలిచారు.వారి సహకారంతో రాష్ట్రాన్ని నిలబెడతామన్నారు. గత ప్రభుత్వ విధానాలపై బడ్జెట్ కంటే ముందే తొలుత ఏడు శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నామన్నారు.,1941 నుంచి తెలుగు ప్రజల కలగా పోలవరం ఉంది.90 మీటర్ల డయా ఫ్రమ్ వాల్ ను అత్యాధునిక సాంకేతికతో పూర్తి చేసామన్నారు.2014లో తెలంగాణాలో ఏడు ముంపు మండలాలను,నేను ప్రమాణ స్వీకారం చేయకముందే ఏపీలో విలీనం జరిగేలా కృషి చేసానన్నారు.31సార్లు క్షేత్ర స్థాయిలో పర్యటనలు,104 సమీక్షలతో పోలవరం ప్రాజెక్టును పరుగులెత్తించి 72శాతం పూర్తి చేసామన్నారు.జగన్ చేసిన పనులన కొత్త డయాఫ్రమ్ నిర్మాణానికి రూ.990కోట్లుఖర్చవుతుందన్నారు.రోజేర్డు చేసిన ఎంత వరకు ఆగుతుందో చెప్పలేమన్నారు.ఇప్పటికే సీపేజ్ ఎంతపోతుందో చెప్పలేక పోతున్నామన్నారు.పోలవరాన్ని జగన్ గోదావరిలో ముంచారన్నారు.జగన్ విధ్వంసం చర్యలను మళ్ళీ,మళ్ళీ వివరిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై అన్ని వైపుల అభిప్రాయం అనంతరం నిర్మాణంపై స్పష్టత వస్తుందన్నారు. రాజధాని అమరావతి,పోలవరం నిర్మాణాలు కల్పితంగా అన్ని అడ్డంకులను అధిగమించి నిర్మిస్తామన్నారు.పోలవరం ప్రాజెక్టు విషయంలో జరిగిన విధ్వంస చర్యలపై కల్పితంగా చర్యలుంటాయన్నారు.

రాష్ట్రాన్ని అథోగతి చేయాలనుకున్నవారు,తప్పులు చేసిన వారిని క్షమించవద్దన్నారు.ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి గత అయిదేళ్ళలో కీలకంగా వ్యవహరించిన అధికారులను మారుస్తామన్నారు.రివర్ టెండరింగ్ వలన జరిగిన నష్టం కూడా ఈ సందర్భంగా గమనించాలన్నారు.అప్పటి అధికారులు ఇప్పుడు లేరన్నారు.పోలవరంపైతో సహా అన్ని శ్వేత పత్రాలను వెబ్సైట్లో ఉంచుతామన్నారు.పోలవరం సముద్రంలో వృద్ధాగా కలిసే 3వేల ఎంసీఎల నీటిని ఒడిసిపెట్టి కరువు రహిత రాష్ట్రంగా మార్చే ప్రాజెక్ట్ అన్నారు.డెల్టా స్థిరీకరణతో పాటు ఉత్తరాంధ్ర, రాయలసీమకు మంచినీరు,సాగునీరు అందించే బహుళార్థక జాతీయ ప్రాజెక్టు, వరదల నివారణతో పాటు చౌకగా జలవిద్యుత్తు అందించే ప్రాజెక్ట్ అన్నారు.



శుక్రవారం విజయవాడలో సీఎం చంద్రబాబు నాయుడితో భేటీ అయిన తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్

## చంద్రబాబుతో తెలంగాణ గవర్నర్ భేటీ

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.తమ నివాసగృహానికి వచ్చిన తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్ ను సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు విద్యా మంత్రి లోకేష్ సాదరంగా ఆహ్వానించి మంగళగిరి చేనేత శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయనను సీఎం చంద్రబాబు. లోకేష్లు తమ ఇంట్లో గౌరవంగా తోడ్కొని వెళ్ళారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవెంకటేశ్వరుని ప్రతిమను జ్ఞాపికను అందించారు. అనంతరం వారిద్దరు భేటీ అయ్యారు.తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు,పెండింగ్ అంశాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశం అనంతరం గవర్నర్ రాధాకృష్ణన్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఎంతో రాజకీయ విజ్ఞత,పరిపాలనా దక్షత కలిగిన నేత అన్నారు.ఆయన రాష్ట్రాభివృద్ధికి మంచి కృషి చేస్తున్నారన్నారు.ఆయన నిత్య ప్రజా సంక్షేమ కాముకుడన్నారు.ఆయనను కేవలం మర్యాదపూర్వకంగా కలుసుకుని, ఆయనను తిరిగి ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించినందుకు అభినందనలు తెలిపారు. తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్ ఈ కార్యక్రమం అనంతరం విజయవాడలో శ్రీకనకదుర్గమ్మను దర్శించి పూజలు జరిపారు.ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకస్వాములు పూర్ణకుంభంతోను, వేదమంత్రోచ్ఛరణలతోను స్వాగతం పలికారు. ఆలయం తరుపున ఆయనకు దేవాదాయశాఖ అధికారులు, వేదపండితులు రాధాకృష్ణన్ సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేసారు.

## ఎన్నికల విధుల్లోని సిబ్బంది, అధికారులకు ఒకనెల గౌరవ వేతనం చెల్లింపు

### ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీ

**న్యూఢిల్లీ,జూన్ 28:** ఎన్నికల్లో విధులునిర్వర్తించిన సిబ్బంది అధికారులకు ఒకనెల బేసిక్ గౌరవ వేతనంగా అందచేయాలని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రాలకు సర్క్యులర్ జారీచేసింది. లోక్సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలంటూ జరిగితే 50శాతం చొప్పున రాష్ట్రం, కేంద్రాలు భరించాలని సూచించింది. అసెంబ్లీ, శాసనమండలి ఎన్నికలకు మాత్రం రాష్ట్రాలే ఈమొత్తం భరిస్తాయని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. లోక్సభ ఎన్నికలు జరిగితే మొత్తం కేంద్ర ప్రభుత్వం ఈ గౌరవవేతనాల మొత్తం భరిస్తుందని ఎన్నికల సంఘం తన సర్క్యులర్లో పొందుపరిచింది. తాజాగా విడుదలచేసిన మార్గదర్శకాలనుచూస్తే జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎన్నికల విధుల్లోని రాష్ట్రప్రభుత్వ సిబ్బందికి ఒకనెల మూల వేతనం చెల్లించాలని సూచించింది. అలాగే సిఎపిఎఫ్ పరిధిలోని కమాండెంట్, ఆడ్హాక్ కమాండెంట్,డిప్యూటి కమాండెంట్, అసిస్టెంట్ కమాండెంట్, వైద్య అధికారి ఇతరసమాన ర్యాంకుల్లోని వారికి 15రోజులు బేసిక్ వేతనం లేదా రూ.2500 చొప్పున చెల్లించాలి. 15 రోజులకు మించి ఉన్నట్లయితే వారానికి 1250 రూపాయలు చొప్పున చెల్లించాలి. ఇక సబార్డినేట్ అధికారులు సిఎపిఎఫ్లోని ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఇతర సమాన ర్యాంకుల్లోని అధికారులకు 15రోజులు బేసిక్ లేదా రెండువేల రూపాయలు ఇవ్వాలి. 15రోజులకు మించి డ్యూటీ నిర్వహిస్తే వారానికి వెయ్యిరూపాయలు చెల్లించాలి. ఇక సిఎపిఎఫ్ ఇతర ర్యాంకులు అంటే హెడ్కానిస్టేబుల్, కానిస్టేబుల్ ఇతర సమాన ర్యాంకుల వారికి 15రోజులకు లేదా అంతకు తక్కువ పనిచేసినా 1500 చెల్లిస్తారు.

## 100 రోజుల్లో 203 అన్న క్యాంటీన్లు

>> నిర్మాణం పూర్తయి చిన్న చిన్న రిపేర్లు ఉన్న 183 క్యాంటీన్ల భవనాల మరమ్మత్తులకు అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నిర్మాణాలు పూర్తి కావలసిన మరొక 20 అన్న క్యాంటీన్ భవనాలకు సంబంధించి అంచనాలు సిద్ధం చేయడంతోపాటు ఆహారం సరఫరా చేసేందుకు అవసరమైన సర్వీస్ ప్రొవైడర్ ను టెండర్ల ద్వారా ఎంపిక చేయాలని ఆదేశించారు. పట్టణాభివృద్ధిశాఖ కమిషనర్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ ఇన్ చీఫ్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో టెండర్ల ప్రక్రియ కోసం కమిటీ నియమించాలని సూచించారు. పట్టణాభివృద్ధి సంస్థల ఆర్థిక పరిస్థితుల గురించి వివరాలు తీసుకున్న మంత్రి నారాయణ..రెవిన్యూ పెంపునకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీస్ పరిధిలో బిల్డర్లు, రియల్ ఎస్టేట్ ఏజన్సీలు, డెవలపర్లు ఖచ్చితంగా నిబంధనలను పాటించేలా చూడాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న నిబంధనలను అధ్యయనం చేయాలని పట్టణ ప్రణాళికా శాఖ డైరెక్టర్కు నారాయణ సూచనలు చేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా పట్టణాల్లోని మహిళలకు ఆర్థిక స్వావలంబన తీసుకొచ్చే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని మెప్మా అధికారులకు మంత్రి నారాయణ సూచించారు. పట్టణాల్లో మహిళలను అన్ని రంగాల్లో పైకి తీసుకొచ్చే విధంగా వారి జీవనోపాధికి ఎలాంటి కార్యక్రమాలు రూపొందించవచ్చు అనే దానిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని మెప్మా డైరెక్టర్కు సూచించారు. రోజువారీగా కాలువల డీసిల్టింగ్ను పర్యవేక్షించడానికి కమాండ్ కంట్రోల్ సెంటర్ను ఉపయోగించాలని మంత్రిసూచించారు. సరైన క్లోరినేషన్ చేసిన తర్వాత తాగునీటి సరఫరా చేయాలని, మంచినీటి సరఫరాలేని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.

| SINGAM KUIL ORANGE FRIDAY DrawDate on:28/06/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:245 | DAY - KUIL SERIES Dr No:245 |
| 1st Prize Rs.100000/- 327617 | 1st Prize Rs.100000/- 224499 |
| 2nd Prize Rs.7000/- 46508 | 2nd Prize Rs.7000/- 27859 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07159 11756 25950 31802 37716 | 02063 14044 19430 37668 50724 |
| 72504 76951 93141 95657 99849 | 65545 75703 85557 85753 95736 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0429 1279 2684 4075 5358 5936 8262 | 1486 1587 2358 2913 3703 4273 4944 |
| 8331 9023 9927 | 5481 6497 9748 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0247 0405 0917 2728 3718 5152 6375 | 0140 0400 0426 1208 2258 4881 5617 |
| 7811 7827 8711 | 7142 7716 9733 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0022 0936 2405 4511 5806 7572 8750 | 0012 1509 3122 4580 6207 7872 9247 |
| 0140 0993 2491 4583 6047 7592 8902 | 0041 1511 3123 4603 6236 7932 9360 |
| 0192 1390 2505 4614 6067 7690 9316 | 0195 1617 3358 4651 6276 8028 9539 |
| 0251 1451 2514 4648 6118 7772 9376 | 0230 1852 3404 4964 6294 8156 9576 |
| 0333 1659 2650 4804 6177 7775 9412 | 0385 1958 3528 5050 6346 8163 9623 |
| 0372 1739 2767 4910 6201 7933 9421 | 0428 2181 3529 5174 6440 8204 9634 |
| 0421 1949 2817 4971 6222 7938 9586 | 0498 2334 3570 5258 6540 8273 9839 |
| 0424 2060 3356 4976 6361 8145 9663 | 0604 2403 3644 5310 6596 8439 9873 |
| 0651 2099 3466 5045 6419 8146 9691 | 0664 2551 3748 5389 7130 8454 9878 |
| 0670 2145 3579 5202 6728 8226 9722 | 0687 2556 3800 5673 7204 8496 9918 |
| 0763 2169 3885 5311 6862 8271 | 0862 2644 3825 5770 7259 8606 |
| 0786 2170 3929 5341 6914 8312 | 0952 2652 3939 5984 7407 8680 |
| 0789 2223 3933 5417 6978 8583 | 1138 2655 4296 6005 7456 8803 |
| 0806 2254 4054 5424 7225 8645 | 1192 2700 4308 6139 7704 8929 |
| 0935 2275 4129 5464 7273 8669 | 1197 3008 4419 6151 7810 9044 |

| ROSA DEAR GOLD FRIDAY DrawDate on:28/06/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:245 | DAY - DEAR SERIES Dr No:245 |
| 1st Prize Rs.100000/- 485778 | 1st Prize Rs.100000/- 547537 |
| 2nd Prize Rs.7000/- 84460 | 2nd Prize Rs.7000/- 19792 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09375 09771 11308 19957 27327 | 22641 26257 28213 33159 36409 |
| 51703 57130 58777 80298 83463 | 43740 52072 69192 81644 99916 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0272 0375 0679 2099 2372 4924 5159 | 0974 1900 2293 2337 3458 3903 4147 |
| 6155 7361 8370 | 5028 5781 7213 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0215 0963 3430 4414 6035 6224 7091 | 0318 0834 1043 2833 5727 6324 6725 |
| 7768 8753 9134 | 9711 9806 9942 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0274 2208 2988 4933 6111 7919 9022 | 0062 1492 2676 4187 5761 7434 8315 |
| 0449 2338 3209 4938 6236 7958 9054 | 0128 1500 2707 4236 5844 7463 8332 |
| 0462 2379 3368 4953 6246 8024 9174 | 0148 1573 2907 4314 5904 7614 8693 |
| 0481 2450 3373 5036 6447 8096 9329 | 0156 1602 2925 4339 5952 7703 8977 |
| 0673 2457 3375 5048 6514 8190 9380 | 0226 1611 3026 4565 5982 7767 9241 |
| 0853 2575 3413 5144 6579 8221 9561 | 0756 1878 3032 4638 6263 7817 9269 |
| 0968 2653 3527 5211 6638 8240 9564 | 0787 1933 3108 4680 6352 7956 9330 |
| 1209 2659 3556 5321 6738 8447 9712 | 0880 1944 3124 5020 6394 7985 9460 |
| 1229 2667 3644 5536 7060 8555 9734 | 1082 1963 3139 5035 6738 8014 9695 |
| 1436 2713 3811 5708 7262 8698 9856 | 1221 1968 3371 5040 6752 8031 9703 |
| 1502 2763 3818 5802 7313 8706 | 1223 2157 3859 5336 7110 8065 |
| 1560 2788 3919 5847 7513 8843 | 1244 2189 3929 5362 7120 8101 |
| 1815 2895 4109 5891 7682 8867 | 1437 2334 4074 5468 7135 8136 |
| 1828 2899 4119 6043 7765 8904 | 1471 2435 4160 5485 7168 8250 |
| 2010 2921 4623 6083 7821 8914 | 1487 2616 4181 5718 7173 8279 |

| THANGAM VAIRAM CHARM FRIDAY DrawDate on:28/06/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:245 | DAY - VAIRAM SERIES Dr No:104 |
| 1st Prize Rs.100000/- 862273 | 1st Prize Rs.50000/- 598654 |
| 2nd Prize Rs.7000/- 50615 | 2nd Prize Rs.7000/- 82664 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02419 06013 17210 27352 30624 | 01592 03445 17277 25611 35174 |
| 36156 36916 61389 65033 65928 | 40934 52237 55381 62679 74839 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0332 2638 3808 3941 4124 6471 6664 | 2501 2853 3393 3402 5497 5608 5817 |
| 7839 8117 8863 | 8184 8281 8729 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0077 0937 1945 2893 4386 5857 6662 | 2995 3858 4423 5037 5918 6369 6386 |
| 7711 8331 8890 | 7350 8070 9989 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0206 1993 3124 4614 5485 6538 8458 | 0125 1882 3258 4335 5675 7041 8713 |
| 0355 2040 3174 4723 5691 6692 8610 | 0169 1972 3406 4533 5753 7091 8888 |
| 0516 2115 3218 4783 5793 6974 8723 | 0182 2025 3424 4609 5767 7384 8899 |
| 0554 2118 3586 4883 5814 7162 8756 | 0235 2228 3457 4639 5883 7411 9054 |
| 0597 2155 3814 4993 5932 7163 8875 | 0377 2377 3515 4693 5938 7584 9259 |
| 0925 2246 3899 5011 5947 7402 9213 | 0511 2445 3612 4946 6009 7662 9280 |
| 0931 2298 3958 5085 5995 7427 9825 | 0567 2461 3666 5031 6088 7771 9289 |
| 1020 2501 3991 5111 6077 7652 9866 | 0731 2566 3667 5052 6338 8016 9372 |
| 1388 2652 4011 5137 6224 7832 9967 | 0904 2607 3780 5064 6352 8022 9738 |
| 1402 2678 4077 5235 6237 8100 9976 | 1007 2796 3870 5209 6544 8124 9929 |
| 1428 2757 4118 5263 6309 8115 | 1249 2863 3876 5423 6636 8127 |
| 1502 2921 4351 5397 6370 8230 | 1264 2865 3951 5532 6661 8227 |
| 1527 2923 4390 5412 6387 8377 | 1341 3016 3954 5610 6723 8249 |
| 1540 2945 4554 5419 6480 8385 | 1415 3058 4166 5636 6907 8476 |
| 1644 3123 4599 5442 6510 8420 | 1495 3132 4275 5655 7016 8593 |

| NALLANERAM MANI CHARM FRIDAY DrawDate on:28/06/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:245 | DAY - MANI SERIES Dr No:104 |
| 1st Prize Rs.50000/- 117866 | 1st Prize Rs.50000/- 657651 |
| 2nd Prize Rs.7000/- 77286 | 2nd Prize Rs.7000/- 30006 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08641 18308 26324 36596 65357 | 09395 35979 45470 47441 49934 |
| 68648 72881 76964 97319 97582 | 51425 65129 66727 71422 72331 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1098 1835 3070 4531 4713 5202 6617 | 3177 3512 4032 4610 6518 7460 8208 |
| 7839 8896 9362 | 8536 9298 9669 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1919 2350 2739 3515 3573 3708 4380 | 0472 0523 0678 1237 2449 3598 5091 |
| 4510 6572 7817 | 6340 6791 7630 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0269 2399 3725 5046 6204 7646 8978 | 0111 1486 2623 4168 5693 7302 8625 |
| 0348 2438 3769 5068 6271 7664 9137 | 0151 1724 2713 4220 5717 7327 8758 |
| 0581 2456 3791 5136 6329 7710 9155 | 0345 1750 2975 4262 5954 7448 8775 |
| 1018 2506 3935 5329 6660 7950 9258 | 0349 1762 2995 4300 6115 7528 8895 |
| 1063 2516 4157 5433 6668 8006 9323 | 0483 1834 3119 4378 6120 7620 9313 |
| 1100 2702 4323 5444 6719 8045 9439 | 0747 1914 3335 4519 6239 7776 9479 |
| 1181 2711 4369 5535 6729 8079 9497 | 0823 1918 3351 4818 6446 7783 9545 |
| 1462 2943 4376 5553 6844 8153 9524 | 0840 2022 3495 4910 6558 7957 9671 |
| 1494 2968 4383 5633 6988 8387 9760 | 0878 2074 3533 4965 6660 8011 9681 |
| 1504 3063 4528 5840 7023 8431 9985 | 1041 2167 3730 4966 6730 8020 9993 |
| 2049 3087 4613 5884 7177 8714 | 1116 2177 3876 5258 6908 8131 |
| 2109 3335 4728 5886 7246 8781 | 1176 2262 3879 5465 6931 8223 |
| 2204 3391 4884 5903 7287 8908 | 1242 2352 3905 5520 6975 8254 |
| 2278 3495 4947 6029 7383 8932 | 1351 2361 4018 5530 7157 8256 |
| 2318 3539 4998 6113 7640 8934 | 1384 2480 4049 5653 7223 8441 |

| KUMARAN VISHNU STORM FRIDAY DrawDate on:28/06/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:245 | DAY - VISHNU SERIES Dr No:245 |
| 1st Prize Rs.50000/- 329842 | 1st Prize Rs.50000/- 835922 |
| 2nd Prize Rs.7000/- 45958 | 2nd Prize Rs.7000/- 62211 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06063 07812 14573 19255 49276 | 00470 03754 06660 19405 39024 |
| 59849 74481 79354 86138 99735 | 45858 65868 73248 82922 86439 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1343 1438 3324 4184 5258 5465 7456 | 1532 1757 1847 4423 5012 6235 8034 |
| 8411 9340 9418 | 8298 9414 9542 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0303 1621 2840 4648 5169 5791 6251 | 2873 3790 4159 4592 4718 5653 5947 |
| 6805 7281 7662 | 8105 8899 9403 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0213 1663 3418 4834 6563 7989 9074 | 0172 1621 2972 4927 5812 7832 9258 |
| 0252 1685 3437 5147 6592 8012 9079 | 0184 1667 2974 4942 5888 7880 9426 |
| 0335 1781 3470 5185 6719 8102 9120 | 0212 1854 3024 4960 6046 8119 9460 |
| 0404 1800 3499 5201 6758 8290 9228 | 0214 1876 3108 4989 6132 8215 9548 |
| 0442 1999 3650 5260 6942 8291 9278 | 0218 1893 3263 5006 6371 8247 9584 |
| 0508 2191 3757 5274 7046 8362 9313 | 0275 1932 3599 5087 6603 8345 9607 |
| 0664 2289 3902 5275 7130 8363 9318 | 0380 2002 3637 5118 6983 8382 9636 |
| 0728 2456 3908 5414 7260 8409 9763 | 0831 2019 3826 5127 7402 8490 9762 |
| 0817 2556 3944 5426 7431 8475 9884 | 1107 2075 3970 5205 7455 8748 9841 |
| 0917 2557 3950 5764 7588 8543 9966 | 1124 2349 4154 5471 7488 8754 9904 |
| 0987 2649 4174 5886 7682 8593 | 1190 2475 4374 5500 7528 8965 |
| 1079 2683 4442 6050 7730 8646 | 1342 2509 4467 5502 7531 8993 |
| 1185 2703 4469 6170 7787 8796 | 1393 2538 4503 5601 7549 9053 |
| 1463 3015 4545 6206 7815 8842 | 1400 2546 4676 5625 7709 9085 |
| 1596 3220 4779 6378 7913 9071 | 1598 2790 4693 5810 7781 9128 |

| SWARNALAXMI LION DIAMOND FRIDAY DrawDate on:28/06/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:245 | DAY - LION SERIES Dr No:104 |
| 1st Prize Rs.50000/- 192695 | 1st Prize Rs.50000/- 256220 |
| 2nd Prize Rs.7000/- 81316 | 2nd Prize Rs.7000/- 34423 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13340 13655 24912 35593 46227 | 12679 23177 23464 34773 45175 |
| 46970 57556 57965 68599 79193 | 56828 67878 78998 89332 91598 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0751 3272 4132 4166 4206 5084 5594 | 1978 2567 3731 4976 5000 5241 5833 |
| 6776 7243 9933 | 6678 7457 9837 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0172 0711 1166 3157 3244 5360 7612 | 0486 0811 1032 1914 3091 3227 6523 |
| 8223 8729 9313 | 6661 6739 7288 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 1271 3420 5253 6938 7967 9136 | 0134 2011 3608 5097 6037 7225 9130 |
| 0119 1689 3427 5520 6944 8012 9151 | 0137 2098 3629 5106 6072 7500 9311 |
| 0124 1717 3645 5592 7139 8018 9277 | 0148 2101 3746 5126 6179 7792 9334 |
| 0198 1746 3701 5620 7186 8319 9309 | 0219 2168 3780 5196 6211 7802 9467 |
| 0295 1826 3744 5665 7199 8328 9351 | 0237 2463 4005 5270 6265 7899 9537 |
| 0329 2033 3755 5705 7381 8398 9502 | 0345 2492 4052 5285 6311 8082 9562 |
| 0471 2106 3976 5851 7394 8405 9615 | 0604 2493 4103 5292 6551 8122 9568 |
| 0641 2168 4022 6007 7471 8462 9618 | 0680 2572 4132 5301 6554 8134 9669 |
| 0694 2455 4064 6075 7483 8587 9735 | 0767 2573 4307 5386 6699 8200 9688 |
| 0710 2628 4165 6126 7557 8615 9849 | 0874 2610 4309 5406 6709 8270 9964 |
| 0778 2703 4529 6318 7597 8851 | 1064 2806 4446 5433 6723 8323 |
| 0904 2953 4665 6324 7622 8936 | 1109 3135 4643 5659 6998 8515 |
| 0954 3038 4936 6376 7736 8997 | 1347 3267 4731 5733 7001 8548 |
| 0973 3118 5040 6661 7770 9056 | 1381 3335 4791 5867 7121 8958 |
| 1021 3265 5048 6890 7905 9100 | 1494 3607 4994 5949 7184 9116 |

## మాజీమంత్రి పెద్దిరెడ్డి వెంకన్న దర్శనాల దందా

>> భక్తులు ఉండటం విశేషం. వీరికి 13-02-2024న విఐపి బ్రేక్దర్శనాలతో బాటు తోమాలసేవ, కల్యాణోత్సవంసేవ టిక్కెట్లు కూడా జారీఅయ్యాయి. ఇంత భారీగా దర్శనాల టిక్కెట్లు జెఇఒ కార్యాలయం ఎలా జారీచేసింది, ఎందుకు మంజూరుచేయాల్సి వచ్చిందనే కోణంలో విజిలెన్స్ అధికారులు దర్యాప్తుమొదలు పెట్టారు. పైగా ఎవరైనా మంత్రి హోదాలో స్వయంగా వస్తే వారితోబాటు వారి కుటుంబం సభ్యులు, బంధువులు, ఇలా 10మందినుండి 15మంది వరకు పరిమితం. సిఫార్సు లేఖ పంపితే 6మందికి మాత్రమే పరిమితం చేసే తిరుమలలోని జెఇఒ కార్యాలయం సూపరింటెండెంట్లు ఇంతలా దిగజారిపోవడం వెనుక ఆంతర్యమేమిటనేది జవాబులేని ప్రశ్న. గత వైసిపి ప్రభుత్వంలో ఐదేళ్ళు తిరుమలలో దర్శనాల దందా జరిగిందని, విఐపి బ్రేక్లు అమ్ముకున్నారని, ఈ బ్రేక్ దర్శనాల స్కామ్లో మాజీ ఇఒ ధర్మారెడ్డి హస్తం ఉందనేది అధికార పార్టీ ఆరోపణలు. వైసిపి నేతలు, మంత్రులు తిరుమల శ్రీవారి దర్శనాలను అమ్ముకున్నారనేది తెలుగుదేశం, జనసేన ,బిజెపి నేతల ఆరోపణలు.మరీ ఈ వ్యవహారం విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ విభాగం అధికారుల దర్యాప్తులో ఎక్కడకు దారితీస్తుందో చూడాల్సిందే.



Dr.P.Ramachandra Reddy, M.A., Ph.D., Minister for Energy, Forest, Environment, Science & Technology, Mines and Geology, Government of Andhra Pradesh

Room No 203, 1st Floor, Building No 3, A.P Secretariat, Velagapudi, Amaravati-522238

Date: 12.02.2024

THE SUPDT./S.P.G.R

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సిఫారుసు చేసిన లేఖ

## ముగ్గురు ఐపిఎస్ అధికారుల బదలీ

>> అధికారులను బదిలీ చేస్తుంది.ఆ క్రమంలోనే తాజా ముగ్గురు ఐపిఎస్ అధికారుల బదిలీ జరిగాయంటున్నారు.ఏసీబీ డీజీగా ఆతుల్సింగ్ సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాలను అనుసరించి డీజీపీ నియమించినట్లు సమాచారం.

## ముఖ్యమంత్రి పిఎస్గా పీయూష్కుమార్

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ముఖ్య కార్యదర్శిగా పీయూష్కుమార్ను నియమించారు.ఆర్థిక శాఖ( పీఎఫ్ఎస్) ముఖ్య కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలును ఆయనకు అప్పగించారు.అక్కడ పనిచేస్తున్న ఎస్ఎస్ రావత్ సెలవులో ఉన్నారు. ఆయన్ను రిలీవ్ చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానం మేరకు ఏపీ కేంద్ర సర్వీసు నుంచి ఏపీ కేడర్కు ఇటీవల రాష్ట్రానికి పంపించారు.ఆయనను రాష్ట్ర ముఖ్యకార్యదర్శిగా పియూష్ నియమితులయ్యారు. రాష్ట్రంలో వివిధ శాఖల ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేస్తోంది.గత ప్రభుత్వంలో వీరు అధికార పరిధిని మించి వ్యవహరించారనే అభియోగాలను ఇప్పటి ప్రభుత్వం అభిప్రాయపడింది.కొందరు అధికారులను సాధారణ పరిపాలనా విభాగంకు పంపించారు.ఇక సీఎం ముఖ్యకార్యదర్శిగా నియమితులైన పీయూష్కుమార్ ఏపీ సర్వీసు కేడర్ అధికారిగా పలు కీలక బాధ్యతలను నిర్వహించారు.

### విధి నిర్వహణలో అలసత్వం వహించిన సిఐ, ఎస్ఐపై సస్పెన్షన్ వేటు

**గుంటూరు, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** విధుల నిర్వహణలో అలసత్వం వహించినందుకు గానూ సిఐ, ఎస్ఐపై సస్పెన్షన్ వేటు పడింది. వివరాలిలా ఉన్నాయి. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు పోలీసుస్టేషన్ పరిధిలోని గొట్టిపాడు గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణలపై ఉన్నతాధికారులకు తెలియజేయకపోవటంతో సిఐ నిస్సార్ బాషా, ఎస్ఐ సోమేశ్వరరావును సస్పెండ్ చేసినట్టు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## జవహర్రెడ్డి, పూనంకు మళ్లీ పోస్టింగ్లు

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పలు కీలక హోదాల్లో పనిచేసిన, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్రెడ్డికి,సీఎంవోలో ఉన్నతాధికారిణి పూనం మాలకొండయ్యలకు తిరిగి పోస్టింగ్కు లభించింది.ఈ నెలాఖరులో ఈ ఇద్దరు అధికారులు పదవి విరమణ చేయనున్నారు.నూతనంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడింది.అప్పటికి ప్రధాన కార్యదర్శిగా ఉన్న జవహర్రెడ్డి అనారోగ్య కారణాలతో శెలవుపై వెళ్ళారు.అదే సందర్భంలో పూనం మాలకొండయ్యకుడా శెలవు పెట్టారు.వారి శెలవు నిన్నటితో పూర్తయింది.ఈ క్రమంలో నూతన ప్రభుత్వం ఎటువంటి అభ్యంతరం లేకుండా వారిని విధుల్లోకి తీసుకుంది.ఈ నెలాఖరు వీరు పదవి విరమణ చేయనున్నారు.

## జలదిగ్బంధంలో ఢిల్లీ

>> విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్లు ఏర్పడ్డాయి. ఇందిరాగాంధీ విమానాశ్రయంలో రాకపోకలు నిలిచాయి. విమానసర్వీసుల్లో కొన్ని జాప్యం జరిగితే దేశీయ సర్వీసులు నిలిచిపోయాయి. స్పైస్జెట్; ఇండిగో సర్వీసులను రద్దుచేసింది. దక్షిణ ఢిల్లీలో గోవిందపురం ప్రాంతంలో వరదనీరు భారీ స్థాయిలోచేరింది. మింటో రోడ్డులో ఒక ట్రక్కు పూర్తిగా నీటమునిగిపోయింది. మరోవారంరోజులపాటు ఇక్కడ వాతావరణం మేఘావృతంగానే ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరించింది. 30వ తేదీ భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు.విమానాశ్రయంలోటెర్మినల్ వన్ పైకప్పు కొంతభాగం కూలిపోయింది. ఒకరు మృతిచెంది, ఆరుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఫైర్సిబ్బంది సకాలంలో అక్కడకు చేరుకుని శిథిలాల కింద ఉన్న వ్యక్తిని రక్షించారు. కాగా ఢిల్లీకి నీటి ఎద్దడి పరిష్కరించాలంటూ ఇటీవల నిరాహార దీక్షచేసిన ఆప్నేత ఢిల్లీ జలమంత్రి అతిశీ ఇల్లుకూడా వర్షపు నీటమునిగింది. సమాజ్వాదిఎంపి రామ్గోపాల్ యాదవ్ను ఆయన సిబ్బంది ఎత్తుకునికారులో కూర్చోబెట్టారు. ఢిల్లీకౌన్సిలర్ రవీందర్సింగ్నేగి మాట్లాడుతూ అన్ని కాలువలు పొంగి పొర్లుతున్నాయని, వర్షాకాలానికిముందు వాటిలోపేరుకుపోయిన చెత్తను తీయకపోవడమే ఈపరిస్థితికి కారణమన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 29-06-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
అష్టమి మ.2.20
ఉత్తరాభాద్ర ఉ.8.48,
వర్జ్యం రా.9.11-9.42,
దు.ఉ.5.44-7.25
రాహుకాలం : ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మిత్రులతో ఏర్పడిన కలహాలు తీరి ప్రశాంతత పొందుతారు. శ్రమమీది ఫలితం వేరొకరిది.

**వృషభం:** దూరప్రయాణాలు లాభిస్తాయి. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి. ఆర్థిక ప్రగతి సాధిస్తారు.

**మిథునం:** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** ప్రయాణాలు లాభిస్తాయి. నూతన వ్యాపారాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు.

**సింహం:** ఎంత శ్రమించినా ఫలితం ఉండదు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**కన్య :** నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**తుల :** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి సన్మానయోగాలు. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యాపారాలు లభిస్తాయి. వివాహ, ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి.

**మకరం:** ముఖ్యమైన పనులలోజాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

29-6Pg3exHMNWJQE.qxdo/p:29-6Pg3exHMNWJQE.qxd 1/1/02 6:23 AM Page 1



## తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లు సెప్టెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 28 ప్రభాతవార్త:**తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు దక్షిణ మధ్య రైల్వే నడుపుతున్న పలు రైలు సర్వీసులను, ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి సో మవారం పూర్ణా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07609 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను జులై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు. అలాగే ప్రతి మంగళవారం తిరుపతి నుంచి పూర్ణాకు బయల్దేరే నెంబర్ 07610 ఎక్స్‌ప్రెస్‌ను జులై 02 నుంచి అక్టోబర్ 01 వరకు, ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో కాకినాడ టౌన్ నుంచి లింగంపల్లికు బయల్దేరే నెంబర్ 07445 ఎక్స్‌ప్రెస్‌ను జులై 01 నుంచి సెప్టెంబర్ 30 వరకు, ప్రతి మంగళ, గురు, శనివారాల్లో లింగంపల్లి నుంచి కాకినాడ టౌన్‌కు బయల్దేరే నెంబర్ 07446 ఎక్స్‌ప్రెస్‌ను జులై 02 నుంచి అక్టోబర్ 01 వరకు పొడిగించారు. ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి అకోలకు బయల్దేరే నెంబర్ 07605 ఎక్స్‌ప్రెస్‌ను జులై 05 నుంచి సెప్టెంబర్ 27 వరకు, ప్రతి ఆదివారాల్లో అకోల నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07606 ఎక్స్‌ప్రెఉస్‌ను జులై 07 నుంచి సెప్టెంబర్ 29 వరకు పొడిగించారు. ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి నర్సాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07631 ఎక్స్‌ప్రెస్‌ను జులై 06 నుంచి సెప్టెంబర్ 28 వరకు, ప్రతి ఆదివారం నర్సాపూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07632 ఎక్స్‌ప్రెస్‌ను జులై 07 నుంచి సెప్టెంబర్ 29 వరకు పొడిగించారు. ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07481 ఎక్స్‌ప్రెస్‌ను జులై 07 నుంచి సెప్టెంబర్ 29 వరకు, ప్రతి సోమవారం సికింద్రాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07482 ఎక్స్‌ప్రెస్‌ను జులై 08 నుంచి సెప్టెంబర్ 30 వరకు పొడిగించామన్నారు.

## విజయవాడ అజిత్‌నగర్‌లో ఫుడ్ పాయిజన్‌తో బాలిక మృతి

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ అజిత్ సింగ్ నగర్‌లోని మధరసాలో అభ్యసిస్తున్న బాలిక శుక్రవారం మృతి చెందింది. ఫుడ్ పాయిజన్ జరగడం వలన ఆమె మృతి చెందిందని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. నిన్న రాత్రి ట్రస్టులో భోజనం చేసిన పిల్లల్లో 8 మందికి వాంతులయ్యి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ చిన్నారులలో గుడివాడ అంగలూరు ప్రాంతానికి చెందిన కరిష్మా (17)అనే బాలిక పరిస్థితి విషమించడంతో వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో మృతి చెందింది. మిగిలిన విద్యార్థులంతా సురక్షితంగా ఉన్నారని డాక్టర్లు తెలిపారు. ఆహారం కలుషితమే ఇందుకు కారణమని విద్యార్థులు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. బెజవాడ మదరసా ట్రస్ట్ వ్యవహారానికి సంబంధించి అధికారుల తెలిపిన వివరాలను అనుసరించి గమనిస్తే ఫుడ్ పాయిజన్ కారణంగా కరిష్మా అనే బాలిక మృతి చెందడంతో పాటు మరో ఏడగురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. ట్రస్ట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు, డీఎంహెచ్ ఓ ఆకస్మిక తనిఖీలు చేశారు. కుళ్లిన 100 కిలోల బీఫ్, మటన్ మాంసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. డీప్ ఫ్రిజ్‌లో గడ్డ కట్టిన మాంసం నిల్వలను ఇనప గునపంతో పొడిచి శాంపిల్స్‌ను అధికారులు సేకరించారు. కుళ్లిన మాంసం 15 రోజుల నుంచి ఫ్రిజ్‌లో ఉంచుతున్నట్టు తెలిపారు.



## పౌర సరఫరాల వ్యవస్థపై మంత్రి నాదెండ్ల సమీక్ష

**కౌలు రైతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**కాకినాడ పోర్టులో పలు గోడౌన్‌లు ఆకస్మిక తనిఖీ**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కౌలు రైతులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ఆదుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కాకినాడ పర్యటనలో భాగంగా పోర్టు ఏరియాలో పలు గోడౌన్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు వ్యవస్థపై రైతులో ్లనూ, పౌర సరఫరాల వ్యవస్థపై పేదల్లోనూ మరల భరోసా, నమ్మకాలను నింపేందుకు సమన్వయం, అంకిత భావంతో పనిచేయాలని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను కోరారు. శుక్రవారం కాకినాడ జిల్లాలో జరిపిన తమ పర్యటనలో భాగంగా రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఉదయం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో పౌర సరఫరాలు, అనుబంధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆయా శాఖల ద్వారా అమలౌతున్న కార్యక్రమాలను సమీక్షించారు. రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ వైస్ చైర్మన్ జి. వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలిలను ప్రత్యేక చర్యలు చేపట్టాలని మంత్రి నాదెండ్ల ఆదేశించారు. గత ఖరీఫ్ సీజన్‌లో నిర్వహించిన ధాన్యం సేకరణ, రబీలో సేకరణ ప్రగతిని జాయింట్ కలెక్టర్ ఎస్. రామ సుందర్‌రెడ్డి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో గత సీజనులో నమోదైన ఈ క్రాప్ బుకింగ్ శాతం, ధాన్యం సేకరణలో ఆర్బికేల వద్ద, మిల్లుల వద్ద రైతులు ఎదుర్కొన్న సమస్యల వివరాలను మంత్రి అధికారులను అడిగారు. ఆర్బికేల వద్ద గుర్తించిన తేమ శాతం కంటే మిల్లర్ల వద్ద తేమ శాతం ఎక్కువ రీడింగ్ రావడం వల్ల అదనంగా ధాన్యం ఇవ్వవలిసి వచ్చి నష్టపోయామని, నాణ్యత లేని, కన్నాలు పడిన గోనె సంచెలు సరఫరా చేశారని పలు చోట్ల రైతులు తెలిపినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. తేమ నిర్ధారణలో మోసపోయిన రైతుల నుండి ఫిర్యాదులు సేకరించాలని మంత్రి అధికారులను ఆదేశించి, రైతులను మోసగించిన మిల్లర్లపై చర్య గొంటామని తెలియజేశారు. రైతులకు నాణ్యమైన గోనె సంచులతో పాటు ధాన్యాన్ని తడవకుండా కాపాడుకునేందుకు టార్పాలిన్‌లు సరఫరా చేస్తామని, రైతుల అవసరాలపై నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఉపయోగించుకునేందుకు ధాన్యం కళా ్లలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని మెట్ట ప్రాంత రైతులు వరికి బదులు లాభదాయకమైన వాణిజ్య పంటలు చేపట్టేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. అలాగే పౌర సరఫరార వ్యవస్థ ద్వారా ఆరోగ్యదాయకమైన మిలె ్లట్ ధాన్యాలను పంపిణీ చేసేందుకు యోచిసు ్తన్నామని, ఈ అవసరాల కనుగుణంగా రైతులలో అధిక ఆదాయాన్నిచ్చే చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని కోరారు. సిసిఆర్సి కార్డుల జారీ అంశంపై సమీక్షిస్తూ 2019 నాటికి జిల్లాలో కౌలు రైతుల శాతం 79 శాతంగా ఉండగా, ప్రస్తుతం ఇది గణనీయంగా తగ్గిపోవడం పడిపోవడం పట్ల మంత్రి విస్మయాన్ని, అనుమానాలనూ వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో ప్రధాన పాత్ర వహిసు ్తన్నది కౌలు రైతులేనని, వారి సంక్షేమం కోసం చట్టాల్లో అవసరమైన మార్పులను ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. సమీక్షలో ప్రజా పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం అమలు అంశాల్లో వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.

## ఊపిరి ఆగితే అందం మాయం: శరీరం మట్టి పరం

**పరనింద వ్యభిచారంతో సమానం :హాఫీజే ఖుర్ ఆన్**



**శ్రీకాళహస్తి,జూన్ 28 ప్రభాతవార్త** మనిషి జీవితం అశాశ్వతమని ఊపిరి ఆగితే అందం,అందలం అన్ని మాయమౌతాయని,శరీరం మట్టిపరమౌ తుందని, పరనింద వ్యభిచారంతో సమానమని హాఫీజే ఖుర్ అన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్‌జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా దివ్యఖుర్ ఆన్‌లోని పలు అంశాలను ఇస్లాం మతం వ్యాప్తి కోసం అల్లాహ్ కరుణ గురించి ఆయన వివరించారు.మనిషి జీవితం ఆశాశ్వతమని, శరీరం ఊపిరి ఉన్నంత వరకే అని వివరించారు.నాడు మహమ్మద్ ప్రవక్త తమ సహాచరులకు పలు సూచనలు చేసారన్నారు.అశాశ్వతమైన శరీరంపై మోహం పెంచుకొని కష్టాలు,కన్నీళ్లు ఎదుర్కొంటుంన్నామన్నారు. ముఖ్యంగా అల్లాహ్ సృష్టిని సృష్టించి సకల సదుపాయాలు అందించారన్నారు. ఈ ప్రపంచంలో మనిషి జీవితం తాత్కాలిక మజిలి అన్నారు.ఇక్కడి సుఖాల కోసం మనిషి తాపత్రయపడుతూ శాశ్వతమైన జీవిత రహస్యాన్ని విస్మరిస్తున్నారన్నారు. ఏదో ఒక రోజు ఈసృష్టి నాశనమౌతుందని,అంతం అవుతుందని నాడు అల్లాహ్ ఆత్మలను మెల్కొపుతారన్నారు.నాడు గుడ్డివారుగా, చెవిటి వారుగా ,మూగ వారుగా లేపుతారని ఇదేమి అని ప్రశ్నిస్తే ప్రపంచంలో తనను విస్మచించి వ్యవహారించారని అందుకేఈ లోకంలో అల్లాహ్ నామస్మరణలో గడపాలన్నారు. అల్లాహ్ సూచించిన మేరకు పరనింద కూడదన్నారు. ఇది వ్యభిచారంతో సమానమన్నారు. అల్లాహ్‌కు భయపడుతూ పరులు, ఇరుగుపొరుగు పట్ల సానూకూల ధోరణితో వ్యవహారించాలని సూచించారు.నేడు నిత్యం పరనిందతోనే జీవితాలు గడుస్తున్నాయని వివరించారు.దాంతో మనం పాపం మూడ గట్టుకుంటున్నామన్నారు. మనిషిని అల్లాహ్ ఎందుకు సృష్టించాడు జీవిత రహస్యాన్ని తెలుసుకోవాలన్నారు. కోట్ల దైవ దూతల కన్నా మనిషికి ఎన్నో ప్రత్యేకతలతో ముఖ్యంగా యోచించే శక్తిని ప్రసాదించారన్నారు. మనం నిత్యం పరనింద(గీబత్)యే ప్రధా నాంశంగా జీవితాన్ని గడుపుతున్నా మన్నారు. ఈ విధానం మారాలన్నారు. ఏదో ఒక రోజు ఈ సృష్టి అంతరించటం తధ్యమన్నారు. మన ప్రవక్తల జీవితాలను ఆదర్శంగా తీసుకొని జీవితం గడపాలన్నారు. వారు ఆచరించిన విధానాలను మనం అలవాటు చేసుకోవాలని రేహాన్ సూచించారు.దివ్యఖుర్‌ఆన్ సందేశాలను తెలుసుకోవాలంటే మనకు విజ్ఞానం ఎంతో అవసరమన్నారు.ఇందుకు అరబ్బి విద్య ఎంతో అవసరమన్నారు.అందుకు మసీదుల్లో గురు బోధనలను వినాలని, విన్నది ఆచరించాలని సూచించారు. మనిషి ఊపిరి ఉన్నంత వరకే బంధాలు,బాంధవ్యాలు, అందం,చందం అని వివరించారు. ఊపిరి పోతే గంటల్లో అందం మటుమాయమౌతుందన్నారు.మన సంపదాలు తోడు రావనే నగ్నసత్యాన్ని తెలుసు కోవాలన్నారు. ఆశాశ్వతమైన శరీరాలను మట్టికి అప్పగించక తప్పదన్నారు. మన బట్టల మీద మట్టి పడితే విదిలించుకునే మనం ఏదో ఒక రోజు ఆ మట్టిలో పడుకోక తప్పదన్నారు. పూడ్చిపెట్టిన రెండుమూడు రోజుల్లో మన శరీరం అదృశ్యమౌతుందన్నారు. మన ప్రవక్తలు ఆచరించిన విదానాలను ఆచరిస్తూ సఫలీకృతులు కావాలని సూచించారు.

## విజయవాడలో దారుణం

**మందలించాడనే కోపంతో ప్రియురాలి తండ్రిని చంపేశాడు**

**విజయవాడ.జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలో ఓ దారుణం చోటు చేసుకుంది. తన కుమార్తెతో ప్రేమ వ్యవహారం వద్దని మందలించిన ఆమె తండ్రిపై కక్ష పెంచుకున్నాడాడు ఓ ఉన్మాద ప్రేమికుడు.ఓ పథకం ప్రకారం తన ప్రియురాలి తండ్రిని కడతేర్చాడు. ఈ ఘటన విజయవాడలోని కృష్ణలంక పరిధిలో గురువారం రాత్రి పొద్దుపోయిన తరువాత చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బృందావన్ కాలనీలోని సింధూభవన్ వీధిలో కంకిపాటి శ్రీరామ్‌ప్రసాద్(56) వంశీ జనరల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు. వీరు విధ్యాధరపురం చెరువు సెంటర్‌లో నివాసముంటున్నారు. పెద్దకుమార్తె దర్శిని (22) విజయవాడలోని శ్రీపొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాలలో ఆఖరి సంవత్సరం చదువుతోంది. తన స్నేహితురాలు హరిత ద్వారా ఆమెకు గడ్డం శివమణికంఠతో నాలుగేళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మరింది. వివాహం చేసుకుందామని ఇద్దరూ నిర్ణయానికి వచ్చారు. ఇదే విషయాన్ని కుటుంబసభ్యులకు తెలిపారు. వేర్వేరు కులాలు కావడంతో వారు అంగీకరించలేదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీరామ్‌ప్రసాద్ కొందరు వ్యక్తులతో కలిసి శివమణికంఠను మందలించాడు. ప్రేమ వ్యవహారానికి దూరంగా ఉండాలని యువకుడి తల్లి కూడా అతడిని వారించింది. దీంతో కోపోద్రిక్తుడైన శివమణికంఠ గురువారం రాత్రి 10 గంటల సమయంలో దుకాణం మూసివేసి ఇంటికి వెళ్తున్న శ్రీరామ్ ప్రసాద్‌పై కత్తితో దాడికి పాల్పడ్డాడు. కిందపడిన ఆయనపై పలుమార్లు కత్తితో పొడిచాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు.

# తిరుమల సమాచారం

## భక్తులకు నాణ్యత, సరసమైనధరలకు ఆహారపదార్థాలు విక్రయించాలి :టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తులకు ఇక్కడి హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల వ్యాపారులు నాణ్యమైన, సరసమైనధరలకు ఆహార పదార్థాలు అందించేలా చూడాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. భక్తులకు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలలో హోటళ్ళు, పాస్ట్‌ఫుడ్ సెంటర్‌లు, జనతా క్యాంటీన్‌ల నిర్వాహకులు సరసమైన ధరలకు ఆహార పదార్థాలు అందించాలన్నారు. హోటళ్ళు యాజమాన్యం, రెవెన్యూ, విజిలెన్స్ విభాగాలతో శుక్రవారం సాయంత్రం తిరుమలలో ఇఒ శ్యామలరావు సమీక్షించారు. జెఇఒ వీరబ్రహ్మం, ఎవిఎస్ఒ బాలాజీ, ఎస్టేట్ అధికారి మల్లికార్జున, అన్నదానం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్ వాసులకోసం అటవీప్రాంతంలో ఇనుపకంచె


**- తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రతిరోజూ వస్తున్న లక్షలాదిమంది భక్తులకు, యాత్రికులకు అవసరమైన సేవలందిస్తూ, తిరుమలలో నివాసముంటున్న బాలాజీ నగర్‌వాసుల సంక్షేమానికి ప్రాధాన్యత ఉంటుందని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేస్తానని, రెండవదిగా బాలాజీనగర్ అటవీ ప్రాంతంలో ఉండంటతో చుట్టూ ఇనుపకంచె ఏర్పాటుచేసేలా అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తో చర్చించి తిరుమల వాసులకు అన్ని మంచి జరిగేలా చూస్తానని అన్నారు. ఎన్నికల సమయంలో తనను ఆదరించి గెలిపించిన మీ సమస్యలు పరిష్కరించేందుకు ముందుంటా నన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత తొలిసారిగా శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బాలాజీనగర్ వాసులతో సమావేశమయ్యారు. చదువుకున్న యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించేందుకు టిటిడి అధికారులతో చర్చించి తనవంతు కృషి చేస్తానన్నారు. తిరుమలలో స్థానికులకోసం ఫుడ్‌కోర్టు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం బాలాజీనగర్‌లో ఏర్పాటుచేయిస్తానన్నారు. టిటిడి రెవెన్యూ, ఇంజనీరింగ్, విజిలెన్స్ శాఖల అధికారులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రానికి మంచిరోజులు

**- టిడిపి ఎమ్మెల్యే కళావెంకట్రావు**



**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రం మరింత అభివృద్ధిదిశగా అడుగులు వేయనుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని ఎమ్మెల్యే కళా వెంకట్రావు అన్నారు. రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుందన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఆయన ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలందరికీ మంచి జరగాలి :సినీనటి హేమ




**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు సినీనటి హేమ తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బిసిలకు టిడిపి పెద్దపీట

**- పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలకు ప్రాధాన్యం**

**- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**- రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు**



రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా బాధ్యతలుచేపట్టిన పల్లా శ్రీనివాసరావును అభినందిస్తున్న మంత్రి నారా లోకేష్

**అమరావతి, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అంటే బిసిలు అని, బిసిలు అంటే టిడిపి అని మరోసారి సిఎం చంద్రబాబునాయుడు రుజువుచేశారని రాష్ట్ర టిడిపి నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు అన్నారు. టిడిపికి వెన్నెముకగా ఉండే బిసిలకు పార్టీ పెద్దపీట వేస్తూ, టిడిపి అధ్యక్ష పదవికి తనను ఎంపిక చేశారని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం సాయంత్రం టిడిపి జాతీయ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. పలువురు పార్టీ నేతలు, అభినాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు ఈసందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు, టిడిపి రాష్ట్ర అధ్యక్షునిగా తనను నియమించినందుకు పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ధన్యవాదాలు అని తెలిపారు. తనపై నమ్మకంతోఎంతో గురుతర బాధ్యతను అప్పగించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పదవీ బాధ్యతలను నిర్వహిస్తానని తెలిపారు. పవిత్రమైన సంకల్పంతో నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీకి తనను రాష్ట్ర అధ్యక్షునిగా నియమించడం పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం అధినేత తనకు దిశానిర్దేశం చేసిన విషయాలను తూచ తప్పకుండా , కార్యకర్తలకు సముచితస్థానం కల్పించేలా, నామినేటెడ్ పదవులతో ప్రభుత్వంలో భాగస్వామ్యం చేసి ముందుకు తీసుకెళ్లటమే తన ప్రధానమైన బాధ్యతగా తెలిపారు. పార్టీని అధికారంలోకి తీసుకురావటానికి ఎటువంటి ఫలితాన్ని ఆశించకుండా, వైకాపా ఎన్నిక ఇబ్బందులు పెట్టినా వాటిని ఓర్చుకుంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాలకు కటుట్టబడి అధినాయకుడి ఆదేశాలను ముందుకు తీసుకెళ్తూ కృషి చేసిన కార్యకర్తలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనావ్యవస్థలో నిమగ్నమై నాయకులు, కార్యకర్తలును పట్టించుకోవటం లేదన్న ఆలోచన వారిలో ఉందని, అలాంటి విమర్శకు తావులేకుండా పార్టీని నాయకులను ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ, 2029కి రాష్ట్రంలో ఉన్న ప్రతి టిడిపి కార్యకర్తకు తెలియజేసేది ఒక్కటే అని.. మేం అనుక్షణం మీతోనే ఉంటామని, మీ బాధ్యత మాది అని పల్లా అన్నారు. నేడు ఎంతో మంది కార్యకర్తలు ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఏమీ ఆశించకుండా పార్టీ కోసం వారి సమయాన్ని చంద్రబాబు సిద్ధాంతాలను ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళడానికి కృషిచేశారన్నారు.



## నేడు కొండగట్టు అంజన్న దర్శనానికి పవన్‌కల్యాణ్

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ ఈ నెల 29వ తేదీన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్తారు. ఆయన శనివారం స్వామివారిని దర్శించుకొని పూజాదికాలు నిర్వహిస్తారు.వారాహిమాత దీక్షలో ఉన్న పవన్ కల్యాణ్ ఈ రాత్రికి ఆయన హైదారాబాద్‌లోని మాదాపుర్‌లోని తన నివాస గృహానికి చేరుకుంటారు.అక్కడ నుంచి శని వారం ఉదయం కొండగట్టు కు చేర ుకుంటారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ ప్రచారం సమయంలో ఆయన విద్యుద్ఘాతానికి గురైన పరిస్థితులను నుంచి అంజన్న రక్షించారని పవన్‌కు నమ్మకం, ఆంజనేయ స్వా మి(అంజన్న)పై పవన్ కల్యాణ్ పూర్తి విశ్వాసంతో ఉంటారు.ప్రతి కార్యక్రమాన్ని ఆయన ఇక్కడ నుంచే ప్రారంభించేందుకు ప్రారంభిస్తారు. ఆయన ఏపీ రాజకీయాలో వేగం పెంచిన తరువాత కొండగట్టు నుంచి తన వారాహి యాత్రను ప్రారంభించారు. ఎన్నికల సందర్భం లోనే ఆయన కొండగట్టు స్వామికి మొక్కు ఉన్నారు. వారాహి దీక్షలోనే ఆయన స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కుంటారు కొండగట్టులో ఆయన పూజలు చేసిన తరువాత శనివారం మధ్యాహ్నం అక్కడి జనసేన శ్రేణులతో కీలకంగా సమావేశం అవుతారు.తిరిగి ఆయన ఆదివారానికి విజయవాడ చేరుకునే అవకాశం ఉంది.

## విశాఖ శారదాపీఠం మఠంలో అక్రమాలు

**- తిరుమలలో అనధికారిక అంతస్తులు తొలగించాలి**

**- రాష్ట్ర సాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి**

**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** మఠాల పేరుతో తిరుమలలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, అధికార వైసిపితో అంటకాగా నిబంధనలకు విరుద్ధంగా పర్యావరణం దెబ్బ తినేలా శారదాపీఠం నిర్మించిన ఆరు అంతస్థులను తొలగించాలని పలువురు స్వామీ జీలు డిమాండ్ చేశారు. తిరుమల గోగర్భమ్‌డ్యామ్ సమీపంలో విశాఖశారదా పీఠంకు చెందిన మఠం నిర్మాణంలో 4అంతస్థులకు అనుమతి నిస్తే ఆరు అంతస్థులు నిర్మించారని ఏపి సాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతితెలిపారు. 5 చదరపు గజాలకు అనుమతినిస్తే 10వేల గజాల్లో అక్రమ కట్టడాలను నిర్మించారని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిని అడ్డుగా పెట్టుకుని శారదాపీఠం పీఠాధిపతి ఈ అక్రమ అంతస్థులు నిర్మించాడని ఆరోపించారు. సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలలో అక్రమాలకు పాల్పడితే స్వామి చూస్తూ ఊరుకోలేదని విశ్వాసం వ్యక్తం చేశారు. విశాఖశారదాపీఠం స్వామి వైసిపి స్వామిగా అవతారం ఎత్తి తనపనులు చక్కబెట్టుకున్నాడని, అక్రమ అంస్థులు నిర్మించినా టిటిడి చూస్తూ ఊరుకోవడం వెనుక అప్పటి ఇఒ ధర్మారెడ్డి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఎంతటి త్యాగానికైనా సిద్ధమని ఏపిసాధుపరిషత్ స్వామీజీలు వెల్లడించారు. శుక్రవారం ఉదయం తిరుమలలోని విశాఖ శారదపీఠం అక్రమ అంతస్థుల నిర్మాణాలపై జనసేన నేతలు తిరుపతికి చెందిన జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, హరిప్రసాద్, లోకేశ్, జీవన్, సుమన్‌బాబు,కిషోర్,మంజుతో కలసి ఏపిసాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి ఇతర స్వామీజీలు శారదామఠం అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. వీటిని తొలగించాలని డిమాండ్ చేశారు. మఠం వద్ద ఉద్రిక్తత పరిస్థితులునెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ అక్కడకు చేరుకుని స్వామీజీలను నచ్చచెప్పి పంపారు. తిరుమలలో విశాఖ శారదాపీఠాన్ని వ్యాపార పీఠంగా మార్చేశారని, ఇక్కడ ఒక్కరికీ కూడా భోజనం పెట్టడం లేదని, పూజలు చేయడం లేదని ఆరోపించారు. గదులను భక్తులకు అధిక ధరలకు విక్రయించి దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు.

## ఎన్నికలలో పనిచేసిన సిబ్బందికి నెల జీతం బోనస్

**విజయవాడ.జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించిన అన్ని స్థాయి సిబ్బందికి నెల జీతాన్ని బోనస్‌గా ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ ఆదేశాలను అనుసరించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.వారికి తక్షణం బోనస్ వేతనాన్ని చెల్లించే దిశలో సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.ఇప్పటికే సీఈవో ఉత్తర్వులను ఉటంకిస్తూ జిల్లా కలెక్టర్లుకు ఆదేశాలు అందినట్లు సమాచారం. ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అయిన అన్ని స్థాయిల సిబ్బంది,అధికారులకు ప్రభుత్వం ఒక నెల జీతాన్ని వేతనంగా పెంచి ఇస్తోంది.

# అదాని కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టర్మినల్ పునరుద్ధరణే మా లక్ష్యం

## సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సోమిరెడ్డి

**ముత్తుకూరు,(నెల్లూరు) జూన్28,ప్రభాతవార్త** కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణే మా లక్ష్యంమని,పోర్టులో ఉద్యోగాలు కోల్పోయి 10వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని,వారి కోసం అవసరమైతే ఆదాని కాళ్ళుపట్టుకుంటాం,లేదంటే పోరటానికైనా సిద్ధమని,పోరాటం చేసి అయినా సరే కంటైనర్ టర్మినల్ సాధించడమే మా లక్ష్యమని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి అన్నారు.శుక్రవారం అఖిలపక్ష నాయకులతో కలిసి ఆదాని కృష్ణపట్నం పోర్టు అధికారులతో సమీక్షించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లడుతూ కార్యకలాపాలు లేక బోసిపోతున్న కంటైనర్ టర్మినల్ యార్డును పరిశీలించారు.రైతులకు సంబంధించి రొయ్యలు, చేపలు, మిర్చి, పొగాకుతో పాటు గ్రానైట్ తదితర ఉత్పత్తుల ఎగుమతికి, దిగుమతులు నిలిచిపోయాయి. తమిళనాయులోని పోర్టులకు ఈ ఉత్పత్తులను తరలించేందుకు రవాణా ఖర్చు పెరగడంతో ధరలు తగ్గి ఆ నష్టప్రభావం కూడా రైతులపైనే పడుతోంది. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలకు సంబంధించిన రైతుల ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతులను కిల్‌చేశారు. 2019కి ముందు సీవీరావు పెత్తనంలో 10లక్షల కంటైనర్ల ఎగుమతులు,దిగుమతులు జరిగాయి.రాష్ట్ర ప్రభుత్వానికి ఏడాదికి 900కోట్ల నుండి 1000కోట్ల వరకు ఆదాయం వచ్చింది. సుమారు 12వేల మంది పోర్టులోనికి కంటైనర్ టర్మినల్‌పై ఆధారపడి జీవనం సాగించారు. సీవీరావు హయాంలో 10లక్షల కంటైనర్ల ట్రాన్స్‌పోర్టు జరిగితే,ఇక ఆదాని చెతికొచ్చింది కాబట్టి 20లక్షల కంటైనర్లకు పోతుందని భావించారు.కానీ పోర్టు ఇలా మునిగిపోతుందని కలలో కూడా ఊహించలేదన్నారు.వేలాది రూపాయల జీతాలతో ఉపాధి పొందిన ఈ ప్రాంత యువత ఈ రోజు కూలీకిపోయే పరిస్థితి రావడం భరించలేకపోతున్నామన్నారు.కంటైనర్ టర్మినల్ పునరుద్ధరించకపోతే ఏ పోరాటానికైనా సిద్ధం అన్నారు.పోర్టులో సుమారు 1000మంది మహిళలు రోజుకు 9గంటలు పాటు కూలీపని చేసుకుంటున్నారని,వారికి సుమారు 250కూలీ వస్తుందని.అందులో 50రూ చార్జీలకు పోతే వారికి మిగులుతోంది 200మాత్రమేనన్నారు. కూలీలకు వెట్టి చాకిరీ నుండి విముక్తి కల్పించి కనీసం 350కూలీ చెల్లించాలని కూడా పోర్టు సీఈవోకి విన్నవించారు.ట్రక్కులకు పట్టకప్పే వారికి రూ.150ఇవ్వాలని,డైనింగ్ హాల్‌తో పాటు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారికి జీతాలు కనీస వేతన చట్టం ప్రకారం పెంచాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీ ధర్‌రెడ్డి, జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు,సిపిఐ నేత శంకర్,టిడిపి అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి,ఈదూరు రామ్మోహన రెడ్డి, బొనిగి ఆనందయ్యలు పాల్గొన్నారు.



# రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు 'పల్లా'కు చంద్రబాబు అభినందన

అమరావతి, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును పార్టీ జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబు నాయుడు గురువారం అభినందించారు. ఆయన సమర్ధ నాయకత్వంలో పార్టీ మరెన్నె విజయాలనుసాధిస్తుందని చంద్రబాబు అన్నార. పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నానని పేర్కొన్నారు.

## ప్రత్యక్ష రాజకీయాలకు దూరం - సినీ నటుడు ఆలీ

**సచివాలయం,జూన్ 28,ప్రభాతవార్త :** రాజకీయాల నుండి పూర్తిగా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు ఒక సమావేశంలో సినీనటుడు ఆలీ తెలిపారు.భవిష్యత్తులో ఒక సగటు మనుషిగా ఓటు మాత్రమే వేస్తానని ఏ రాజకీయ పక్షాన ప్రచారం చేయబోనని తెలిపారు.ప్రజలందరూ నన్ను ఒక పార్టీ వ్యక్తిగా చూడకుండా ఉండాలని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.నాకు వ్యక్తిగతంగా ఏ రాజకీయ నాయకులతో కానీ సినీ హీరోలతో గాని వివాదాలు లేవని తెలిపారు.గతంలో రాజకీయ పార్టీ సహకారంతో సినిమా రంగానికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతోనే కొనసాగానని తెలిపారు

# గ్రామీణ ప్రాంతాల్లో వ్యవస్థలు సరిగ్గాలేవు అభివృద్ధి చేద్దాం : డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో అన్ని వ్యవస్థలు సరిగ్గాలేవని ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.పల్లెలకు మన ప్రభుత్వ హయంలో అన్ని మౌలిక వసతులను కల్పించాలన్నారు.పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాలుయ అభివృద్ధి చెందాలన్నారు. గ్రామీణ రహదారి వ్యవస్థ,.విద్యుత్తు సదుపాయాలు సరిగ్గా లేవన్నారు.వీటన్నింటిని మనం సరిచేసుకుంటూ ముందుకు వెళ్ళాలన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ పరిధిలో నిధుల వినియోగంపై అధికారులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు.శుక్రవారం ఆయన తన కార్యాలయంలో పంచాయతీరాజ్ ,గ్రామీణ మంచి పథకాల సాంకేతిక అధికారులతో సమీక్షను నిర్వహించారు.సీఎంగా బాధ్యతలను స్వీకరించిన దగ్గర నుంచి డి.సిఎం పవన్ కల్యాణ్ తన మంత్రిత్వశాఖలకు సంబంధించి వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఆయన ఈ సమావేశాల్లో కీలకంగా గ్రామీణ మంచినీటి సదుపాయం,రహదారులు తదితరంశాలపై దృష్టిని కేంద్రీకరించి అధికారులను ఆరా తీస్తున్నారు.ఈ సందర్భంలోనే గత ప్రభుత్వంలో దేనికి ఎంత నిధులు వ్యయం చేసారో సమగ్ర సమాచారం లేకపోవడం దారుణమన్నారు.రోడ్లు సరిగ్గా లేనందున గ్రామాల్లోకి వాహనాలు పరిస్థితులు ఉన్నాయనే అంశాన్నితాను గమనించానన్నారు.గ్రామాల్లో రహదారుల నడుమ వాగులు,వంకలపై నిర్మించిన వంతెనలన్ని కూలే స్థితిలో ఉన్నాయన్నారు.మండల కేంద్రాలు.జిల్లా కేంద్రాలకు తగిన రహదారి సౌకర్యం లేకుండా పోవడం దారుణమన్నారు.వీటన్నింటిని గుర్తించాలన్నారు.కచ్చితంగా తాను పంచాయతీరాజ్ పరిధిలోని అన్ని స్థానిక సంస్థల పరిధిలో జరిగిన అభివృద్ధిపై పర్యవేక్షణ చేస్తానన్నారు.గ్రామాలకు ఎందుకు విద్యుత్తు సరఫరా సరిగ్గా ఉండటం లేదు.ఎందుకు సరిగ్గా వీధి లైటు వ్యవస్థ సరిగ్గా లేదనే దిశలోను తాను పోకస్ చేస్తానన్నారు.నేను ఇప్పటికే ప్రజారోగ్యం గురించి మీ దగ్గర పదే,పదే ప్రస్తావిస్తున్నాను. గ్రామాల్లో డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా వైద్య,ఆరోగ్యశాఖ అధికారులతో సమన్వయం కలిగి ఉండాలన్నారు. ప్రతి అంశాన్ని నేను అధ్యయనం చేస్తున్నాను,నాకు ఆ దిశలో సమాచారం కావాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.

ప్రతి సంక్షేమాభివృద్ధి కార్యక్రమం అమలు కావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యంగా గుర్తించాలన్నారు.ప్రభుత్వం అంటే ప్రజా ప్రాతినిధ్య వ్యవస్థే కాదని,అధికార యంత్రాంగం అన్నారు.క్షేత్రస్థాయి నుంచి మీరు రూపొందించే కార్యచరణ,ఆయా కార్యక్రమాల అమలుతోనే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు.

# మహిళ గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నం

### - పడవపై వేగంగా వెళ్లి కాపాడిన జాలర్లు - సకాలంలో స్పందించిన పోలీసులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 28, ప్రభాతవార్త :** కుటుంబ కలహాల నేపథ్యంలో దూడల నాగలక్ష్మి (40) రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి నుండి ఆత్మహత్య చేసుకునేందుకు గోదావరిలోకి దూకింది. మహిళ గోదావరిలోకి దూకుతుండగా అక్కడ చూసిన వ్యక్తులు కూడా పోలీసులకు ఫోన్ కాల్ చేసిన వెంటనే స్పందించి మహిళను జాలర్లు సహాయంతో కాపాడి స్టేషన్‌కి తరలించి కౌన్సి లింగ్ ఇచ్చి బంధువులకు అప్పగించారు. పడవపై వేగంగా జాలర్లు వచ్చిన తీరు .. రక్షించిన తీరును పోలీసులు స్పందించిన తీరుకు స్థానికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాజమండ్రి టూటౌన్ పోలీస్‌స్టేషఎస్సై రత్తయ్య, కాని స్టేబు ల్ లీల కుమార్ ఫోన్ కాల్‌కి స్పందించారు.

# దుర్గమ్మను కొలిస్తే అన్నీ జయాలే: ఆర్కియాలజీ కమీషనర్ వాణీమోహాన్, మాజీ మంత్రి కిమ్స్ కృష్ణయ్య

### - నైవేద్య విరామంలో విఐపి, వృద్ధులు, వికలాంగులకు దర్శనం మార్పు

**ఇంద్రకీలాద్రి, జూన్ 28, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మను కొలిచే వారికి అన్నీ విజయాలే తప్ప భయాలుండవని సీనియర్ ఐఏఎస్ అధికారిణి ఆర్కియాలజీ కమీషనర్ వాణీ మోహాన్, మాజీ మంత్రి కిమ్స్ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం వారు దుర్గమ్మ ఆలయంలో జరిగే శ్రీ ఖడ్గమాలార్చనలో పాల్గొన్నారు. అనంతరం వారు దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదాశీర్వచనాలను వేదపండితులు పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గమ్మ వైపు స్థిరంగా మనస్సు నిలపకుంటే ఎన్ని యాగాలు, జపతపాలు చేసినా నిష్ప్రయోజనమేనన్నారు. ఇంద్రకీలాద్రిపై ప్రముఖ రచయిత శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారులు పురాణపండ శ్రీనివాస్ అత్యద్భుతంగా రచించి సంకలనం చేసిన శ్రీ మాలిక ఇరవై ఐదవ ప్రచురణను వాణీ మోహాన్ ఆవిష్కరించగా, మంగళగిరి నృసింహ భగవానుని రపత్యే గ్రంథం నారసింహో... ఉగ్రసింహో... తృతీయ ప్రచురణను బొల్లినేని కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు పాల్గొని మాట్లాడుతూ దుర్గమ్మను కొలిస్తే జయాలే కానీ భయాలుండవని పేర్కొంటూ దేవస్థానానికి పరమాద్భుతమైన సౌభాగ్య లక్ష గ్రంథాలను భక్తుల సౌకర్యార్థం బహుకరించిన బొల్లినేని కృష్ణయ్యకు, పరమ శోభాయమానంగా రూపొందించినప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**- నైవేద్య విరామంలో విఐపి, వృద్ధులు, వికలాంగులకు దర్శనం మార్పు:** ఉదయం 11.45 గంటలకు శ్రీ అమ్మవారి నైవేద్య విరామం సందర్భంగా పలు సూచనలు ఇఓ కెఎస్ రామారావు చేశారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే విఐపిలు, వృద్ధులు, వికలాంగులు ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 మధ్య సమయంలో రాకుండా ఇతర సమయాల్లో దుర్గమ్మ దర్శనానికి రావాలని ఇఓ తెలిపారు. ఆ సమయంలో విశేషమైన భక్తులరద్దీ ఆలయంలో నెలకొంటుందన్నారు. శుక్ర, శని, ఆదివారాలు, ఇతర ప్రత్యేక రోజుల్లో అధిక రద్దీ దృష్ట్యా ఘాట్‌రోడ్డు ద్వారా కొండపైకి వాహనాలు నిలుపుదల చేశామని, అందువల్ల వాహనదారులు పున్నమిఘాట్, సీతమ్మ వారి పాదాలు వద్ద పార్కింగ్ చేసు కోవాలన్నారు.

**- దుర్గమ్మ సేవలో విఐపిలు:** దుర్గమ్మను శుక్రవారం పలువురు విఐపిలు దర్శించుకున్నారు. తెలంగాణ గవర్నర్, ఝార్ఖండ్ లెఫ్టినెంట్ గవర్నర్ అయిన సిపి రాధాకృష్ణన్, రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్ లు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



తెలంగాణ గవర్నర్, ఝార్ఖండ్ లెఫ్టినెంట్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ కు దుర్గమ్మవారి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

**- నిత్యాన్నదానానికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్య అన్నదాన పథకానికి శుక్రవారం విజయవాడకుచెందిన తిమ్మన రమేష్‌బాబు రు.1లక్ష విరాళాన్ని అందించారు. దాతకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు రూ.50 కోట్లతో ప్రత్యేక డ్రైవ్

### పైపుల లీకేజీని 24 గంటల్లో అరికట్టాలని ఆదేశం, వంద రోజుల్లో 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు చర్యలు: రాష్ట్ర పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ

**సచివాలయం. జూన్ 28. ప్రభాతవార్త.** వర్షకాలంలో పట్టణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ఉండేందుకై దాదాపు రూ.50 కోట్ల అంచనా వ్యయంతో త్రాగునీటి సరఫరా పైపుల లీకేజీల నియంత్రణకు, కాలువల్లో చెత్తా చెదారాన్ని తొలగించి పారిశుద్య పరిస్థితులను మెరుగుపరిచేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాయంలో రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్ల కమీషనర్లతో మంత్రి నారాయణ సమావేశమై కార్పొరేషన్ల వారీగా ఆర్థిక స్థితిగతులను పారిశుద్ద పరిస్థితుల మెరుగుకు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. సమావేశ అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు ఉన్నాయని, వాటిలో 17 కార్పొరేషన్లు, 27 నగర పంచాయితీలు మరియు 72 మున్సిపాలిటీలు ఉన్నట్లు తెలిపారు. శుక్రవారం 17 మున్సిపల్ కార్పొరేషనర్లతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. సోమవారం నగర పంచాయితీల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. కమీషనర్లతో జరిగిన సమీక్షా సమావేశంలో మున్సిపల్ ప్రాంతాల్లో త్రాగునీరు కలుషితం కాకుండా ఉండేందుకు పైపుల లీకేజీని 24 గంటల్లో అరికట్టాలని, కాలువల్లోని చెత్తాచెదరాన్ని జూలై మాసాంతాని కల్లా తొలగించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. గతంలో తమ ప్రభుత్వ హయంలో ప్రతి ఇంటికి 24 గంటల పాటు త్రాగు నీరు అందిచటంతో పాటు మురుగునీటి పారుదల పైపులు, మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు, వరద నీరు పారుదల కాలువలు ఏర్పాటు పనులను చేపట్టం జరిగిందన్నారు. దీని కోసం ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు ద్వారా రూ.5350 కోట్లు కేటాయించామన్నారు. అయితే ఈ నిధుల్లో గత ప్రభుత్వం కేవలం రూ.429 కోట్లను మాత్రమే వెచ్చించి మిగిలిన నిధుల వినియోగానికి రాష్ట్ర వాటాను కేటాయించ కుండా నిరుపయోగంగా వదిలేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయి ఉంటే కనీసం 50 శాతం మున్సిపాలిటీల్లో త్రాగు నీటి సమస్య ఉండేది కాదన్నారు. ఈ నెలాఖరు కల్లా ఈ ప్రాజెక్ట్ అమలు గడువు కూడా ముగియనుందన్నారు. ఈ ప్రాజక్టు క్రింద మిగిలిన నిధులను ఉపయోగించుకునేందుకు ప్రాజక్టు కాలపరిధిని పెంచాలని కోరుతూ ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకుకు లేఖ కూడా రాయడం జరిగిందన్నారు. లక్ష లోపు జనాభా ఉన్న నగర పంచాయితీల్లో మౌలిక వసతుల మెరుగుకు అమృత ప్రాజక్టులను తమ ప్రభుత్వ హయంలో చేపట్టగా, గత ప్రభుత్వం ఆ ప్రాజక్టులను కూడా నీరుగార్చిందన్నారు. అమృత పథకం కింద కేటాయించిన నిధులు రూ.3362 కోట్లలో కేవలం రూ.2213 కోట్లను మరియు అమృత 2 పథకం కింద కేటాయించిన నిధులు రూ.8078 కోట్లలో కేవలం రూ.360 కోట్లను మాత్రమే గత ప్రభుత్వం వెచ్చించి మిగిలిన నిధుల వినియోగానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వకుండా మున్సిపాలిటీలకు వచ్చే నిదులను ఇతర పథకాలకు మళ్లించడం జరిగిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి ఈ పథకాల పునరుద్దరణకు రాష్ట్ర వాటాని విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో వచ్చే వంద రోజుల్లో 203 అన్న క్యాంటీన్ల ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామన్నారు. విజయనగరం, సాలూరు ప్రాంతాల్లో స్థలాల సమస్యను కూడా పరిష్కరించడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వ హయంలో దేశంలోనే ఆదర్శంగా ఉండే విధంగా టిట్కో గృహాలను నిర్మించడం జరిగిందని, అయితే గత ప్రభుత్వం ఈ వ్యవస్థను కూడా నిర్వీర్యం చేసిందని, ఈ ప్రాజక్టు పూర్తి స్థాయిలో స్టడీ చేసి ప్రాజక్టు స్థితి గతులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరగుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, ఏపి అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలఫ్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డి.హరిత తదితరలు పాల్గొన్నారు.

# ఆపన్నులకు అండగా 'ప్రజాదర్బార్'

### - ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి లోకేష్

**అమరావతి, జూన్28, ప్రభాతవార్త ప్రతినిధి:** కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచేందుకు మంత్రి లోకేష్ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి ప్రజలనుంచి వినతులు వెల్లువెత్తుతున్నాయి. తమ సమస్యలు చెప్పుకునేందుకు మంగళగిరి నియోజకవర్గంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ప్రజలు ఉండవల్లిలోని మంత్రి లోకేష్ నివాసానికి వస్తున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచే లోకేష్‌ను నేరుగా కలిసి సమస్యలు విన్నవించేందుకు బారులు తీరారు. ప్రతి ఒక్కరి సమస్యను విన్న మంత్రి లోకేష్ ఆయా సమస్యల పరిష్కారానికి తగినచర్యలు తీసుకుంటామని వారికి భరోసా నిచ్చారు. సమస్యలను సంబంధిత శాఖలకు పంపి సత్వర పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.విశాఖజిల్లా గాజువాక మండలం దువ్వాలో రూ.4కోట్ల విలువైన తమ 84 సెంట్ల భూమిని గత వైకాపా ప్రభుత్వ అండతో దేవెళ్ల వెంకటరమణ, రావి సత్యనారాయణ కబ్జా చేశారని, తమకు న్యాయం చేయాలని గాజువాక మండలం డ్రైవర్ కాలనీకి చందిన చూచుకొండ శ్రీనివాసరావు, జాగరపు తాతారావు మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞపినత చేశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ , సిఐ బి శ్రీనివాసరావు అండతో ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి సదరు భూమిని ఆక్రమించారని వాపోయారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ షాక్‌తో రెండు చేతులు కోల్పోయిన తనకు వికలాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం యర్రబాలెంకుచెందిన తాటిబోయిన రవీంద్ర నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు.



# పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ చేస్తున్న వారిపై ఉక్కుపాదం

### - బియ్యం అక్రమ నిల్వల గోడౌన్లపై మంత్రి తనిఖీలు - అక్రమ రవాణా చేస్తున్న వారిని కఠినంగా శిక్షిస్తాం : రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 28, ప్రభాతవార్త :** పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని క్షేత్రస్థాయిలో రీసైకిలింగ్ చేసి విదేశాలకు తరలించే వారిపై సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలో పర్యటలో భాగంగా శుక్రవారం ఆయన రాష్ట్ర పౌర సరఫరాల విసి, ఎండీ వీర పాండ్యన్, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాలు, రెవెన్యూ, లీగల్ మెట్రాలజీ తదితర శాఖల అధికారులతో కలిసి కాకినాడ పట్టణం పరిధిలోని పోర్ట్ ఏరియా, కాకినాడ రూరల్, ముమ్మిడివరం నియోజకవర్గాల్లోని బియ్యం గోదాములు, ఆగ్రో ఇండస్ట్రీలను తనిఖీ చేసి, నమూనాలను సేకరించారు. తొలుత పోర్ట్ ఏరియాలో ఉన్న విశ్వప్రియ బియ్యం గోదాము, బీచ్ రోడ్డులోని సాటక్స్ ఇండియా రవీంద్ర బియ్యం గోదాము, మానస ఎక్స్ పోర్ట్, డిఎస్ఎన్ బియ్యం గోదాము, కరప మండలం నడకుదురులోని లావన్ ఇంటర్నేషనల్ బియ్యం గోదాము, చల్లంగిలోని సరళ పుడ్స్, తాళ్ళరేవు మండలం యానం రోడ్డు చల్ల ంగిలోని విష్ణు పట్టాభిరామ పుడ్స్, ఆగ్రో ఇండస్ట్రీ, చోల్లంగి విశ్వగోదాము, తురంగిలోని విఎస్ రాజు సన్స్ తదితర బియ్యం గోదాములను అధికారులతో కలిసి బియ్యం నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహార్ మాట్లాడుతూ రెండు రోజుల కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా ఉదయం నుంచి 10 బృందాలు కాకినాడ పట్టణం, కాకినాడ గ్రామీణం, ముమ్మిడివరం నియోజకవర్గాల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో బియ్యం నిల్వల కేంద్రాలను తనిఖీలు చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని క్షేత్రస్థాయిలో రీసైకిలింగ్ చేసి అక్రమంగా విదేశాలకు తరలించే వారిపై సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. క్షేత్రస్థాయిలో వినియోగదారులకు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని నూటికీ నూరు శాతం నిజాయితీగా చేరేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి నష్టం కలిగించేలా పనిచేస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తనిఖీలు నిర్వహించిన పది ప్రాంతాల్లో ఏడు చోట్ల పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ చేసున్నట్లు స్పష్టమైన ఆధారాలు దొరికాయన్నారు. వీరందరి మీద సెక్షన్ 6ఎ, లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా కేసులు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కాకినాడ ప్రాంతాన్ని మాఫియాకు అడ్డాగా తయారు చేశారని, 2019-24 మధ్య చాలా మార్పు చోటు చేసుకుందన్నారు. పిడిఎస్ బియ్యానికి సంబంధించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసే దిశగా అడుగులు వేయడం ప్రారంభించామని మంత్రి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు నిజాయితీగా పనిచేసి, ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. నమోనాలు సేకరించి, ఆధారాలు దొరికిన చోట స్టాక్ సీజ్ చేయాలని అధికారులను ఆదేశించామన్నారు.



# జ్ఞానప్రసూనాంబకు ప్రత్యేకాలంకారాలు

**శ్రీకాళహస్తి,జూన్ 28 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు, అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు. ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. శుక్రవారం అమ్మవారిని దర్శించు కొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది.ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణా మూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించ బడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు.

# జగన్ కాపాడకుండా ఉంటే... 'పిన్నెల్లి' పాపాల పుట్ట ఎప్పుడో పగిలేది:ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జూన్28,ప్రభాతవార్త:** పల్నాడులో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పెంచి పోషించింది, ఇంతకాలం కాపాడింది మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డేననిమాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూప్రభుత్వం మారటంతో రాష్ట్రంలో రౌడీ మూకలకు కాలం చెల్లిందనటానికి పిన్నెల్లి అరెస్ట్‌తో సరైన సంకేతం పంపించినట్లయిందని ప్రత్తిపాటి అన్నారు. ప్రజలందరిని భయం గుప్పిట్లోకి నెట్టి, ఆ భయమే పెట్టుబడిగా వేలకోట్లు సంపాదించుకొని, ఎంతోమంది తెలుగుదేశం పార్టీ వారి రక్తం కళ్లచూసిన రాక్షసుడు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. మూడున్నర దశాబ్దాలుగా ఉమ్మడి గుంటూరుజిల్లా రాజకీయాలను చూస్తున్న తనకే గత ఐదేండ్లుగా మాచర్ల నియోజకవర్గంలో నెలకొన్న దారుణ పరిస్థితులు భీతి కలిగించాయన్నారు.

# వర్షప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి : హోంమంత్రి అనిత

**విజయవాడ, జూన్ 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత రెండురోజులుగా ద్రోణి ప్రభావంతో భారీవర్షాలు కురుస్తున్నాయని, వర్షప్రభావిత ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి విపత్కర పరిస్తితులు సంభవించినా ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలని రాష్ట్రహోం, విపత్తుల నిర్వహణాశాఖామంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రవిపత్తుల నిర్వహణసంస్థ కార్యాలయం నుండి శుక్రవారం ఉదయం వర్షప్రభావిత జిల్లాల కలెక్టర్‌లు, డిఆర్వోలతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవైనా సమస్యలు ఉంటే తక్షణం తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. వాతావరణశాఖ అధికారుల సూచనల మేరకు రుతుపవన ప్రభావంతో భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని ఇలా జరిగితే పలు చోట్ల వరదలు వచ్చే ప్రమాదం ఉందని, ఇటువంటి పరిస్తితులు వస్తే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, సహాయక బృందాలను సిద్దంగా ఉంచుకోవాలన్నారు. కృష్ణా, గోదావరినదుల పరివాహక ప్రాంతాల్లో అధికారులు ఎప్పటికప్పుడు నదిలో నీటిప్రవాహాన్ని గమనిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విపత్కర పరిస్తితులు ఎదురైతే వాటిని ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలని అధికారులకు హోంమంత్రి సూచించారు. విపత్తుల నిర్వహణ శాఖ డైరెక్టర్ శ్రీరోణంకి మాట్లాడారు.

# ట్రంప్ దూకుడు.. బైడెన్ తడబాటు..



ఆసక్తికరంగా అధ్యక్ష అభ్యర్థుల చర్చ



**వాషింగ్టన్, జూన్ 28:** అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లు ప్రత్యక్ష చర్చ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. 2020 అధ్యక్ష ఎన్నికల గందరగోళం తర్వాత వీరిద్దరూ తొలిసారి ముఖాముఖి తలపడ్డారు. అట్లాంటాలోని సిఎన్ఎన్ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. చర్చలో బైడెన్, ట్రంప్ ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించుకున్నారు. ఒకానొక దశలో సంయమనం కోల్పోయిన నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగారు. మాజీ అధ్యక్షుడు దూకుడు ప్రదర్శించగా బైడెన్ కొన్ని చోట్ల తడబడినట్లు కనిపించారు. బైడెన్‌ను ట్రంప్ ఫెయిల్యూర్‌గా అభివర్ణించారు. ఇందుకు ప్రతిగా ట్రంప్‌ను బైడెన్ దోషి అంటూ ఆరోపణలు గుప్పించారు. చర్చలో నిర్వాహకులు తప్ప మరెవరూ లేకపోవడం గమనార్హం. పైగా ఈసారి ఒకరు మాట్లాడుతుండగా మరొకరి మైక్‌లను కట్ చేశారు. చర్చలో ట్రంప్ పైచేయి సాధించినట్లు సిఎన్ఎన్ పోల్‌లో మెజారిటీ వీక్షకులు అభిప్రాయపడ్డారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ సైతం బైడెన్ చర్చను నెమ్మదిగా ప్రారంభించినట్లు తెలిపారు. కానీ చివరకు హుందాగా, దీటుగా ముగించారని పేర్కొన్నారు. మొత్తం చర్చలో ట్రంప్ 23 నిమిషాల ఆరు సెకన్లు మాట్లాడగా బైడెన్ 18 నిమిషాల 26 సెకన్లు తీసుకున్నారు. ట్రంప్ హయాంలో అనుసరించిన ఆర్థిక విధానాలపై బైడెన్ విమర్శలు గుప్పించారు. సంపన్నులకు అనుకూలంగా ఉన్నారన్నారు. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. ఉద్యోగ కల్పన పూర్తిగా క్షీణించిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టాల్సిన బాధ్యతను ప్రజలు తనపై ఉంచారన్నారు. అందుకు బదులిస్తూ బైడెన్ హయాంలో అక్రమ వలసదారులకు మాత్రమే ఉద్యోగాలు లభించాయని, ద్రవ్యోల్బణం చుక్కలు చూపిస్తోందన్నారు. అఫ్ఘానిస్తాన్ నుంచి అమెరికా బలగాల ఉపసంహరణ ఘోరంగా సాగినట్లు ట్రంప్ విమర్శించారు. తన హయాంలో చాలా గౌరవప్రదంగా సైనికులు బయటకు వచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. దీనిపై బైడెన్ స్పందిస్తూ ట్రంప్ హయాంలో తాలిబన్లు అఫ్ఘాన్ సామాన్య పౌరులను చంపుతూనే ఉన్నారన్నారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు ఈ సందర్భంగా ఇరాక్‌లో పనిచేసి మరణించిన తన కుమారుడు బ్యూబైడెన్‌ను గుర్తుచేసుకున్నారు. ఇరువురు నేతల మధ్య సాగిన ముఖాముఖి చర్చలో వలస విధానం మరో కీలక అంశంగా మారింది. అమెరికా విధానాలపై ట్రంప్ కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని బైడెన్ తెలిపారు. ట్రంప్ మాట్లాడుతూ దేశ దక్షిణ సరిహద్దులను భద్రంగా ఉంచడంలో బైడెన్ విఫలమయ్యారన్నారు. ఈసారి ఎన్నికల్లో గర్భవిచ్ఛిత్తి అంశం కీలకంగా మారింది. తాజా డిబెట్‌లోనూ ఈ విషయం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. గర్భవిచ్ఛిత్తి అనేది మహిళ, వైద్యులు తేల్చాల్సిన అంశమని రాజకీయ నాయకులు కాదని బైడెన్ వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్‌కు తమ మద్దతు కొనసాగుతుందని బైడెన్ పునరుద్ఘాటించారు. ఇజ్రాయెల్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తూనే దీనికి ఒక ముగింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ట్రంప్ సైతం ఈ విషయంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచారు. అయితే బైడెన్ వైఖరిలో మార్పు వచ్చిందని, ఓ పాలస్తీనా వాసిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వీటితో పాటు కొవిడ్ 19, సామాజిక భద్రత, మెడికేర్, పన్నులు, ట్రంప్‌పై కేసులు, 2020 క్యాపిటల్ దాడులు, మాజీ సైనికుల భద్రత, నాటో వంటి అంశాలు సైతం చర్చకు వచ్చాయి.



వర్షం కుండపోత కారణంగా శుక్రవారం రాజధాని ఢిల్లీలో భారీగా ట్రాఫిక్ జామ్ దృశ్యం

# ‘నీట్’పై దద్దరిల్లిన ఉభయసభలు

## రాజ్యసభ వెల్‌లోకి దూసుకు వెళ్లిన విపక్షనేత ఖర్గే

## ఆయన వెంట నడిచిన విపక్ష సభ్యులు

## పార్లమెంటరీ సంప్రదాయం కాదన్న జగదీప్ ధన్‌ఖడ్





**న్యూఢిల్లీ,జూన్ 28:** నీటిపేపర్ లీకేజిపై రాజ్యసభలో ప్రభుత్వానికి విపక్షానికి మధ్య మాటల యుద్ధమే జరిగింది. రాజ్యసభలో విపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే సభలో వెల్‌లోనికి దూసుకువెళ్లి మరీ విమర్శలుచేసారు. నీట్‌లీకేజిపై వెంటనే చర్చ జరగాలని విపక్షం పట్టుబట్టడంతో అటు ఛైర్మన్‌జగ్‌దీప్ ధంకర్; ఇటు ఖర్గేమధ్య మాటల యుద్ధమే జరిగింది. రాజ్యసభలో గతంలో ఏ ప్రతిపక్ష నాయకుడు చేయనివిధంగా ఖర్గేచేసారని ధంకడ్ విమర్శిస్తే పదినిమిషాలపాటు పదేపదే కోరినా ఛైర్మన్ పట్టించుకోపోవడంతోనే తాను అలాచేయాల్సి వచ్చిందని, పైగా ప్రతిపక్షాలపై సభా ఛైర్మన్ సవతిప్రేమ చూపిస్తున్నారని అన్నారు. పార్లమెంటు చరిత్రనే మార్చివేస్తున్నారని ఆరోపించారు. నీటి యుజి లీకులవల్ల 24 లక్షలమంది విద్యార్థులపై ప్రభావంచూపించిందని చెపుతూ ఖర్గేవెల్‌లోకి దూసుకుపోయారు. ఆయనవెంటే ఇతర విపక్ష నాయకులు కూడా వెళ్లినిరసన తెలిపారు. ఛైర్మన్‌స్థానంలో ఉన్న ఉపరాష్ట్రపతి ధన్‌కడ్ స్పందిస్తూ పార్లమెంటరీ సాంప్రదాయాలు రోజురోజుకూ క్షీణిస్తున్నాయని, ప్రతిపక్ష నేత వెల్లోకి దూసుకువస్తారని, డిప్యూటీ నాయకుడు కూడా రాజ్యసభ వెల్‌లోకి అకారణంగా దూసుకువస్తారని ధన్‌కడ్ హిందీలో ఎద్దేవా చేస్తూ వ్యాఖ్యలు చేసారు. తదనంతరం రాజ్యసభను రెండు గంటలవరకూ వాయిదావేసారు. ఈ పరిస్థితికి ఛైర్మన్ మాత్రమే బాధ్యులని తనను అవమానించడమే పనిగా పెట్టుకున్నారని ఖర్గే పార్లమెంటు బయట విమర్శించారు. తాను పూర్తిగా పార్లమెంటరీ నిబంధనలు పాటించానని, పది నిమిషాలపాటు తన చేయిని పైకిలేపి మాట్లాడేందుకు అనుమతించాలని కోరినట్లు చెప్పారు. అయితే ఛైర్మన్ కనీసం తనవైపు కూడా చూడలేదని, అందువల్లనే ఆయన చూసేటట్లు తాను వెల్‌లోకి దూసుకువెళ్లానన్నారు. తనవైపు కనీసం చూడకుండా అవమానించడంవల్లనే తాను నిరసనతెలుపుతూ వెల్‌లోకి వెళ్లాల్సి వచ్చిందని ఖర్గే చెప్పారు. అయినా ఛైర్మన్ ప్రతిపక్షం అంటేనే సవతిప్రేమ కనబరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసారు. సీనియర్ నాయకుడు జైరామ్‌రమేష్ కూడా సోషల్‌మీడియాలో ధన్‌కడ్‌పైవిమర్శలు సంధించారు. మొట్టమొదటిసారి ఒక రాజ్యసభ విపక్షనేత వెల్‌లోకి వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. రాజ్యసభతోపాటు లోక్‌సభలోను నీట్ లీకేజిలపై సభ్యులు నిరసనలు ప్రకటించారు. సభ మొత్తం విపక్షాల నినాదాలతో దద్దరిల్లింది. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ కూడా ప్రభుత్వం నీట్‌పై చర్చించేందుకు పరారవుతోందని, దేశంలో నీట్ ఉపద్రవంపై తక్షణమే చర్చించాల్సి ఉంటే ప్రభుత్వం పరారవుతోందన్నారు. నీట్‌ప్రవేశం కోసం విద్యార్థులు లక్షలకొద్దీ వెచ్చించి చదివారని లీకేజితో వారి భవిష్యత్తుమొత్తం నాశనం అయిందని మండిపడ్డారు. ముందురోజు విపక్ష సమావేశంలో కూడా చర్చించామని, ఒకరోజు మొత్తం నీట్‌పై చర్చించాలని డిమాండ్ చేసేందుకు నిర్ణయించామన్నారు. శాంతియుతంగా చర్చలు జరిపేందుకు విపక్షం సిద్ధమేనని, అయితే అందుకు ప్రభుత్వం కలిసి రావడంలేదన్నారు. పార్లమెంటులో మాట్లాడేందుకు ప్రయత్నిస్తే తనను అనుమతించలేదని రాహుల్ అన్నారు. రెండుకోట్లమంది విద్యార్థులు ఈపరీక్షవల్ల నిరాశకు గురయ్యారన్నారు. ఏడు సంవత్సరాల్లో 70సార్లు పేపర్ లీకేజి సంఘటనలున్నాయని ఇందులో భారీ ఎత్తున అవినీతి దాగుందని రాహుల్ ఆగ్రహం వ్యక్తంచేసారు. విద్యార్థులు ఈ సమస్యపై సత్వర పరిష్కారం కోరుతున్నారని అందువల్లనే చర్చకు పట్టుబడుతున్నట్లు రాహుల్ అన్నారు. నీట్‌పై చర్చ జరగడం ప్రధానికి సుతరాము ఇష్టంలేదని విపక్షానికి ప్రభుత్వంతో యుద్ధంచేయాలన్నది కోరిక కాదని, తమ అభిప్రాయాలను సభముందుంచుతుందని అన్నారు. విద్యామంత్రిధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ ప్రభుత్వం చర్చకు సిద్ధమేనని అది ఇప్పటికే స్పష్టంచేసామన్నారు. ఎవ్వరిప్రమేయం ఉందని తేలినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రపతి తన ప్రసంగంలో కూడా స్పష్టంగా చెప్పారని, ఈ అంశంపై కఠిన చర్యలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇక ఇందులో సందిగ్ధం ఎక్కడ ఉందని సిబిఐ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించి అరెస్టులు చేస్తోందని, ఎవ్వరినీ ఉపేక్షించబోమని మంత్రి బదులిచ్చారు.

# డిఆర్‌డిఒ మరో ఘనత.. అభ్యాస్ ట్రయల్స్ విజయవంతం



**న్యూఢిల్లీ, జూన్ 28:** డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ మెరుగైన బూస్టర్ కాన్ఫిగరేషన్‌తో హై-స్పీడ్స్ ఎక్స్‌పెండబుల్ ఏరియల్ టార్గెట్ (హెచ్ఇఎటి) ‘అభ్యాస్’ డెవలప్‌మెంటల్ ట్రయల్స్‌ను శుక్రవారం విజయ వంతంగా పూర్తి చేసింది. ఒడిశా రాష్ట్రం చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటిఆర్)లో ఈ ట్రయల్స్ జరిగాయి. తాజా ట్రయల్స్‌తో అభ్యాస్ మొత్తంగా 10 డెవలప్ మెంటల్ ట్రయల్స్‌ను విజయవంతంగా నిర్వ హించినట్టయింది. పరీక్షల్లో, ఈ విమానం సర్వైలెన్స్ టెలిమెట్రీ, రాడార్, ఎలక్ట్రో-ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్‌తో సహా వివిధ ట్రాకింగ్ సెన్సార్లను పరిశీలించారు. ఇది అందుబాటులోకి వస్తే భారత సాయుధ దళాల అవసరాలను తీరుస్తుంది.

**అభ్యాస్ ప్రత్యేకతలు..** ఎయిర్ వెహికల్‌ను ట్విన్ అండర్-స్లంగ్ బూస్టర్‌ల నుంచి ప్రారంభించారు. వాటి బూస్టర్‌లు సబ్‌సోనిక్ వేగంతో ప్రయాణించడంలో సహాయపడ్డాయి. ఈ ప్రక్రియ సెకనుకు 180 మీటర్ల వేగంతో జరుగుతుంది. అంటే ఒక సెకనులో అంత దూరాన్ని కవర్ చేస్తుందన్నమాట. దీన్ని ల్యాప్‌టాప్‌తో నియంత్రిస్తారు. ఇది గరిష్టంగా 5 కిలోమీటర్ల ఎత్తు వరకు ఎగరగలదు. కాబట్టి క్షిపణులను పరీక్షించవచ్చు. ఇది యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ వార్‌ఫేర్ ప్రాక్టీస్, సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణులు, జామర్ ప్లాట్‌ఫారమ్, డికాయ్, పోస్ట్ లాంచ్ రికవరీ మోడ్ వంటి మిషన్‌లలో ఉపయోగపడుతుంది. అభ్యాస్‌ను బెంగళూరుకు చెందిన ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్ మెంట్, ప్రొడక్షన్ ఏజెన్సీలు, హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, లార్సెన్ అండ్ టర్బోసంస్థలు అభివృద్ధి చేశాయి. ఎగురుతున్న సమయంలో డేటాను కూడా రికార్డ్ చేసే ఫీచర్ అందులో ఉంది. బూస్టర్‌ను అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లాబొరేటరీ, నావిగేషన్ సిస్టమ్‌ను రీసెర్చ్ సెంటర్ ఇమారత్ రూపొందించారు. గుర్తింపు పొందిన ఏజెన్సీ లతో, అభ్యాస్ ఉత్పత్తికి సిద్ధంగా ఉంది. ‘అభ్యాస్’ ట్రయల్స్ విజయ వంతం కావడంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. డిఆర్‌డిఒ, సాయుధ దళాలను అభినందించారు.



## భారత్ విదేశాంగ కార్యదర్శిగా విక్రమ్ మిస్రీ 15న బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, జూన్28:** ప్రస్తుతం భారత జాతీయ డిప్యూటీ భద్రతా సలహాదారుగా ఉన్న విక్రమ్ మిస్రిని భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం భారత విదేశాంగ కార్యదర్శిగా పనిచేస్తున్న వినయ్ క్వాట్రా పదవీ కాలం 2024 ఏప్రిల్ 30తో ముగిసింది. ఆయన పదవీ కాలాన్ని ఏప్రిల్ 30 నుంచి జులై 14వరకు పొడిగిస్తూ కేంద్రం2024 మార్చి 12 ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు ఆయన జులై 14 వరకు విదేశాంగ కార్యదర్శిగా కొనసాగనున్నారు. ఆ తర్వాత జులై 15న మిస్రీ ఆయన నుంచి బాధ్యతలు తీసుకోనున్నారు.

# దక్షిణ కొరియా నుంచి దిగుమతి..ఉత్తర కొరియాకు బహుమతి!



**న్యూఢిల్లీ, జూన్ 28:** ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ చిరునవ్వులు చిందిస్తూ ఒకే కారులో హుషారుగా షికారు చేసిన సంగతి తెలిసిందే. ఆ కారును కిమ్‌కు పుతిన్ గిఫ్ట్‌గా ఇచ్చిన విషయం తెలిసిందే. దానిపేరు ఆరుస్ లిమోసిన్. పుతిన్ కాన్వాయ్‌లో అది కీలకం. దీనిలో ఉపయోగించే విడిభాగాల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి, దక్షిణ కొరియా నుంచి దిగుమతి చేసుకోవడం గమనార్హం. కస్టమ్ రికార్డులను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా ఓ కథనాన్ని వెల్లడించింది. ఆరుస్ కార్లు, మోటార్ సైకిళ్ల విడిభాగాల కోసం 2018 నుంచి 2023 మధ్య రష్యా 34 మిలియన్ డాలర్లను వెచ్చించింది. కారు బాడీ పార్ట్స్, సెన్సార్లు, కంట్రోలర్లు, స్విచ్‌లు, వెల్డింగ్ పరికరాలతో సహా ఇతర భాగాలను దక్షిణ కొరియా నుంచి దిగుమతి చేసుకున్నందుకు 15.5 మిలియన్ డాలర్లను కేటాయించింది. మిగిలిన వాటిని చైనా, భారత్, తుర్కియే, ఇటలీ, ఐరోపా యూనియన్ నుంచి తెప్పించుకుంది. ఉక్రెయిన్‌పై రష్యా పూర్తిస్థాయి సైనిక చర్య చేపట్టిన తర్వాత కూడా ఈ దిగుమతులు కొనసాగాయి. అయితే కిమ్‌కు బహుమతిగా ఇచ్చిన కారులో ఏ విడిభాగాలను వాడారో స్పష్టత లేదు. ఈ ఆరుస్ కార్లు రష్యా ప్రభుత్వ ఆధ్వర్యంలోని పరిశోధక సంస్థ ఎన్ఎఎమ్ఐ, కార్ల తయారీ సంస్థ సోలర్స్ భాగస్వామ్యంలో తయారవుతున్నాయి. ఆరుస్ కారు రెట్రోస్టైల్‌లో తయారుచేసిన సోవియట్ కాలం నాటి జిల్ లిమోసిన్. మరోవైపు కిమ్‌కు కార్లపై విపరీతమైన వ్యామోహం ఉన్న విషయం తెలిసిందే. ఆయనకు పుతిన్ రెండు ఆరుస్ లియోసిన్‌కార్లను బహూకరించిన సంగతి తెలసిందే. ఒకటి రష్యాలో కిమ్ పర్యటించిన సమయంలో ఇవ్వగా, తాజాగా పుతిన్ ఉత్తర కొరియాలో పర్యటించిన సమయంలో మరొకటి గిఫ్ట్‌గా ఇచ్చారు. ఇదిలా ఉంటే ఉభయ కొరియా దేశాల మధ్య నిత్యం పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత ఉద్రిక్తతలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా కథనం ఆసక్తిగా మారింది.

## ‘నీట్’పై లోక్‌సభలో గందరగోళం..

# తమిళనాడు కీలక తీర్మానం



**చెన్నై, జూన్ 28:** దేశవ్యాప్తంగా వైద్య సీట్ల భర్తీ కోసం నిర్వహించే నీట్‌యుజీ 2024 పరీక్ష నిర్వహణపై దేశవ్యాప్తంగా గందరగోళం నెలకొంది. పరీక్షకు ముందే పేపర్ లీకేజీ జరిగినట్లు ఆరోపణలున్న నేపథ్యంలో ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ తరుణంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ పరీక్షను రద్దు చేయాలని ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించింది. వైద్య సీట్లను భర్తీ చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించాలని, మునుపటిలా 12వ తరగతి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయింపులు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ముఖ్య మంత్రి ఎంకె స్టాలిన్ సభలో తీర్మానాన్ని ప్రవే శపెట్టగా అధికారపక్షంతో పాటు విపక్ష నేతలు కూడా ఆమోదం తెలిపారు. ఇదే అంశంపై డిఎంకె ఎంపి కనిమొళి మాట్లాడారు. నీట్‌పరీక్ష నుంచి తమిళనాడుకు మినహాయింపు ఇవ్వాలని పునరుద్ఘాటించారు. నీట్ పరీక్ష వద్దని తమిళ నాడు పదే పదే చెబుతోందని గుర్తు చేసిన ఆమె నీట్ నిర్వహణ డొల్ల అని ఇప్పుడు రుజువైం దన్నారు. ఈ పరీక్ష వల్ల విద్యార్థులు ఎంతో కోల్పోతున్నారన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మే 5న నీట్‌యుజిసి 2024 పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా 4,579 కేంద్రాల్లో దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. అయితే 67 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం అనుమానాలకు దారితీ సింది. ఓ వైపు దీనిపై సిబిఐ దర్యాప్తు జరుగు తుండగా నీట్‌పిజి 2024 పరీక్షను ఎన్‌టిఎ వాయిదా వేసింది.

# పనితీరు లేకుంటే ఇంటికే... కేంద్ర డిఒపిటి మంత్రిత్వశాఖ సర్క్యులర్లు



**న్యూఢిల్లీ, జూన్ 28:** మంత్రిత్వశాఖల్లో సిబ్బంది, అధికారుల పనితీరును తరచూ సమీక్ష చేసుకోవాలని, పనితీరు సక్రమంగా లేని ఉద్యోగులు అధికారులను సర్వీసునుంచి ముందుగానే రిటైర్‌మెంట్ ఇచ్చేయడం శ్రేయస్కరమనికేంద్ర వ్యక్తిత్వశిక్షణాశాఖ అన్ని శాఖలకు సర్క్యులర్లు జారీచేసింది. డిఒపిటి జారీచేసిన సర్క్యులర్‌లో అనిన ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, స్వయంప్రతిపత్తిఉన్న సంస్థలు, చట్టబద్ధమైన ప్రభుత్వపరమైన సంస్థలు అన్నింటిలోనూ పాలనాపరంగా క్రమశిక్షణ మెరుగుపడాలని సూచించింది. అంతేకాకుండా క్రమానుగతంగా ఉద్యోగులు పనితీరును సమీక్షించాలని కోరారు. అలాగే వారి పనితీరుపై ప్రగతినివేదికలు కూడా అందచేయాలని కోరారు. వారిని సర్వీసుల్లో కొనసాగించాలా లేక సర్వీసునుంచి ముందస్తుగానే రిటైర్‌మెంట్ తీసుకోవాలని కోరాలా అన్నది నిర్ణయించాలని, ప్రజాప్రయోజనాల పరంగానే ఈ చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని గమనించాలని డిఒపిటి కోరింది. ఇందుకు సంబంధించి పాలనాపరమైన మంత్రిత్వశాఖలు, విభాగాలు మార్గదర్శకాలను కట్టుబడి పనిచేయాలని ఇందుకు సంబంధించి సమీక్షల అనంతరం డిఒపిటికి ఒక నివేదిక అందచేయాలని కోరారు. కొన్ని మంత్రిత్వశాఖలు, విభాగాలుప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలను పట్టించుకోవడంలేదని, దీనివల్ల వారి పనితీరును అంచనావేసేందుకు కొంత సమస్యలు ఎదురవుతున్నట్లు డిఒపిటి చెపప్పింది. ప్రాథమిక నిబంధనలు ఎఫ్‌ఆర్-56(కె)(ఊ) నిబంధన 48కేంద్ర పౌరసేవలు లేదా సిసిఎస్ పింఛన్ నిబంధనలు ప్రస్తుతం సవరించిన 42 సిసిఎస్ పింఛన్ నిబంధనలు 2021 ప్రకారం వీరి విధినిర్వహణను సమీక్షించాల్సి ఉంటుందన్నారు. వీటి ఆధారంగానే ఒక ఉద్యోగి పనివిధానానిన సమీక్షించి కొనసాగించడమా లేక రిటైర్‌మెంట్‌కు సిఫారసుచేయడమా అన్నది నిర్ధారణ చేయాల్సి ఉంటుందని డిఒపిటి వివరించింది. ఇందుకు సంబంధించి అన్ని మంత్రిత్వశాఖలు, విభాగాలు కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రాథమిక నిబంధనలు, పింఛన్‌న ఇబంధన లప్రకారమే వారి పనితీరును అంచనావేసి నివేదికలివ్వాలని వాటిని రివ్యూకమిటీ సమీక్షించి తగిన చర్యలు సిఫారసుచేస్తుందని డిఒపిటి ఈనెల 27వ తేదీ అన్ని శాఖలకు సర్క్యులర్లు పంపించింది. డిఒపిటి ఉత్తర్వుల్లో నిర్దేశించిన కాలమానం కూడా విధిగా పాటించాలని ప్రభుత్వ ఉద్యోగులు పనితీరు పరిశీలించేందుకు డిఒపిటి గడువును కూడా పరిగణనలోనికి తీసుకోవాలని సూచించింది. సిసిఎస్ నిబంధనలు కేవలం పాలనా యంత్రాంగాన్ని మరింత కట్టుదిట్టం చేయడానికేనని, బాధ్యతాయుతమైని సమర్థవంతమైన పాలనా యంత్రాంగాన్ని అన్నిస్థాయిల్లో ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని సామర్థ్యం, పొదుపు పనుల్లో వేగవతం, ప్రభుత్వ ఫైళ్లను సత్వరమే డిస్పోజ్‌చేయడంవంటివికీలకంగా భావిస్తామని డిఒపిటి స్పష్టంచేసింది.

## పరీక్షల విధానంలో సంస్కరణలు.. సలహాల కోసం వెబ్‌సైట్ ప్రారంభం!



**న్యూఢిల్లీ, జూన్ 28:** నీట్ యూజీ, యూజీసీ నెట్ పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలపై దేశవ్యాప్తంగా తీవ్ర సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయికమిటీ కమిటీ కసరత్తు ప్రారంభించింది. ఇందుకోసం విద్యార్థులు, తల్లిదండ్రుల నాచనలను కోరింది. ఇందు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన “ఇన్నోవేట్‌ఇండియా డాట్ మైజీ వోవి డాట్ ఇన్/ఎగ్జామినేషన్ రిఫామ్స్‌ఎన్టీయే” వెబ్‌సైట్ ద్వారా తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేయవచ్చని తెలిపింది. 7జులై 2024 వరకు ఇది అందుబాటులో ఉంటుందని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. పరీక్షల నిర్వహణలో సంస్కరణకోసం జూన్ 22న కేంద్ర ప్రభుత్వం ఓ ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుచేసింది. దీనికి ఇస్రోమాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వం వహిస్తుండగా ఢిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డా.రణ్‌దీప్ గులేరియా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.జె.రావు, ఐఐటీ మద్రాస్ కె. రామమూర్తి, కర్మయోగి భారత్ సహ వ్యవస్థాపకుడు పంకజ్ బన్సాల్, ఐఐటీ ఢిల్లీ డీన్ ప్రొఫెసర్ ఆదిత్య మిత్తల్, కేంద్ర విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ గోవింద్ జైశ్వాల్ సభ్యులుగా ఉన్నారు.



# 72 గంటల్లో 70 అడుగుల బెయిలీబ్రిడ్జి నిర్మాణం


## ఆర్మీ త్రిశక్తికార్ప్స్ ఇంజినీర్ల అద్భుతం

## ఉత్తర సిక్కింలో ట్రాఫిక్ పునరుద్ధరించేందుకు సైనిక సాయం

**గ్యాంగ్‌టక్,జూన్ 28:** సరిహద్దు రోడ్ల నిర్మాణ సంస్థ స్థానిక యంత్రాంగం ఉత్తర సిక్కింలో 70 అడుగుల బెయిలీబ్రిడ్జిని కేవలం 72 గంటల్లో నిర్మించి రోడ్డు కనెక్టివిటీని ఏర్పాటుచేసారు. ఉత్తర సిక్కింలోని డిక్చు సక్లాంగ్ రోడ్డుఇటీవలి భారీ వర్షాలకు విపరీతంగా దెబ్బతిన్నది. రాకపోకలు స్తంభించిపోయాయి. ఇటీవలి భారీ వర్షాలు వరదలకు రాష్ట్రంలోని అనేకప్రాంతాల్లో కూడా ఇలాగే నష్టం జరిగింది. దీనిపై స్పందించినత్రిశక్తి కార్ప్స్ ఆర్మీ ఇంజనీర్లు ఈనెల 23వ తేదీ నిర్మాణ పనులుప్రారంభించారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్‌తోపాటు స్థానిక యంత్రాంగం కూడా ఈ నిర్మాణంలో భాగస్వాములు కావడంతోయుద్ధప్రాతిపదికన బెయిలీబ్రిడ్జిని నిర్మించి రాకపోకలు పునరుద్ధరించాయి. డిక్చుసక్లాంగ్ రోడ్డులోని డెట్‌ఖోలా వద్దఈ నిర్మాణంచేసారు. డిక్చునుంచి సకలాంగ్ మీదుగా ఛుంగ్‌తాంగ్‌వరకూ వెళ్లేందుకు ఈబ్రిడ్జి ఇపుడు ఉపయోగంలోకి వచ్చింది. తీస్తానది సమీపంలోని మంగాన్‌వద్ద 12 మంది యాత్రీకులు ఈనెల 16వ తేదీ చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఇలాంటిపరిస్థితుల్లోనే ఇలాంటి వంతెనలు ఉపయోకరంగా మారతాయని ఆర్మీ పిఆర్ఒ వెల్లడించారు. ఈ వంతెన ద్వారా తక్షణ వైద్య సాయం కూడా అందుతుందని, మంగాన్ జిల్లాలో మరిన్ని సేవలు మెరుగవుతాయని డిఫెన్స్ పిఆర్ఒ వెల్లడించారు. సిక్కిం అటవీ, పర్యావరణశాఖల మంత్రి పింటోస్ నాంగ్యాల్ లేప్చా ఈనెల 27వ తేదీ వంతెన ప్రాంతాన్ని పరిశీలించి భారత సైన్యం కృషిని ప్రశంసించారు. కుంభవృష్టిగా కురుస్తున్న సిక్కింలో వర్షాలకు అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. డిక్చు, సంక్లాంగ్, తూంగ్, మంగన్ సంక్లాంగ్, సింగ్‌థమ్, రాంగ్రాంగ్, తూంగ్‌ప్రాంతాల్లో రోడ్లపైకి కొండచరియలు విరిగిపడ్డాయి. మరికొన్ని చోట్ల రోడ్లపైనే గుంతలుపడి ట్రాఫిక్ నిలిచిపోయింది. త్రిశక్తికార్ప్స్ 150 అడుగల వంతెనను అంతకుముందు 23వ తేదీ నిర్మించింది. ఉత్తర సిక్కింలోని గ్రామాలను కలిపేవిధంగా ఈ వంతెన నిర్మించింది.

ఇపుడు తాజాగా 72 మీటర్లవంతెనను రికార్డుకాలంలో నిర్మించింది.

# మాల్దీవులు అధ్యక్షుడిపై చేతబడి!



**మాలె; జూన్ 28:** మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుపై చేతబడి (బ్లాక్ మ్యాజిక్) చేశారన్న ఆరోపణలతో ఇద్దరు మంత్రులను పోలీసులు అరెస్టు చేసినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. పర్యావరణ శాఖలో సహాయమంత్రిగా విధులు నిర్వహిస్తున్న షమ్నాజ్ సలీం, ఈమె మాజీ భర్త అయిన అధ్యక్షుడి కార్యాలయం మంత్రి ఆదం రమీజ్‌లతో పాటు మరో ఇద్దరిని ఈ ఆరోపణ కింద అరెస్టు చేసినట్లుగా పోలీసులు వెల్లడించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే, పోలీసులు ఈ అరెస్టులపై బహిరంగంగా పెదవి విప్పడం లేదు. ‘షమ్నాజ్ పాటు ఇద్దరిని అరెస్టు చేయగా, ఈ ముగ్గురికీ ఏడు రోజుల కస్టడీ రిమాండ్ విధించారు. పర్యావరణ శాఖ మంత్రి పదవి నుంచి తొలగించారు. అలాగే రమీజ్‌ను మంత్రి పదవి నుంచి తప్పించారు’ అని ఓ న్యూస్ పోర్టల్ వివరించింది. గతంలో ముయిజ్జు మాలె సిటీ మేయర్‌గా విధులు నిర్వహించినపుడు సైతం షమ్నాజ్, రమీజ్ కౌన్సిలర్లుగా ఆయనతో కలిసి పని చేశారు. తాజా పరిణామాలపై మాల్దీవులు ప్రభుత్వం కానీ అధ్యక్షుడి కార్యాలయం కానీ అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు.

# పింఛన్లను ఇంటింటికీ అందించాలి : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, జూన్ 28, ప్రభాతవార్త



పించన్లను ఇంటింటికీ ఒకటో తేదీన అందించాలని పంచాయతీ కార్యదర్శులు, సచి వాలయ ఉద్యోగులకు రాజవొమ్మంగి ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు ఆదే శించారు. శుక్రవారం రాజ వొమ్మంగి మండల పరిషత్ కార్యాల యంలో పించన్ల పంపిణీపై సమా వేశాన్ని నిర్వహించారు. ఈసం దర్భంగా ఎంపి డిఓ మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామా ల్లో కలిపి 6,522 మంది పించను లబ్ధిదారు లకు రూ.4కోట్ల 42 లక్షల 2,500ల నగదుని అందించాల్సి ఉందన్నారు. 16 సచివాలయాల్లో ఉన్న 120 మంది ఉద్యోగులు పించన్ల పంపిణీలో విధులను నిర్వహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు, వెలుగు ఏపియం ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శులు ఎ.మల్లేశ్వరరావు, యు.శ్రీనివాస సుబ్రమణ్యం, వంశీకృష్ణారెడ్డి, నాగూర్‌వల్లీ, సూరిబాబు, కృష్ణమూర్తి, కిషోర్, పావని, రాంబాబు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.






# తెలుగు కామెంటరీతో ఆంధ్రా ప్రీమియమర్ లీగ్ ప్రత్యక ప్రసారం

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

ఆంధ్రా ప్రీమియర్ లీగ్‌కు అదికారిక డిజిటల్ భాగస్వామి ఆయిన ఫ్యాన్ కోడ్, ఇంగ్లీష్ కామెంటరీతో పాటు అన్ని మ్యాచ్ లను తెలుగు కామెంటరీతో పాటు అన్ని మ్యాచ్‌లను తెలుగు కామెంటరీతో ప్రసారం చేయనుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఈమేరకు ఏపీఎల్ వివరాలుపై ఆయన మాట్లాడుతూ ఈ లీగ్‌కు తెలుగు వ్యాఖ్యాతలుగా ఐపీఎల్ మాజీ స్టార్లు ఆంధ్రా ఆటగాళ్లు టి సుమన్ కళ్యాణ్ కృష్ణ వ్యవహరించనున్నారన్నారు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ యొక్క రాబోయే సీజన్ జూన్ 30న ప్రారంభమవుతుంది జూలై 13వరకు కొనసాగుతుం దన్నారు. రాయలసీమ కింగ్స్ కోస్టల్ రైడర్స్ కెవి ఆర్ ఉత్తరాంధ్ర లయన్స్ మార్లిన్ గోదావరి టైటాన్స్ బెజవాడ టైగర్స్ వైజాగ్ వారియర్స్‌గా ఆరు జట్లు పాల్గొంటు న్నాయన్నారు. డే గేమ్స్ మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమవుతాయని ఈవెనింగ్ గేమ్స్ ఆటలు సాయంత్రం ప్రారంభమవుతాయన్నారు. క్రికెట్ అభిమానులు ఫంకాడే ఫ్యాన్‌కోడ్ మొబైల్ యాప్ ఆంద్రాయిడ్ టీవీలో అందుబాటులో ఉన్నటీవి యాప్ అమెజాన్ ఫైర్ టివిస్టిక్, జియో ఎస్టీబీ శాంసంగ్ టివి, ఎయిర్టెల్ ఎక్స్మీమ్ టాటా ప్లేబింగ్ ఆమెజాన్ ప్రైమ్ వీడియో ఛానెల్ ఓటిటిప్లే, జియో ప్లాట్ ఫారమ్‌లు వాచ్ ఓ,డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. పాన్‌కోడ్. కామ్‌లోలలో చూడవచ్చునని చెప్పారు.స్థానిక ఆటగాళ్లు తమ ప్రతిభను జాతీయ స్థాయిలో ప్రదరి ్శంచడడానికివేదికగా కూడా ఇది ఉపయోగపడుతుందన్నారు. అన్ని గేమ్‌లు ఫ్యాన్‌కోడ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయబడతాయి. పూర్తి సీజన్ పాస్ రూ. 89కి అందుబాటులో ఉంటుం దన్నారు. కొత్త వినియో గదారులు రూ. 25తో ఒక్కగేమ్‌ను చూడవచ్చు క్రికెట్ అభిమానులు తెలిపారు.


















# అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్డు పనులు

## నాలుగు గ్రామాల ప్రజలకు అవస్థలు

ఆనందపురం, జూన్ 28, ప్రభాతవార్త



గత ప్రభుత్వం హాయాంలో అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో నాలుగు గ్రామాల ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. పనులు ప్రారంభించి ఏడాది కావుస్తున్నా పూర్తి కాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. భీమిలి నర్సీపటనం రోడ్డు నుంచి ఆబోతువానిపాలెం మీదుగా అయ్యావారి కణమాం వరకు 1.40కిలోమీటర్ల పొడువునా తారు రోడ్డు బ్రిడ్జి కల్వర్టులు నిర్మించాలని నిర్ణయంచారు. ఈమేరకు ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్షర్ ఇన్‌వెస్ట్ మెంట్ బ్యాంక్ ఆర్ధిక సాయం కింద రూ. 151.20లక్షలు నిధులను విడుదల చేశారు. గత మార్చిలోనే పనులు ప్రారంభించి ఈ ఏడాది లోపు పూర్తి చేయాలని నిర్దేశించారు. కాగా అబోతువానిపాలెం వద్ద ఉన్న పెద్ద గడ్డపై బ్రిడ్జి మరో మూడు చోట్ల కల్వర్టులు నిర్మించాలని నిర్ణయించి రోడ్డుతో పాటు ఆ పనులు ప్రారంభించారు. ఇదిలా ఉండగా రోడ్డు నిర్మాణ దశలో కాంట్రాక్టర్ రోడ్డు పనుల కోసం గ్రావెల్ను అక్రమంగా వాడు కున్నారని స్దానికలు ఫిర్యాదు చేయడంతో అధికారులు కేసు నమోదు చేశారు. దీంతో కాంట్రాక్ట్ర్ పనులు నిలిపివేసి వెళ్లిపోయారు. దానివల్ల ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి ఎప్పటిలాగే ఆబోతువానిపాలెం ఎర్ర కణ మాం అయ్యావారి కణమాం గొల్లల కణమాం గెడ్డలలో నుంచే ప్రయాణించివలసిన పరిస్దితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆయాగ్రామల ప్రజలు కోరుతున్నారు.

# ఇంటివద్దే పింఛన్లు పంపిణీకి ఏర్పాట్లు

ఆనందపురం, జూన్ 28, ప్రభాతవార్త



మండలంలోని 8821మది పింఛన్ దారులకు జూలై 1న రూ. 5.97కోట్లు పంపిణీ ప్రారంబించాలని మొదటి రోజే 95శాతం మందికి పించను పంపిణీ చేయాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామని శుక్రవారం ఈమేరకు పించన్లు మ్యాపింగ్ పూర్తి చేసామన్నారు. 29న బ్యాంకుల నుంచిసొమ్ముడ్రా చేసుకొని జాగ్రత్తపరచాలని సిబ్బందిని ఆదేశించామని చెప్పారు.ఒక్కో సచివాలయం ఉద్యోగికి 50ఇల్లు కంటే ఎక్కువ ఉండకుండా చర్యలు తీసుకున్నామన్నారు. మండలంలోని 18 సచివాలయాలు పరిధిలో 164మంది సిబ్బంది ఉన్నారని ఇంకా185మంది వరకు పింఛన్లు పంపిణీకి రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ తదితర శాఖల అధికారులను నియమించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బయోమెట్రిక్ విధానంలోనే ఫించనల్లుపంపిణీ చేయాలని సూచించారు తెలుసుకోవడానికి మండల కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఎంపీడీవో అప్పలనాయుడు ఈ సందర్భంగా వెల్లడించారు.

# ఐదేళ్లు లోపు పిల్లలను బడిలో చేర్పించాలి

ఆనందపురం, జూన్ 28, ప్రభాతవార్త



బడి ఈడుగల ఐదేళ్లు లోపు ఉన్న పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించాలని ఎంఈఓ కె గంగరాజు కోరారు. ఆనందపురంలో శుక్రవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో పూర్తి సౌకర్యాలు కల్పించిందని తల్లి దండ్రులు తమ పిల్లలను పాఠశాల్లో చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలలో సంసిద్ధంగా ఉన్న పిల్లలను ఆయా అంగన్వాడీ కార్యకర్తలు ఉపాధ్యాయులు కలిసి పాఠశాలలో చేర్పించి విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ చేసి మానవహారం నిర్వహించి ఆందరిని చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అంజినీకుమారి, సి ఆర్‌పిలు ఎస్ శివాజీ బి గౌరి, శంకర్, జి శివాజీ, బి దుర్గ పి వెంకట్రావు సహిత ఉపాధ్యాయుడు కె శ్రీనివాసరావు ఉపాధ్యాయులు సుబ్బలక్ష్మీ, ఉదయవాణి, ప్రవీణ్‌కుమార్ వరలక్ష్మీ పాల్గొన్నారు.

# కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల మెగా జాబ్ డ్రైవ్


విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త




ఉత్తరాంధ్ర జిల్లాలోని యువతకు ఉద్యోగవకాశాల కల్పన కోసం విశాఖ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిలా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ,నోడల్ జవహర్ నాలెడ్జ్‌సెంటర్ జాబ్ మేళా నిర్వహించారు. జూన్ 28, 29 తేదీల్లో జరిగిన ఈకార్యక్రమం డా. విఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశాఖ లో శుక్రవారం ఉదయకం 10గంటలకు ప్రారంభమైంది. విశాఖలోని టెక్ మహీంద్రా రేసపువానిపాలెం బ్రాంచ్‌లో బిపిఓ పాత్రలకు అభ్యర్థులను నియమించడం జాబ్ మేళా యొక్క ప్రాధమిక లక్ష్యం అర్హతగల అభ్యర్థులు బలమైన ఆంగ్ల కమ్యూనికేషన్ నైపుణ్యాలు కలిగిన డిగ్రీ హోల్డర్లను ఎంపిక చేసి వారికి టెక్ మహీంద్రలో పని చేసే అవకాశం ఉంటుందని విజయవంతమైన అభ్యర్థులు వారి పనితీరు ఆధారంగా సంవత్సరానికి 1.67లక్షల నుంచి రూ. 2.50లక్షల వరకు అందుకుంటారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అ అపురూప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టెక్ మహీంద్రా నుంచి హెచ్ఆర్ ప్రతినిధి గీతాంజలి పాటిల్ ప్యాకేజీ అవసరమైన నైపుణ్యాల గురించి వివరణాత్మక సమాచారిన్ని అందించారు. కాలేజీయేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ డా. పలోఆ భాస్కర కూడా బాధ్యతలు స్వీకరించినపటి నుంచి ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించినందకు తహశీల్దార్ చేత ప్రశంసించారు.

# 1800 మంది గీతం విద్యార్థులకు ఉద్యోగాలు

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా ఇంజనీరింగ్ సైన్స్ మేనేజెమెంట్ ఫార్మశీ , అర్కిటెక్చర్ సామాజిక శాస్త్ర కోర్సులను పూర్తి చేసిన 1800మంది విద్యార్థులకు భారీ వేతనాలతో ప్రముఖ కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో ఎంపిక అయ్యారు. పలువురు విద్యార్థులకు రెండు మూడు కంపెనీలలో ఉదో ్యగాలు లభించడం విశేషం ప్రముఖ ఐటి కంపెనీలు టాటా కన్సల్టెన్సి సర్వీసెస్ (టిసిఎస్) క్యాప్ జెమిని కాగ్నిజెంట్ ఓరాకిల్ బోష్, యాక్సెంచూర్, స్టేట్ స్ట్రీట్, ఐబిఎమ్ టాటా ఎలాక్సి హుండాయ్ కంపెనీలు ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు నిర్వహించగా డెలాయిట్, ప్రెస్ వాటర్ కుపార్, ఫ్రెడరల్‌బ్యాంక్ గోద్రేజ్ బెర్కాడియా, విప్రో, గ్రాసిమ్ పెయింట్స్ కోల్గేట్ పామోలివ్ తదితర కంపెనీలలు మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు నిర్వహించాయి. సైన్స్ మరియు ఫార మ్శీ విద్యార్థులను అరిబిందో ఫార్మా హెటిరో డ్రగ్స్‌స్వస్తిక్ ఫార్మా ఎమ్ఎస్ఎస్ లేబోరేటరీస్, ఓజి హెల్త్ కేర్, ఆర్గెన్ లైఫ్ సైన్సెన్‌మైక్రాన్ వంటి సంస్థలు ఎంపిక చేసుకున్నాయి. గీతం అర్కిటెక్చర్ విద్యార్థులకు స్కైడ్ డిజైన్స్ సెరైన్స్ క్రిడా ఆర్కిటెక్ది, డిజైన్ గ్రూప్ ప్రాంగణ నియామకాలు నిర్వహించాయి ఎంపికైన గీతం విద్యార్థులకు ఏడాదికి రూ. 4.25లక్షల వార్షిక వేతనం నుంచి రూ. 16.22 లక్షల వార్షిక వేతనం వరకు లభించనున్నది ప్రముఖ అంతర్జాతీయ సంస్థలో ఉద్యోగాలు సాధించడానికి గీతం జిసిజిసి ద్వారా ఇచ్చిన శిక్షణ, వ్యక్తిత్వ వికాస తరగతులు సాంకేతిక సదస్సులు నమూనా ఇంటర్వ్యూలు హ్యాక్‌థాన్ పోటీలు ఉపయోగపడ్డాయని, పరిశ్రమల అవసరాలను గుర్తించి విద్యార్థులకు శిక్షణ ఇవ్వటం ద్వారా మెరుగైన ఫలితాలను సాధిస్తున్నామని జిసిజిసి అధికారులు తెలిపారు.

# ఘనంగా రాజావిక్రమ్ దేవ్ వర్మ జయంతి వేడుకలు

జగదాంబ, జూన్ 28, ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వకళాపరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాజా విక్రమ్ దేవ్‌వర్మ విగ్రహం వద్ద రాజావారి 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలొన్న వారి మనవరాలు జైపూర్ రాజమాత మయంక్ కుమారి దేవ్ మాట్లాడుతూ రాజా విక్రమ్ దేవ్ వర్మ చేసిన మహోపకారాలను తెలియ చేసారు. విశాఖలో ఆంధ్రా యూనివర్శిటిని ఏర్పాటు చేయడంలోను, ఒడిస్సా ఉత్కల్ యూనివర్సిటీ ఏర్పాటులో వందల ఎకరాల భూమిని విరాళంగా అందచేసార న్నారు. స్థానిక దండుబజారు ఎంవిడియం పాఠశాలలో రాజావారి పేరుమీద విద్యార్థులకు పుస్తకాలు, జామెట్రీ బాక్సులు అందచేస్తున ్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో జైపూర్ యువరాణి లతికాదేవ్,రాజవంశీకులు వివేక్, లతికా డియో, చిట్లూరి గిరిధర్,రవిప్రకాష్ బెయిడ్, ఎ.వెంకట రామన్, సురేంద్రబెహరా అభిమానులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో తెలుగువారికి గుర్తింపు తెచ్చిన మహానేత పీవీ దాడి

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త



దివంగత నేత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా విశాఖలోని సర్క్యూట్ హౌస్ దగ్గరి పీవీ విగ్రహానికి పూలమాలల వేసి నివాళులు అర్పించిన తెలుగు దేశం పార్ట సీనియర్ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ డా.దాడి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచంలో ఆంధ్ర రాష్ట్రానికి తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన మహోన్నతమైన వ్యక్తి పీవీ నరసింహారావుని అలాంటి వ్యక్తి మన దేశ ప్రధానిగా పనిచేయటం ప్రపంచ స్దాయిలో ఖ్యాతిని అర్జించటం మనందరికీ గర్వకారణం అన్నారు. పీవీ ప్రధానిగా ఉన్న రోజుల్లో ఆర్ధికవేత్త అయినటువంటి ఆర్ధిక సంస్కరణలు మన భారతదేశాన్ని అభివృద్ధి పధంలో నడిపేందుకు కీలకపాత్ర పోషించిన పీవీకి మన దేశ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు. ప్రతీ తెలుగువాడ గుర్తుంచుకోవలిసిన వ్యక్తులు ఇద్దరు ఉన్నారని వారిలో మొదటి వ్యక్తి దివంగత నేత నందరమూరి తారకరామారావు ని అలాంటి మహానేతకు నివాళులు అర్పిం చడం మన అదృష్టం అని సత్యనారాయణ తెలిపారు. లంకా శ్రీనివాసు దాడి లక్ష్మణ్ కుమార్ అధికసంఖ్యలో పీవీ అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ చేస్తామనడం సరికాదు

## -మాల మహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మంచా నాగమల్లీశ్వరి

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

ఎస్సీ వర్గాలకు చెందిన ఓట్లతో అధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు రెండు కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఎస్సీ వర్గీకరణ చేస్తా మని ప్రకటించడం సరికాదని మాల మహానాడు రాష్ట్ర మహిళా అద్యక్షురాలు మంచా నాగమల్లీశ్వరి అన్నారు. నగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకివచ్చినా ఎస్సీలను చిన్నచూపు చూస్తునే ఉంటారని ఆక్రమంలోనే కుప్పంలో ఎస్సీలకి సంబంధించిన విభజనపై ఆయన మాట్లాడటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ఎస్సీలు అన్నదమ్ముల్లా ఉన్నవారి మధ్య చిచ్చు పెట్టడానికి ఆయన వర్గీకరణ అంశాన్ని తెరపైకి తీసకువచ్చారన్నారు. నిజంగా అంబేద్కర్ ఆశాభావాలు రాజ్యాంగాన్నికి విలువనిచ్చే ఏ నాయకుడైనా మేమంతా మద్దతు తెలియజేస్తామన్నారు. కేవలం మా జాతి ఓటర్లంతా సమిష్టిగా వేసిన ఓట్లతో అధికారంలోకి వచ్చిన నాయకుడు నేడు వర్గీకరణ చేస్తామనడం సరికాదున్నారు. ఈ విషయంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా మాలలంతా ఏకమై ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తామన్నారు. అంబేద్కర్‌ఆలోచన విధానానికి ఎవరు అడ్డుపడిన వారిని నామరూపాలు లేకుండా చేసిన చరిత్ర చాలానే ఉందన్నారు. ఆయన హయంలో దళితలకు రాజ్యాంగ పదవులతో పాటు రాజకీయాలు ఎందుకు అని పదేపదే మాట్లాడిన విషయాలను ఆమె గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు సభ్యులు పాల్గొన్నారు.

# పదో వార్డులో టీడీపీ, జనసేన, బిజెపి నాయకుల సమావేశం

ఆరిలోవ, జూన్ 28, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డులో తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలు మేరకు వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి ఆధ్వర్యంలో తెదేపా, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శుక్రవారం ఆదర్శనగర్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, జూన్ నెల 3వేలు, జూలై నెల 4వేలు కలిపి మొత్తం 7వేల రూపాయలు ఒకటోవ తేదిన ప్రతి లబిద్ధారులకు అందజేయాలని కూటమి నాయకులకు, సచివాలయం సిబ్బందికి తెలియజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పధకాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, జనసేన అధ్యక్షులు బండి రాజారమేష్, క్లస్టర్ ఇంచార్జు మద్దిల రాజేష్, కుందూరు కొండమ్మ, బుజ్జమ్మ, వేమల వెంకటరావు, బు గత తాతారావు, వెంకటరామారావు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.















ఉండవల్లిలో సిఎం చంద్రబాబు నాయుడు, భువనేశ్వరిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు - విశాఖపట్నం , ప్రభాతవార్త



ఢిల్లీలో ప్రధాని మోదీని శుక్రవారం కలిసిన విశాఖ ఎంపి , గీతం విద్యాసంస్థల చైర్మన్ శ్రీభరత్ - విశాఖపట్నం, ప్రభాతవార్త



సిఎం చంద్రబాబు నాయుడును టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు దంపతులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

# ప్రజా సంక్షేమానికి కృషి చేయాలి

- పల్లా బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్





9లో



విశాఖ ఎంపీ, గీతం యూనివర్సిటీ అధినేత శ్రీభరత్ శుక్రవారం ఏఐసిటీఈ ఆఫీస్ నందు మర్యాదపూర్వకంగా ఏఐసిటిఈ చైర్మన్ ప్రొఫెసర్ టి.జి సీతారాంని కలిసారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## విజయ్ మోహన్ సేవలు అభినందనీయం

- సత్కరించిన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల



9లో

## ఏయు విసి, రిజిస్ట్రార్ రాజీనామా



9లో

## ఆర్డీవో సాబ్.. ఇంకెంతకాలం నిద్ర..!

- నీటి దందాపై ప్రేమ ఏలా?- కొండలను తొలిచేస్తుంటే పట్టదా
- ప్రభుత్వ స్థలాలు కబ్జా అవుతున్నా మౌనమెందుకు
- కలెక్షన్ ఏజెంట్లు రెవెన్యూ అధికారులే..! - కొత్త ప్రభుత్వం దృష్టి పెడితే అంతే



9లో

అక్రమంగా నీటిని తోడి ట్యాంకర్ ద్వారా హేచరీస్‌కి తరలిస్తున్న దృశ్యం



వర్సిటీ ఇంఛార్జి రిజిస్ట్రార్‌గా కామర్స్ మేనేజ్మెంట్ విభాగానికి చెందిన సీనియర్ ఆచార్యులు కిషోర్ బాబు నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జనసేన సీనియర్ నాయకులు రాష్ట్ర బీసీ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోసూరి శ్రీనివాసరావు ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుగౌడ్ యాత ఆయన చాంబర్లో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కాపాడే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు ఆనందం వ్యక్తపరిచారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఏయు ప్రతిష్టను జగన్ దిగజార్చారు..!



9లో

- విసి ప్రసాద్‌రెడ్డి కరుడుగట్టిన వైసిపి వాదిగా ఈ ఐదేళ్లు పనిచేశారు
- వర్సిటీని ఒక రాజకీయ పార్టీ కార్యాలయంగా మార్చేశారు
- ట్విట్టర్ వేదికగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

## ఏయూ వీసీ, రిజిస్ట్రార్ ...

# శిక్ష అనుభవించక తప్పదు

- దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వెల్లడి



విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

ఏయూ వీసీ పివిజి ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ స్టీఫెన్ అనేక తప్పులు చేశారు. ఏయూ వీసీ ఏయూని రాజకీయ కేంద్రంగా మార్చారు. జగన్మోహన్‌రెడ్డి సీఎంగా వున్నంతకాలం ఆయన వైసీపీ భజన చేశారని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం మారకా సీఎం చంద్ర బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను గౌరవించడానికే చేతులు రావడం లేదన్నారు. ఈ విషయంలో విసీ, రిజిస్ట్రార్ తప్పులు చేశారన్నారు. అనేక తప్పులకు పాల్పడిన వీసీ, రిజిస్ట్రార్‌లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి తప్పుకోవాలి అని అన్నారు. లేనిపక్షంలో ఇద్దరూ చేసిన తప్పులకు శిక్ష అనుభవించక తప్పదు అని అన్నారు.

## కలెక్టర్ దినేష్‌కుమార్‌ను కలిసిన పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

పాడేరు, జూన్ 28, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్‌ను పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు కలెక్టరేట్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అల్లూరి జిల్లా కలెక్టర్‌గా మూడవ కలెక్టర్‌గా రావడం శుభపరిణామమని ఎమ్మెల్యే కలెక్టర్‌ను అభినందించారు.



## జోన్-2 జలగలు..!

- టౌన్ ప్లానింగ్ సెక్రటరీల హవా - వసూళ్లలో ఆ నలుగురికి అగ్రస్థానం
- టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు ఉన్నట్టా ... లేనట్టే..!



9లో

## సిపిగా శంకబ్రత బాగ్చి

విశాఖ క్రైమ్, జూన్ 28, ప్రభాతవార్త



ఏపీలో కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం శాఖల వారీగా ప్రక్షాళన షురూ చేసింది. ఇప్పటికే పలు శాఖల్లో బదిలీలు చేపట్టగా తాజా ముగ్గురు సీనియర్ ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ శుక్రవారం ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీ నీరబ్ ప్రసాద్ ఉత్తర్వులను జారీ చేసారు. ఇందులో భాగంగా శాంతిభద్రతల అదనపు డీజీ శంకబ్రత బాగ్చిని విశాఖ పోలీస్ కమిషనర్‌గా నియమిం చగా ప్రస్తు తం ఏపీఎస్‌పీ బెటాలియన్ అదనపు డీజీ అతుల్‌సింగ్‌ను ఏసీబీ డీజీగా నియమించాగా ప్రస్తుతం ఏపీఎస్‌పీ బెటాలియన్ అదనపు డీజీ అతుల్‌సింగ్‌ను ఏసీడబీ డీజీగా నియమించారు, సిపిగా ఉన్న రవిశంకర్ అయ్యన్నార్‌ను సీఐడీ అదనపు డీజీగా బదిలీ చేసినట్టు ఉత్త ర్వుల్లో పేర్కొన్నారు. విశాఖ సిపిగా ఇద్దరు ముగ్గురు ఐపీఎస్ అధికారుల పేర్లు వినిపిం చనప్పటికీ వారిని కాదని రాష్ట్రప్రభుత్వం శంకబ్రత బాగ్చిని నియమించడంతో ఆ ఊహాగానాలకు తరబడినట్టు అయింది.



## పాముకాటు గురైన గడ్డంగి కృష్ణారావును పరామర్శించిన వైసీపీ మండల అధ్యక్షులు శ్రీ పాంగి పద్మారావు



ముంచంగిపుట్టు జూన్ 28 (ప్రభాతవార్త) అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం జర్జుల పంచాయితీ కులబీరు గ్రామానికి చెందిన గడ్డంగి కృష్ణారావు (35సం) ఐటీవల నాంది ఫౌండేషన్ సంస్థ పంపిణీ చేసిన మొక్కలు నాటుతున్న సమయంలో ప్రమాదవశాత్తు పాము కాటుకు గురైన కృష్ణారావు ముంచింగిపుట్టు స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (CHC) యందు చికిత్స పొందుతున్నారు స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీ పాంగి పద్మారావు గారు మండల పంచాయితీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీ వెంగళ రమేష్ గారు స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేరుకొని కృష్ణారావుని పరామర్శించి వైద్యుల ద్వారా కృష్ణారావు ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు 23 పంచాయితీల ప్రజలంతా సిజనల్ వ్యాధులకు అప్రమత్తంగా ఉండాలని మరిగించిన నీటిని త్రాగాలని జ్వరం జలుబు చేసిన వెంటనే హాస్పటల్ కి వెళ్లి చికిత్స చేయించుకోవాలని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు.

## డైట్లో ప్రవేశాలకు రెండో విడత కౌన్సెలింగ్



భీమునపట్నం (ప్రభాత వార్త) జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ లో డిప్లొమో కోర్సు ప్రవేశాల కొరకు రెండవ విడత కౌన్సెలింగ్ కొరకు అభ్యర్థులు జూన్ 30వ తేదీ నుండి జూలై 4వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చునని డైట్ భీమునిపట్నం ప్రిన్సిపాల్ ఎం. జ్యోతి కుమారి తెలిపారు. మొదటి విడతలో వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోని వారు, మొదటి విడతలో సీటు రానివారు ఈ అవకాశం వినియోగించుకోవచ్చని ఆమె అన్నారు. రెండవ విడత వెబ్ ఆప్షన్స్ ఎంచుకునే వారికి జూలై 5 నుండి 7వ తేదీ వరకు సీట్ల అలాట్మెంట్ ఉంటుందని, ఎనిమిదవ తేదీన ప్రవేశానికి ప్రొవిజనల్ లెటర్స్ ఇవ్వడం జరుగుతుందని, జూలై 9 నుంచి 13వ తేదీ వరకు డైట్ కళాశాల లో సర్టిఫికెట్ల తనిఖీ తో పాటు ప్రవేశం కల్పించడం జరుగుతుందని అన్నారు. డైట్ సెట్ కు హాజరైన అభ్యర్థులందరూ ఈ విషయాలను గమనించి ప్రవేశాలు పొందాలని ఆమె విలేకరుల సమావేశంలో తెలిపారు.

## భీమునిపట్నం పోస్టుమాస్టర్గా బాధ్యతలు స్వీకరించిన బోని చంద్రశేఖర్



భీమునిపట్నం (ప్రభాత వార్త) భీమునిపట్నం పోస్టుమాస్టర్ గా బోని చంద్రశేఖర్ ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు 4 సంవత్సరాలుగా చిట్టివలస సబ్ పోస్ట్ మాస్టర్ గా చేసి విశాఖ డివిజన్ లో ప్రథమ స్థానంలో ఉండడంతోనూ,కష్టపడ్డతో మమేకమై విశిష్ట సేవలను అందించారు. భీమునిపట్నం సిబ్బంది ఇతనికి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు.

## మహిళల రక్షణ కమిటీలు ఏర్పాటు చేయండి:

### సబ్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి



పాడేరు, జూన్28, ప్రభాతవార్త: మహిళలు పనిచేసే ప్రదేశాలలో ఎటువంటి లైంగిక వేధింపులకు గురికాకుండా అరికట్టే దిశగా మహిళల రక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి అన్నారు. ఐటిడి ఏ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ అధికారులతో సమావేశ మయ్యారు. పది మంది ఉద్యోగులు ఉన్న ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ముగ్గురు సభ్యులతో కూడిన అంతర్గత కమిటీలు ఏర్పాటు చేసి నివేదికలు సమర్పించాలన్నారు. అన్ని మండల కార్యాలయాలలోను కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 మరియు 15 హెచ్ ప్రకారం గౌరవంగా జీవించే హక్కు, ఏదైనా వృత్తిని అభ్యసించే హక్కు మరియు లైంగిక వేదింపులు గురికాకుండా సురక్షితమై వాతావరణం కలిగి ఉండే హక్కులను పొంది ఉన్నారన్నారు. మహిళలు స్వేచ్ఛగా భద్రత కలిగి ఏదైనా వృత్తి, వ్యాపారం నిర్వహించడానికి అవసరమైన వాతావరణ కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడి ఏస్ పథక సంచాలకులు సూర్యలక్ష్మి, వివిద శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ ఇంచార్జి డా.గంగులయ్య:



పాడేరు,జూన్28,ప్రభాతవార్త: అల్లూరి సీతారామరాజు జిల్లాకు నూతనంగా నియమితులైన జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ నుజనసేన పార్టీ ఇంచార్జి డా. వంపూరుగంగులయ్య. మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ కప్పి ఘనంగాసత్కరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు నూతనంగా నియమితులైన సందర్భంగా అభినందనలు తెలిపిన జనసేన పార్టీ పాడేరు అసెంబీ, అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు. గంగులయ్య. మరియు జనసేన నాయకులు పలు అంశాలపై గంగులయ్య కలెక్టర్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు. గంగులయ్య, పాడేరు మండల అధ్యక్షులు నందోలి.మురళీకృష్ణ, గౌరవ అధ్యక్షులు టీ.వి రమణ, కార్యనిర్వహణ సభ్యులు.తాంగుల.రమేష్, కాకినాడ రూరల్ ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్,పాడేరు మండల నాయకులు ముదిలి.సుబ్బారావు కుంచే.ప్రసాద్, సుర్ల.సుమన్, పట్టణ అధ్యక్షులు.మజ్జి.నగేష్, భద్ర, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లవలస పరిసర ప్రాంతాలకు నేడు విద్యుత్ అంతరాయం

భీమునిపట్నం (ప్రభాత వార్త) శని వారం 33/11కేవి తాళ్లవలస సబ్ స్టేషన్ 11కేవీ తాళ్లవలస టౌన్పై మెంటెనెన్స్ వర్క్, చెట్లు కొమ్మలు తొలగింపులో భాగంగా విద్యుత్కు అంతరాయముంటుందని ఆపరేషన్ జోన్ 3 ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని చెప్పారు. గొల్లల తాళ్లవలస, కొంగరాణి కల్లాలు, ఎతపేట తిరుమల రోడ్, చిన్నిపేట, ఎన్ఆర్ డబుల్ రోడ్, వాలందపేట ఏరియా గల ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయముంటుందని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పింఛన్లపై అధికారులు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమీక్ష



భీమునపట్నం (ప్రభాత వార్త) భీమిలి నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు లిశ్రీ గంటా శ్రీనివాసరావు లి శుక్రవారం భీమిలి కార్యాలయంలో పింఛన్లపై అధికారులు మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేయబోయే పెన్షన్ విధానాలపై ప్రభుత్వ విడుదల చేసిన గైడ్లైన్స్ పై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ విజయ్ బాబు , ఆర్డీవో భాస్కర్ రెడ్డి , భీమిలి ఆనందపురం మరియు పద్మనాభం మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, భీమిలి, మధురవాడ మరియు సింహాచలం జోనల్ కమిషనర్ లు, సచివాలయముల సిబ్బంది మరియు నియోజవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎండియు వాహనాల ద్వారానే ఉచిత బియ్యం పంపిణీ

### గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి కృతజ్ఞతలు :జీకేవీది ఎండియుల



గూడెంకొత్తవీధి జూన్ 28 ప్రభాతవార్త : వచ్చే జూలై నెల నుండి యధావిధిగా ఎండియులచే ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటించడం అభినందనీయమని జీకేవీది మండల ఎండియు సంఘ జిల్లా మండల నాయకులు అన్నారు.శుక్రవారం గిరిజన సంక్షేమ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు.సానుకూలంగా స్పందించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారన్నారు. తమ ఎండియుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు, పౌరసరపరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా నాయకులు కంకిపాటి నారాయణ, ఎండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల్లో అప్రమత్తం

### రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత



పాడేరు,జూన్28,ప్రభాతవార్త: ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోదావరి ముంపు గ్రామాల్లో ముందస్తు నివారణ పర్యలు చేపట్టి అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హెూం విపత్తుల నిర్వహణ మంత్రి వంగల పూడి అనిత ఆదేశించారు.ఆమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో వరద నివారణ చర్యలపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లంక గ్రామాలు గోదావరి పరివాహక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ప్రజలు వాగులు, గెడ్డలు, కాలువలు దాటకుండా అప్రమత్తం వేయాలని సూచించారు. జిల్లాలోని దేవీపట్నం మండలంలో వరద నివారణ చర్యలపై జిల్లా కలెక్టర్ను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదవుతోందన్నారు. పాడేరు విజన్ పరిధిలోని జి.కె. వీధి మండలంలో ఎక్కువగా వర్షపాతం నమోదయ్యిందన్నారు. వరద ముంపు గ్రామాల్లో రెవెన్యూ అధికారులను, జిల్లా అధికారులను అప్రమత్తం చేసామన్నారు. వాహనాలు రవాణాను నియంత్రిస్తామని విప్పారు. గ్రామ రెవెన్యూ అధికారులను కాన్ని పరిసర ప్రాంతాలలో నియమించడం జరగిందన్నారు. అదే విధంగా ముంపు గ్రామాల ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి విపత్తులు చేపడుతున్నామన్నారు. జరగకుండా ముందస్తు నివారణ చర్యలు వరద ప్రభావంపై అధికారులతో జిల్లాలోని వరద ప్రాభావిత ప్రాంతాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. గత రెండు సంవత్సరాలో చేపట్టి సహాయ పునరావాస సహయక చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రహదారులు భవనాలు, గ్రామీణ నీటి సరఫరా విభాగం, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, అగ్ని మాపక విభాగాల ఆధ్వర్యంలో గతంలో చేపట్టిన సహాయక చర్యలను అధికారులు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ శిధిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను గుర్తించి ముందుగానే సురక్షితమై భవనాలకు విద్యార్థులను తరలించాలని సూచించారు. గర్భవతును ప్రసవ సమయాలను గుర్తించి ఆసుపత్రులకు తరలించి తగిన వైద్య అందించాలని చెప్పారు. మట్టి ఇళ్లు, తాటాకుల నివాసాలలో జీవిస్తున్న వారిని ఆప్రమత్తం వేయాలన్నారు. వరద తీవ్రతను గుర్తించి సురక్షిత భవనాలకు తరలింది పునరావాస, సహాయ కార్యక్రమాలు వేపట్టాలన్నారు. తాహశీల్దారులను, రెవెన్యూ సిబ్బందిని. వ్యవసాయాధికారులను, ఉద్యాన వన అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఏ విధమైన సంఘటన జరిగినా వెంటనే కలక్టరేట్ కు సమాచారం అందించాలని చెప్పారు. వంతూరు మండలం అన్నవరం వంతెన, సోమలేరు వంతెన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకా ఎందుకు పనులు చేపట్టలేదని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ భావనా పశిస్ట్ డి. ఆర్. ఓ బి. పద్మావతి, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, రహదారులు భవనాల శాఖ ఇ ఇ సుందర బాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ లు డి.వి.ఆర్. ఎం. రాజు, కె.వేణు గోపాల్, గ్రామీణ నీటి సరఫరా విభాగం లీలా కృష్ణ, సి.పి. ఓ ఎస్. ఎస్. ఆర్. కె. పట్నాయక్, గిరిజన సంక్షేమ శా ఉపసంచాలకులు ఐ. కొండలరావు, డి. ఇ.ఓ బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి నాణ్యమైన పరిష్కారం చూపండి

### జిల్లా కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్



పాడేరు, జూన్28, ప్రభాతవార్త: పాడేరు ఐ టి డి ఎ కార్యాలయం సమావేశ మందిరం లో శుక్రవారం నిర్వహించిన' మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ' లో జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట, ఐటిడి ఏ పిఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి, డి. ఆర్. ఓ బి. పద్మావతితో కలిసి 122 వినతులును స్వీకరించారు. ఫిర్యాదులు కొన్ని హుకుంపేట మండలం బాకూరుకు చెందిన కొర్లాబు వేణు ప్రశాంత్ తనకు ఆంధ్రా యూనివర్సిటీలో సి. ఎస్. ఇ. సీటు వచ్చిందన రూ.2 లక్షలు చెల్లించాలని చదువుకు ఆర్థిక సహాయం అందించాలని వినతిపత్రం సమర్పించారు. పాడేరు మండలం తుంపాడ గ్రామానికి చెందిన కూడ శివ కేశవ, హుకుంపేట మండలం మర్రిపుట్టు గ్రామానికి చెందిన ముంచు రాజబాబు జల్ జీవన్ మిషన్ పనులు పూర్తి తాగునీటి సదుపాయాలు కల్పించాలని దరఖాస్తులను అందజేసారు. పెదబయలు మండలం గిన్నెల కోట ఎంపిటిసి గడుతూరు నిర్మల గిన్నెల కోట పంచాయతీలోని తమలం, కొర్జంగి, కంచురాయి గ్రామాలకు బిటి రోడ్లు నిర్మించాలని కోరారు. పాడేరు మండలం కుజ్జలి గ్రామ సర్పంచ్ కుజ్జలి గ్రామంలో ఉన్న ఎయిడెడ్ పాఠశాల మూత పడిందని గ్రామంలో ఉన్న విద్యార్థులు రాములుపుట్టు, గెడ్డం పుట్టు గ్రామాలకు వెళ్లి చదువుకుంటున్నారని కుజ్జలి గ్రామంలో ప్రాధమిక పాఠశాల ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీకోసంలో స్వీకరించిన ఫిర్యాదులను పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మీకోసం పోర్టల్ నిర్వహణపై అధికారులకు శిక్షణ అందిస్తామన్నారు. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఫిర్యాదులకు కచ్చితమైన ఎండార్సుమెంటు వేయాలని సూచించారు. వాటిని ఉందన్నారు.

**అధికారులు అప్రమత్తం**

వరదలకు వంతెనలు, కల్వర్టులు దెబ్బతినకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో వాగులు గెడ్డలు దాటకుండా ప్రజలను చైతన్యవంతం చేయాలని చెప్పారు. గెడ్డలు, రహదారులు నిర్వహణ పనులకు అవసరమైన మంజూరు ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. తాహశీల్దారులు, ఎంపిడి ఓలు, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనులు జరిగినా కలెక్టరేటు సమాచారం అందించాలని పేర్కొన్నారు. వెంటనేఐటిడి ఏ కార్యాలయం సందర్శన జిల్లా కలెక్టర్ ముందుగా ఐటిడి ఏ కార్యాలయాన్ని సందర్శించారు. ఐటిడిఏ పి.ఓ. వి. అభిషేక్ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకర్, ఎం. వేంకటేశ్వరరావు కలెక్టర్కు పుష్పగుచ్ఛాలు అందిజేసి స్వాగతం పలికారు. ఐటిడి ఏ లో సాధారణ పరిపాలనా విభాగం, సహాయ ప్రాజెక్టు అధికారుల చాంబర్లు, ప్రాజెక్టు అధికారి చాంబర్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డి.వి. ఆర్. ఎం. రాజు, కె. వేణుగోపాల్, ఎస్ డిసి వి. వి. ఎస్ .శర్మ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్ .సంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ లీలా కృష్ణ, డి. ఆర్. డి. ఏ. పి.డి. మురళి పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ పై కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులతో సమీక్ష


### 7775 మంది పెన్షన్ లబ్ధిదారులకు 5.41 కోట్ల ఎన్టీఆర్ భరోసా నిధులు విడుదల భద్రతా చర్యలతో పెన్షన్ పంపిణీ :ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎస్ఐ అప్పలసూరి



గూడెంకొత్తవీధి జూన్ 28 ప్రభాతవార్త : పెన్షన్ లబ్ధిదారులకు 1 తారీఖున సచివాలయ ఉద్యోగులు భద్రతా చర్యలతో పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు.శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి, ఈవోపీఆర్డి పాపారావు సమక్షంలో కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. జీకేవీది మండల పరిధిలో 7775 మంది పెన్షన్ లబ్ధిదారులకు 5.41 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా నిధులు మంజూరయ్యాయని పెన్షన్ లబ్ధిదారులకు సచివాలయ ఉద్యోగులతో మాత్రమే ఇంటి వద్దకే పెన్షన్ అందించాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు ఆయనన్నారు. సచివాలయ ఉద్యోగులు 1 తారీఖున ఉదయం ఆరు గంటల నుండే భద్రత చర్యల నడుమ పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టాలని పంచాయితీ కార్యదర్శులకు సచివాలయ ఉద్యోగులకు తెలిపారు

## బిఏఎస్ విధానం పునరుద్ధరించండి సారూ..

### విద్యాశాఖ మంత్రి లోకేష్ కు వినతి పత్రం అందించిన కరస్పాండెంట్ హెరీ ఫిలిప్స్, ప్రిన్సిపాల్ భాగ్య మేరీ



గూడెంకొత్తవీధి జూన్ 28 ప్రభాతవార్త : బెస్ట్ అవైలబుల్ స్కూల్ (బీఏఎస్) విధానం పునరుద్ధరించాలని గూడెంకొత్తవీధి మండలం ఆర్వి నగర్ శాంతి సాధన పాఠశాల కరస్పాండెంట్ హెరీఫిలిప్స్, ప్రిన్సిపాల్ భాగ్య మేరీ కోరారు. విజయవాడలో శుక్రవారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పేద విద్యార్థిని విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించేందుకు ప్రైవేట్ పాఠశాలల్లో బీఏఎస్ విధానాన్ని గత తెదేపా ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ఈ విధానం ద్వారా ఐటీడీఏ పర్యవేక్షణలో పేద బాలబాలికలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యను పొందే వారన్నారు, అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విధానం తీసేయడంతో ఫీజులు చెల్లించుకోలేక అధిక శాతం మంది బాలబాలికలు చదువులకు దూరమయ్యారన్నారు. ఈ విషయాన్ని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

## గిరిజన జాతి సాంస్కృతి,అభివృద్ధిపై క్షేత్రస్థాయి పరిశోధనకు శ్రీకారం

### ఎ.ఎస్.డి.ఎస్ డైరెక్టర్ వి.గాంధీబాబు



వి.ఆర్.పురం, జూన్ 28,ప్రభాతవార్త ప్రధాన మంత్రి ఆది ఆదర్శ గ్రామ యోజన పథకంలో భాగంగా, గిరిజన జాతి సాంస్కృతి, సాంప్రదాయాలు, గిరిజన గ్రామాల అభివృద్ధి పై క్షేత్ర స్థాయి పరిశోధనకు బేస్ లైన్ సర్వేకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రం రేఖపల్లిలోని వ్యవసాయ,సాంఘిక అభివృద్ధి స్వచ్ఛంద (ఎ.ఎస్.డి.ఎస్) కార్యాలయంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఐ.టి.డి. ఎస్ వైజాగ్, ఎ.ఎస్.డి.ఎస్ రేఖపల్లి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో, కార్యాకర్తలకు రెండు రోజులపాటు ఇక్కడ శిక్షణ కల్పిస్తారు. తొలిరోజు ఐ.టి.డి.ఎస్ వైజాగ్ సంస్థ ప్రతినిధి ఆది నారాయణ, మల్లికార్జున్, స్థానిక ఎ.ఎస్.డి.ఎస్ సంస్థ డైరెక్టర్ గాంధీబాబులు కార్యకర్తలకు బేస్ లైన్ సర్వే పై శిక్షణ ఇచ్చారు.శిక్షణ అనంతరం చింతూరు, రంపచోడవరం,కన్నాపురం మూడు ఐ టి డి ఎ ల పరిధిలోని 81 గ్రామాలలో కార్యకర్తలు బేస్ లైన్ సర్వే నిర్వహిస్తారు. సర్వేకు ఎంచుకున్న గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించి సోషల్ మ్యాపింగ్ చేయటం, వెనక బాటుకు గురైన గ్రామాలను అభివృద్ధి చేసి, ఆదర్శ గ్రామములుగా తీర్చిదిద్దటం, ఆదివాసీల సాంస్కృతి, సంప్రదాయాల పై పరిశోధన చేయటం శిక్షణ పొందిన కార్యాకర్తల కర్తవ్యం. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.డి.ఎస్ సంస్థ కో.ఆర్డినేటర్ రవి, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరదల నేపథ్యంలో రానున్న రోజులు అత్యంత కీలకం

### తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్



వి.ఆర్.పురం, జూన్ 28,ప్రభాతవార్త గోదావరి వరదల సమయం ఆసన్నమైందని, రానున్న రోజులన్ని అత్యంత సున్నితమైన, కీలకమైన రోజులు అయినందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మౌలానా ఫాజిల్ సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో, తహసీల్దార్ రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గోదావరి వరదలకు సంబందించి, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యల పై చర్చించారు. గోదావరి వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గాను, పునరావాస కేంద్రాల పై దృష్టి పెట్టాలని, అలాగే గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్, నిత్యవసర సరుకుల పంపిణీ పట్ల అనుసరించాల్సిన విధి,విధానాలను వెల్లడించారు. సమావేశంలో ఆర్ఐ మడకం రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ రవ్వా.రామయ్య, జూనియర్ అసిస్టెంట్ అర్టిపల్లి కన్నారావు, వి.ఆర్. ఒ లు ఎం.దూలయ్య, ఎస్.రమాదేవి, గంగాభవాని, జి.రామిరెడ్డి, వై.దినేష్, వినోద్ కుమార్, ఎం.హైమావతి, టి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసు నమోదు

## 2 స్కూల్ బస్సులు, 3 ఆటోలు సీజ్



మాచర్ల, జూన్ 28,ప్రభాతవార్త నిబంధనలు ఉల్లంఘిన వారిపై కేసు నమోదు చేశారు. 2 స్కూల్ బసఉసలు, 3 ఆటోలను సీజ్ చేశారు. శుక్రవారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కొమ్మాడి తదితర ప్రాంతాలలో స్కూలు మరియు కాలేజీ బస్సుల పై ప్రత్యేక తనిఖీలు నిర్వహిచారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసు నయోదు చేశారు. ఈ నెల 13 నుంచి ఇప్పటి వరకు 36 కేసులు నమోదు చేశారు.ఒక బస్సును సీజ్ చేశారు. 24 ఆటోలపై కేసులు నమోదు చేసి 4 ఆటోలను సీజు చేశారు. ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికార్లు, కే శ్రీనివాస్ రావు మాధవి, రాజా రావు తదితరులు పాల్గున్నారు. ఇంకా ఈ తఖీలను కొనసాగిస్తామని ఉప రవాణా కమిషనర్ తెలిపారు.

## ఘనంగా శ్రీఅభయాంజనేయ స్వామి 26వ వార్షికోత్సవ వేడుకలు



మునగపాక జూన్ 28 ప్రభాతవార్త :మండల కేంద్రమైన మునగపాకలో శ్రీ అభయాంజనేయ స్వామి 26వ వార్షికోత్సవం సందర్భంగా సంత బయల శుక్రవారం ఉదయం ఆరు గంటల నుండి శ్రీ ఆంజనేయస్వామి వారికి పంచామృతాలతో నారికేల జల ములతో అభిషేకములు సింధూరము తమలపాకులతో సహస్రనామార్చిన పూజా కార్యక్రమం నిర్వహించారు.ఆలయ ధర్మకర్త కాండ్రేగుల మణికంఠ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వందలాదిమంది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం 9 గంటల నుండి నిరంతర భజన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి వేదమంత్రాలు స్వామి వారికి అభిషేకాలు తమలపాకులతో పూజ సింధూరంతో పూజలు నిర్వహించారు.శుక్రవారం ఉదయం 7 నుంచి శాంతి హెూమంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం చివరి వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో జరిగింది.స్వామివారిని దర్శించుకోవడానికి వందలాదిమంది భక్తులు త్వరలో వచ్చి పూజల్లో పాల్గొన్నారు.

## పల్లా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో టీడీపీ నాయకులు



(మునగపాక జూన్ 28 ప్రభాతవార్త ) తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా పదవి బాధ్యతలు చేపట్టారు. పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ,అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు,రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులుతో పాటు తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు పెంటకోట విజయ్ పలువురునాయకులు పాల్గొన్నారు.

## శ్రీరామగిరి సుందర సీతారామచంద్ర స్వామి ఆలయంలో చోరి



వి.ఆర్.పురం,జూన్ 28,ప్రభాతవార్త ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మండల పరిధిలోని శ్రీరామగిరి శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో చోరి జరిగింది. ఆలయంలో చోరి జరిగినట్లు ముందుగా, స్వీపర్ గుర్తించింది. జరిగిన సంఘటన గురించి ఆమె ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి పురుషోత్తమా చార్యులకు తెలిపింది. చోరి జరిగినట్లు నిర్ధారించుకున్న అర్చకులు సౌమిత్రి పురుషోత్తమా చార్యులు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ కె.నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని,చోరీకి గురైన విగ్రహాల వివరాలను పూజారి ద్వారా తెలుసుకున్నారు. ఎస్ఐ నాగరాజు ఆలయం పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. త్వరలోనే కేసును చేదిస్తామని ఎస్ఐ వెల్లడించారు.

**శ్రీరామగిరి ఆలయానికి రెండవ భద్రాద్రి ఆలయంగా కీర్తి ప్రతిష్టలు**

అతి మారుమూల ప్రాంతంలో, గోదావరి నది ఒడ్డున, దట్టమైన అటవి ప్రాంతంతో ఉన్న శ్రీరామగిరి శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి రెండవ భద్రాద్రి ఆలయంగా కీర్తి ప్రతిష్టలు ఉన్నాయి. సుమారు 400.సం. పురాతన చరిత్ర ఈ ఆలయానికి ఉంది. ఆలాంటి ఆలయంలో చోరి జరి జరగటంతో, స్వామివారి భక్తులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇదిలా ఉంటే ఈ ఆలయంలో గంతలోను రెండు దఫాలు విగ్రహాల చోరి జరిగింది.

**స్వామివారి ఆలయాన్ని సందర్శించిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకుల**

శ్రీరామగిరి శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో చోరి జరిగిన విషయం తెలుసుకున్న జడ్.పి.టి.సి సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావు,టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీను, ప్రధాన కార్యాదర్శి బురకా కన్నారావు,ఆ పార్టీ సీనియర్ నాయకులు బీరకా సూర్యప్రకాష్ రావు, బొర్రా నరసింహారావు తదితరులు సంఘటనా స్థలాన్ని సందర్శించారు.

# ఆర్డీవో సాబ్....ఇంకెంతకాలం నిద్ర...!



విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

మంచి నీటి మట్టం తగ్గిపోయి ఈ ప్రాంతంలో మొత్తం ఉప్పు నీరే వస్తుంది. దర్జాగా బోర్లు తవ్వేసి నీళ్లు పట్టేసి ట్యాంకుల్లో నింపేసి దర్జాగా అమ్మేసుకునే దందా దారుల ఘరానా మంచినీళ్ల వ్యాపారంపతాక స్థాయికి చేరిపోయింది. సాక్షాత్తు భీమిలి ఆర్డీవో కి ఈ దందా వ్యవహారం తెలిసి కూడా నిద్ర నటిస్తున్నారు. ...! వాటర్ మాఫియా నుంచి పెద్ద మొత్తంలో లంచాలు తినేసి దఫదఫాలుగా ఇంకా తినేస్తూ వెవెన్యూ, జీవీఎంసీ వాటర్ వర్క్స్ టౌన్ ప్లానింగ్ విభాగాల అదికారులు కలెక్షన్స్ దండిగా దండేసుకొంటున్నారని సంబంధిత కార్యాలయాల సిబ్బందే బాహాటంగా చెబుతున్నారు కొండలను తొలిచేస్తూ గ్రావెల్ రాయిని తరలిస్తున్నా పట్టనట్టుగా ఉండడం మీకు చెల్లింది ఆర్డీఓ సాబ్.. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి అనధకిఆర నిర్మాణాలు నిర్మిస్తే కనిపించకపోవడం మీకే చెల్లింది సాబ్ గత జగన్‌రెడ్డి ప్రభుత్వంలో రెవెన్యూ అధికారులు ఆటలు సాగిపోవడం గమనించిన ఇక్కడి వారు ఇప్పుడొచ్చిన కూటమి ప్రభుత్వం రెవెన్యూ అధికారుల దురాగతాన్ని సహించదని చెబుతున్నారు. ఇదే జరిగితే భీమిలి ఆర్డీఓ, ఎమ్మార్వో, వీఆర్వో, జీవీఎంసీ వాటర్ రెవెన్యూసిబ్బంది తదితర ఇక్కడి నిటీ దందాదారులు మూట ముల్లె సర్దుకోవాల్సిందేనని అంటున్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దుర్మార్గుల దురాగతాలను కట్టడి చేసేందుకు టీడీపీ జనసే శ్రేణులు సమాయత్తం అవుతున్నట్టుగా తెలిసింది. కాపులుప్పాడ తిమ్మాపురంలో జరుగుతున్న ఈ నీటి దందాను అరికట్టకపోతే కొద్ది రోజుల్లోనే సముద్రంనీళ్లు తాగాల్సిన ఇక్కడి వారిలో తీవ్రంగా పెరుగుతోంది. నీటి దందా విషయంలో చోద్యం చూస్తున్న రెవెన్యూ చర్యలు తీసుకోవాలనే వారి సంఖ్య పెరుగుతోంది ప్రమాదాన్ని పసికట్టలేని భూగర్భ జల విభాగ అధికారులను తీవ్రంగా తప్పుపడుతున్న ఇక్కడి వారు ఇదే ప్రాంత మంచినీటి దందాదారులు కొందరు అవలంభిస్తున్న తప్పుడు పద్ధతుల వల్ల భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని కూటమి ప్రభుత్వం దృష్టికి తీసకువెళుతున్నట్లుగా తెలిసింది. అడ్డదారిలో డబ్బులు సంపాదించుకోవడానికి ప్రకృతినే నాశనం చేస్తున్నారని ఇష్టానురీతిలో బోరులను వేసి అడ్డగోలుగా నీటిని తోడి వ్యాపార సంస్థలకు అమ్ముకొని పెద్ద మొత్తంలో సంపాదిస్తున్నారు. తద్వారా నీటి కొరత ఏర్పడి భవష్యత్ ప్రమాదంలోకి వెళ్తుంది కొన్ని ప్రాంతాల్లో అక్రమంగా బోరులు వేసి నీటి విచ్చాలవిడిగా తోడి వ్యాపారం చేయడంతో అక్కడ నీటి కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. భీమిలి నియోజకవర్గం కాపులుప్పాడ రెవెన్యూపరిధిలో జరుగుతున్న నీటి మాఫీయా కారణంగా భవిష్యత్తు ప్రమాదంలోకి వెళ్తుంది కొని న్న ప్రాంతాల్లో అక్రమంగా బోరులు వేసినీటి విచ్చలవిడిగా తోడి వ్యాపారం చేయడంతో అక్కడ నీటి కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సంఘంటనలు ఎన్నో ఉన్నాయి. భీమిలి నియోజకవర్గం కాపులుప్పాడ రెవెన్యూ పరిధిలో జరుగుతున్న నీటి మాఫీయా కారణంగా భవష్యత్తు ప్రమాదంలో పడబోతోందనే ఆందోళన పెరుగుతోంది. ఇక్కడపడితే వాల్టా చట్టానికి పాతరవేస్తూ కొందరు బోరులను తవ్వి నీటిని తోడి ట్యాంకర్ల ద్వారా వా ్యపార సంస్థలకు అమ్ముకొంటున్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. కాపులుప్పాడ రెవెన్యూ పరిధి ఎమ్మార్వో కు పూర్తి విషయం తెలిసికూడా మౌనంగా ఉండిపోవదడం వెనుక విచ్చల విడిగా నీళ్లు వ్యాపార దందాదారులు ఇస్తున్న మొత్తాలకు కక్కుర్తి పడి పట్టించుకోవట్లేదననే విమర్శలు బలాహాటంగానే వినిపిస్తున్నాయి అలాగే జోన్ 1 జీవిఎంసీ అధికారులైతే నీటి దందాను కళ్లప్పగించి సినిమా చూస్తున్నట్లు ఉన్నారు. తప్పా... కనీసం ఉలకరూ.పలకరూ.. పైగా తమకు సంభందం లేదని జీవిఎంసీ వాటర్ సెక్షన్ ఇన్స్పెక్టర్ భాస్కరరావు చెప్పడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవతున్నాయి. కాపులుప్పాడ ప్రాంతంలోన ఇదుంప నరసింహామూర్తి ఎరుసు అప్పలకొండ రెడ్డి అనే వ్యక్తులు ఈ నీటి మాఫియాను నడిపిస్తునట్టు బాహాటంగా చెప్పుకుంటున్నారు తిమా ్మపురంలో విజా ్న్ స్కూల్ రోడ్డుకి ఆనుకొని గోపాల్ బుజ్జి, మరో వ్యక్తి వాటర్ మాఫీయాను నడిపిస్తున్నట్లు కూడా చెబుతున్నారు వీరు రెవెన్యూ అధికారులను కొనేసి వాల్టా చట్టాన్ని ఉల్లంగిస్తూ ఇష్టానుసారం బోరులు వేసినీటి వ్యాపారం చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు అనుమతులు లేని బోరులను పూడ్చివేసి ట్యాంకర్లను స్వాధీనం చేసుకొని నీటి దందా చేస్తున్న వారిపై పోలీస్ కేసులు పెడితేనే తప్పా ఈ వాటర్ మాఫియాకు అడ్డుకట్టవేయలేమని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ మాఫీయా పై దృష్టి సారించి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఇక్కడి వారు ఆశగా ఎదురు చూస్తున్నారు. రెవెన్యూ అధికారులపైచర్యలు తీసుకొని ఇక్కడి ప్రజల నీటి కష్టాలు తొలగిస్తారని తమ భవిష్య నీటి ఇక్కట్లను తొలగిస్టారని ఆశ పడుతున్నారు.

## జోన్ -2లో జలగలు...!

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త




జీవీఎంసీలో ఎన్ని శాఖలు ఉన్నా టౌన్ ప్లానింగ్ లెక్కే వేరు... ఈ విభాగంలో అక్రమాలను సక్రమం చేసే ముదురులు ఎందరో ఉన్నారు. అలంటి ముదురులను మించిన వారు కూడా టౌన్ ప్లానింగ్ విభాగంలో ఉన్నారంటే ఊహించండి వాళ్ళు ఏ రకంగా ఉంటారో జలగలు నొప్పి లేకుండా రక్తం మొత్తం ఎలా జుర్రుకొంటాయో అచ్చం అలానే జీవీఎంసీ లోని ప్రతీ జోన్ సచివాలయ టౌన్ ప్లానింగ్ సెక్రటరీలలో కొందరు ఉన్నారు. వారిలో కూడా జలగ్రేటెడ్ కొందరు అగ్రస్థానంలోకి వెళ్లారు..ముఖ్యంగా జోన్ 2 ఈ తరహా జలగలు నలుగురు ఉన్నారు. ఎలాంటి అక్రమ కట్టడమైనా సరకమం చేయడంలో సిద్ధ హస్తులుగా ఖ్యాతి పొందినట్లు తోటి ఉద్యోగులే చెప్పడం గమనార్హం ప్రభుత్వం స్థలాల్లో భవనాలను నిర్మించాలంటే అక్రమార్కులు వీళ్ళనే ఆశ్రయిస్తారంటే అక్రమార్కు ల వీళ్ళనే ఆశ్రయిస్తారంటు..యు టౌన్‌ప్లానింగ్ ఏసీపీ , టీపీఓ లను మేనేజ్‌చేయడంలో నెంబర్ వన్ గా కీర్తి గడించారు.. వీరిలో ఒకరు టౌన్ ప్లానింగ్ సెక్రటరీ ఆమె వ్యవహారం చాలా ప్రత్యంకంగా ఉంటుంది. మహిళనంటూ అక్రమాలను సక్రమం చేయడంలో ఆరితేరినట్లు సహ ఉద్యోగులే చెప్పడం విశేషం, మిగిలిన ఇద్దరి రూటు చాలా పద్ధతిగా ఉంటుంది. అది ఎలాంటి పద్ధతి అంటే అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ తమకేమి తెలియదని అధికారుల ఖాతాలో వేయడంలో నేర్పరులుగా ఖ్యాతి పొందినట్లు సహ ఉద్యోగులు చెబుతున్నారు. జోన్ 2 లో ఉన్న ఈ నలుగురు టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు సామాన్య పేద ప్రజలను సైతం పీక్కు తింటున్నారు. చివరికి చిన్న గుడిసె కట్టుకోవాలన్నా వీళ్లకు చేతులు తడపాల్సిందే చివరికి వీరు ఎంత తయారయ్యారంటే తామే టౌన్‌ప్లానింగ్ అధికారులమని టీపీఓ ఏసిపి సిటిల వద్దకు వెళ్లాల్సిన పనిలేదని తామే అంత మేనేజ్ చేస్తామని చెప్పి అందినకాడికి నొక్కేయడంలో నేర్పరులు జోన్ 2 లోనిదాదాపు 6వ వార్డులోని క్రికెట్ స్టేడియం వెనుక ప్రాంతం పోతినమల్లయ్య పాలెం బక్కన్నపాలెం రేవళ్ళపాలెం కొమ్మాది భగవాన్ దాస్ కోలని ప్రాంతాలలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాల వెనుక ఈ నలుగురు ప్లానింగ్ సెక్రటరీ లు అండదండలే పుష్కలంగా ఉండని ఆరోపణలు వెల్లువెత్తుతున్నప్పటికీ అధికారులు మాత్రం అందుకు తేమెవరికీ తెలిసిన బహిరంగ సత్యమే....ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ దృష్టి సారించి జోన్ 2 లో ఉన్న జలగలు లాంటి ఈ నలుగురు ప్లానింగ్ సెక్రటరీలపైచర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రజా సంక్షేమానికి కృషి చేయాలి

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

ఏపీ టీడీపి నూతన అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు తెలుగుదేశంపార్టీ ప్రభుత్వానికి మధ్యవారదిగా ఉంటూ ప్రజాసంక్షేమానికి మధ్య వారదిగా ఉంటూ ప్రజాసంక్షేమానికి కృషి చేయాలని మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం నూతన అధ్యక్షుడి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా టీడీపీ నేత పల్లా శ్రీనివాసరావుని ఎంపిక చేయడం తెలుగుదేశం పార్టీ బీసీలకు ఇచ్చే ప్రాధాన్యతకు మరో నిదర్శనం అని పేర్కొన్నారు. నేతలు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరుతూ మంత్రి లోకేష్ నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

## ఏయూ వీసీ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ రాజీనామా

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

ఆంధ్రాయూనివర్సిటీ వీసీ ప్రసాదరెడ్డి , రిజిస్ట్రార్ స్టీఫెన్‌సన్ తమ పదవులకు రాజీనామా చేశారు. ఇన్‌చార్జి రిజిస్ట్రార్ గా ప్రొ.కిశోర్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. గత ఐదేళ్లలో ఏయూ వీసీ ఆచార్య పివిజీడీ ప్రసాదరెడ్డి యూనివర్సిటీని భ్రష్టు పట్టించారంటూ విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే అంతేకాకుండా ఏయూ వర్సిటీని వైసీపీ కార్యాలయంగా మార్చేశారని అభియోగాలు ఉన్నాయి. వైసీపీ గెలుపుకోసం పరోక్షంగా ఉపయోగించుకున్నారన్న ఆరోపణలు నేపధ్యంలో కొత్త ప్రభుత్వం రావడంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు.

# వర్సిటీ ప్రతిష్టను దిగజార్చిన జగన్మోహనరెడ్డి

విశాఖపట్నం, జూన్ 28,ప్రభాతవార్త

ఆంధ్రా యూనివర్శిటి వైస్‌చాన్సలర్‌గా కరడుగట్టిన వైకాపావాది ప్రొఫెసర్ పివిజిడి ప్రసాదరెడ్డిని నియమించి ఈ గడిచిన ఐదేళ్ళలో యూనివర్శిటీ ప్రతిష్టను అమాంతం దిగజార్చారని, గాంధీవిగ్రహం పక్కనే వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం పెట్టించి యూనివర్శిటిని ఒక రాజకీయ పార్టీ కార్యాలయంగా మార్చేసారని ట్విట్టర్ వేదికగా మాజా మంత్రి గంటాశ్రీనివాసరావు పేర్కొన్నారు. దేవాలయం వంటి ఈ పవిత్రమైన విద్యాసంస్థను వౌసిపి ప్రభుత్వం ఒక ఫక్తు రాజకీయ కేంద్రంగా మార్చేసారన్నారు.ఆంధ్రా యూనివర్శిటి అంటే ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు, పేరు ఉండేదని, విదా ్యప్రమాణాలపరంగా ఎక్కడకు వెళ్ళినా ఆంధ్రా యూనివర్సిటీ పట్టా అంటే చాలా విలువనిచ్చే వాళ్ళు.ఇప్పుడు ఆంధ్రాయూని వర్సిటీ ప్రతిష్టను విద్యాప్రమాణాలు పడిపోయాయి. విద్యలో నాణ్యత ఎప్పుడూ లేనంతగా దిగజారినపోయేలా చేసారు..వైసిపి ప్రభుత్వం నియమించిన వైస్‌చాన్సలర్ ప్రసాదరెడ్డి వైస్‌చాన్సలర్‌లా కాకుండా కరడుగట్టిన వైసిపి నాయకుడిలా, రాజారెడ్డి రాజ్యాంగాన్ని భ్రష్టుపట్టించాడన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలోని తన ఆఫీసును వైసిపి ఆఫీసుగా మార్చేసి, పార్టీ వ్యూహాలు, కార్యక్రమాలకు కేంద్రంగా తయారుచేసారన్నారు. ఆచార్యుడి పదవికి మచ్చ తెచ్చేలా ఒకరాజకీయ పార్టీకి తొత్తుగా వ్యవహరించినందుకు బహుమతిగా వైసిపి అధికారంలోకి రాగానే ప్రసాదరెడ్డికి వైస్‌చాన్సలర్ అయ్యాక ప్రసాదరెడ్డి యూనివర్సిటీలో బహిరంగంగా జగన్మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలు, పార్టీ కార్యకలాపాలు చేయడం మొదలు విద్యాసంస్థల్లో ఇలాంటి కార్యక్రమాలుచేయకూడదని ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తే, పోలీసు కేసులు పెట్టించి వేధింపులకు గురిచేసేవారు. జివిఎంసి ఎన్నికల్లో అభ్యరుధల ఎంపిక మొదలు, డబ్బుపంపిణీ వరకు వైస్‌చాన్సలర్ ఛాంబర్ నుంచే జరిగాయని జగమెరిగిన సత్యం అని అన్నారు.100 కోట్ల రూపాయలు నిధులు దారి మళ్ళించి అస్తవ్యస్తం చేసారు. లా ్యబ్‌లు,ఈ-క్లాస్‌రూమ్‌లు, రీసెర్చ్, విద్యాప్రామాణికత పెంచడం కోసం ఇచ్చిన వందకోట్ల ఆర్‌యుఎస్‌ఎ నిధులన్నింటిని భవనాల నిర్మాణానికి, కొట్టడానికి, సెక్యూరిటీ వంటి పనులకు మళ్ళించి దుర్వినియోగం చేసారు. ఏ విభాగంలోను ఒక్క ల్యాబ్‌ను కూడా ఆధునీకరించలేదని ఆరోపించారు.

**-ఇక రిజిస్ట్రార్ స్టీఫెన్ భాగోతం కూడా అంతే...**

ప్రైవేట్ ఇంజనీరింగ్‌కాలేజీలో సాధారణ లెక్చరర్‌గా ఉన్నస్టీఫెన్ ఎంసిఎ చదివారు. అలాంటి వ్యక్తిని తీసుకువచ్చి నిబంధనలకు వ్యతిరేకంగా అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్‌గా నియమించారు.న ఆ సమయంలో స్టీఫెన్ ఆంధ్రాయూనివరి ్శటీ ఎగ్జి ్క్యూటవ్ కౌన్సిల్ సభ్యుడిగా ఉన్నారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ఆయనే సభ్యుడిగా ఉంది. ఆయన నియమాకం ఫైల్‌పై ఆయనే సంతకం చేసుకోవడం విడ్డూరం.కేవలం స్టీఫెన్‌కోసమే ట్రాన్స్ డిసిప్లినరీ రీసెర్చ్ (టిడిఆర్) హబ్‌ను ఏర్పాటు చేసి ఆయన్ని డీన్‌గా నియమించారు.నిబంధనలను తుంగలోకి తొక్కి ఈ హబ్ ద్వారా పిహెచ్‌డి సీట్లు ఇచ్చారు. టిడిఆర్ హబ్ యూనివర్శిటి భవనాలను ప్రైవేట్ సంస్థలకు ఇష్టానుసారంగా లీజుకు ఇచ్చేసారు. అర్హతలున్న ఎంతో మంది ప్రొఫెసర్లు ఆంధ్రా యూనివర్శిటీలో ఉండగా, ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో లెక్చరర్‌గా వచ్చిన స్టీఫెన్‌ను రిజిస్ట్రార్‌గా నియమించేలా చేయడం వైస్ చాన్సలర్ అధికార దుర్వినియాఎగానికి ఆదిపరాకాష్టగా వివరించారు.

**-అర్హులను వదిలేసి రిటైర్ ఉద్యోగులకు పునరావాసం:**

ఆంధ్రా యూనివర్శిటీలో అర్హతలున్న అనేకమంది ఉద్యోగులుండగా రిటైర్ అయిపోయిన తనకు ఇష్టులైన మాజీలను అత్యున్నతమైన పదవులను కట్టబెట్టారు. రిటైర్‌ట ప్రొఫెసర్ కృష్ణమోహన్‌ను రిజిస్ట్రార్‌గా నియమించారు. డీన్‌లు, డైరెక్టర్లు వంటి ముఖ్యమైన పదవులను మాజీలకు కట్టబెట్టారన్నారు. అధేవిధంగా నోటిఫికేషన్ లేకుండా నచ్చిన వారికి ఉద్యోగాలు ఇచ్చేశారన్నారు. ఒక పేపర్ నోటిఫికేషన్ ఇవ్వకుండా, ఎలాంటి రిక్రూట్‌మెంట్ విధానం లేకుండా తనకు కావాల్సిన 150 మందిని ప్రొఫెసర్ ఆన్ ప్రాక్టీస్, అడ్జంట్ ప్రొఫెసర్‌లుగా నియమించుకుని నెలకు 80 వేల నుంచి లక్ష రూపాయలు చొప్పున జీతాలిస్తున్నారన్నారు. ఒక కంప్యూటరర్ సైన్స్ డిపార్ట్మెంట్‌లోనే 30 మందిని ఈ కోటాలో నియమించారు. యుజిసి నిబంధనలు వ్యతిరేకంగా ప్రైవేట్ డిగ్రీ కాలేజీ లెక్చరర్లను డీన్లుగా, వార్డెన్లుగా, డిపార్ట్మెంట్ హెడ్లుగా, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మెన్లుగా పదవులు పంచేశారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్లుగా బయట వ్యక్తులను నియమించుకున్నారు. ఎప్పటి నుంచో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీలను తొలగించి ఆ స్థానాల్లో డిగ్రీ కాలేజీ లెక్చరర్లను నియమించడం వల్ల ఆయా డిగ్రీ కాలేజీల్లో టీచింగ్‌బాగా దెబ్బతినేలా చేసారు.డిగ్రీ కాలేజీ లెక్చరర్‌లకు పిహెచ్‌డి గైడ్‌లుగా అర్హతనిచ్చి ఆంధ్రా యూనివర్శిటి పరిశోధన పట్టాప్రామాణికత ప్రశ్నార్థకంగా మార్చేసారు. స్పెషల్ ఎగ్జామ్ పేరుతో నచ్చిన వారికి పట్టాలు ఇచ్చేసి యూనివర్సిటీ ప్రతిష్టను దిగజార్చేసారు..స్పెషల్ ఎగ్జామ్స్ పేరుతో వైసిపి సానుభూతిపరులు, ఆ పార్టీ చెప్పుచేతుల్లో ఉండే అధికారులకు మంచి మార్కులతో పట్టాలు ఇవ్వడమనే దౌర్భాగ్యమైన సంప్రదాయం వైస్‌చాన్సలర్ హాయంలో వెళ్లానుకుంది.యూనివర్శిటీ పరువును మంటగలిపారు. వైసిపి ప్రభుత్వానికి చెంచాలా పనిచేసిన సిఐడి ఛీఫ్ సంజయ్ కు స్పెషల్ ఎగ్జామ్ ద్వారా మంచి మార్కులతో పట్టా ఇచ్చారు. వైసిపికి అనుకూలంగా ఉన్న అనేకమందికి ఇదే రకంగా ఆయాచిత విద్యాలబ్ధి చేకూర్చారన్నారు. యూనివర్శిటీలో ఎన్నడూ లేని విధంగా పరిపాలనా భవనంచుట్టూ భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసారు. అలాగే రెండంచెల ఇనుప రక్షణ వలయాన్ని నిర్మించారు. ఉన్న 100 మంది యూనివరిసటీ సెక్యూరిటీనికాదని, ప్రత్యేకంగా మరో వంద మందిని సెక్యూరిటీకోసం నియమించుకుని తనకు నచ్చిన వ్యక్తికి సెక్యూరిటీ కాంట్రాక్టు ఇచ్చుకున్నారు.సైకాలజీ ప్రొఫెసర్‌ను విచిత్రంగా ఆర్ట్స్ కాలజెజి ప్రిన్సిపాల్‌గా నియమించారు.లేడీస్ హాస్టల్స్ యూనివర్శిటీ క్యాంపస్‌లోకి షిఫ్ట్ చేసి విద్యార్థినులను ఇబ్బందులకు గురిచేసారు. సెక్యూరిటీ లేకపోవడంతో వాళ్ళు అభద్రతకు లోనవుతున్నారు. అంబేద్కర్ అసెంబ్లీ హాల్ వెనుకభాగాన్ని బుద్దిస్ట్ ప్రేయర్ హాల్ కోసం మేకపాటి రాజమోహన్‌రెడ్డికి ఇచ్చి ఆ హాల్ గురుతులు చెరిపేలా ప్రవర్తిస్తున్నారు. ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన క్లాస్‌రూమ్‌లను సెయింట్ లూక్స్ రికార్డింగ్ థియేటర్‌గా మార్చేసారు.స్కిల్ ట్రైనింగ్ సెంటర్‌ను మూసేసి వేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ లేకుండా చేసారు. ఆ సెంటర్‌లోని పరికరాలను మాయం చేసారు.ఎన్ఎఎసి విజిట్ పేరుతో కోట్ల రూపాయల పనులు చేసినట్టు చూపించి ఆ నిధులను స్వాహా చేసారు. ఇలా చెప్పుకుంటు యూనివర్శిటీ మొత్తాన్ని తప్పుల తడకల కేంద్రంగా మార్చేసారు...దేవాలయం లాంటి యూనివర్శిటిని భ్రష్టుపట్టించిన ఏ ఒక్కరిని ఉపేక్షించేంది లేదు జగన్మోహనరెడ్డిగారు...? రానున్న రోజుల్లో గౌరవ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుగారి సారథ్యంలో యూనివర్శిటికి పూర్వవైభవం తీసుకొచ్చి దేశంలో నెంబర్‌వన్ యూనివర్శిటిగా తీర్చిదిద్దడం తథ్యమని గుర్తుపెట్టుకోండి జగన్మోహన్‌రెడ్డిగారు...?అని గంటాశ్రీనివాసరావు ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## రెండు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు వైద్యసేవలు

రాజవొమ్మంగి, జూన్ 28, ప్రభాతవార్త

శుక్రవారం రత్నాలపేట, మారేడుబాక గ్రామాల్లో జరిగిన ప్యామిలీ డాక్టరు కార్యక్రమంలో జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాదికారి డా.నాగార్జున 61 మంది రోగులకు పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. వర్షాలు కురుస్తున్న నేపద్యంలో ప్రతీ ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ నిద్రించే సమయంలో దోమతెరలను వాడాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్‌వి రమణ, ఎఎన్ఎమ్ కుమారి, యంయల్‌హెచ్‌పి సరస్వతి, హెల్త్‌అసిస్టెంట్ కోన్ల రాజబాబు, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## రోడ్డులో దిగబడిన ఆర్టీసీ బస్సు



రాజవొమ్మంగి. జూన్ 28, ప్రభాతవార్త

మండలంలో దాకరాయి గ్రామం వద్ద జరుగుతున్న జాతీయ రహదారి పనుల్లో నిర్మిస్తున్న కల్వర్టు ప్రాంతంలో రాకపోకలకు ఏర్పాటు చేసి రహదారిలో ఆర్టీసీ బస్సు దిగబడి శుక్రవారం ఉదయం నాలుగు గంటలు పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కల్వర్టులో నీరు బయటకు వెళ్ళేందుకు అవకాశం లేకఈసమస్య ఏర్పడినట్లు స్థానికులు అంటున్నారు. రంపచోడవరం నుండి పాడేరు జిల్లా కేంద్రానికి వెళ్తున్న పాడేరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఉదయం ఏడున్నర సమయంలో బస్సు దిగబడటంతో ప్రొక్లయిన్ సహాయంతో బస్సును బయటకు తీసారు. కల్వర్టు వద్ధ నీరు బయటకు పోవడానికి రహదారి మధ్యలో తూరలను వేసిమట్టితో ఏర్పాటు చేసిన తరువాత రాకపోకలు నాలుగు గంటలు అనంతరం రాకపోకలు ప్రారంభమయ్యాయి.

## విజయ్ మోహన్ సేవలు అభినందనీయం

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వకళాపరిషత్ దూరవిద్యా విభాగం డైరెక్టర్ గా నియమితులు అయిన ఆచార్య ప్రొఫెసర్ విజయ్‌మోహన్ ను సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు జాతీయ జర్నలిస్టు ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అభినందించారు. ఈమేరకు శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సత్కరించారు. ఆంధ్రయూనివర్సిటీలో అనేక విభాగాల్లో విజయ్‌మోహన్ అంకిత భావముతో సేవలు అందించారని శ్రీనుబాబు కొనియాడారు. అభినందించారు. ఈమేరకు శుక్రవారం విజయ్‌మోహన్‌ను గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిని ్సపాల్ ఆచార్య ఎ నరసింహరావు వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ పల్లవి, దూర విద్యా విభాగం కి చెందిన డాక్టర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# జూలై నుండి యథావిధిగా ఇంటింటికి రేషన్!

### మంత్రి సంధ్యారాణి హామీపై ఎండియు ఆపరేటర్ల హర్షం

కొయ్యూరు, జూన్28, ప్రభాతవార్త



జూలైనెల నుండి యధావిధిగా ఎండియు ఆపరేటర్ల వాహనాలద్వారా ఇంటింటికి రేషన్‌సరుకులు అందించనున్నట్టు గిరిజనసంక్షేమశాఖ మంత్రి గుమ్మడిసంధ్యారాణి హామీఇచ్చినట్టు ఎండియుఆపరేటర్ల సంఘం ఒకప్రకటనలో తెలిపారు. జూలైనెల నుండి ఉచితరేషన్ డిఆర్‌డిపోలలో డీలర్లలో పంపిణీచేయనున్నట్టు మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటించిన నేపధ్యంలో ఎండియుల రాష్ట్రగౌరవ అధ్యక్షుడు సూర్యనారాయణ, జిల్లాప్రెసిడెంట్ సునీల్ శుక్రవారం మంత్రి గుమ్మడి సంధ్యారాణిని సాలూరులో కలిసి ఎండియు ఆపరేటర్ల సమస్యలపై వినతిపత్రం అందించినట్టు సంఘసభ్యులు తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ-వాహనాలు వెళ్లలేని మారుమూల గ్రామాలకు డిఆర్‌డిపోల ద్వారా రేషన్ ఇవ్వనున్నట్టు మాత్రమే ప్రకటించామని, ఒకవేళ వాహనాల ద్వారా రేషన్ పంపిణీచేసే ఉద్దేశ్యంలేకపోతే ఎండియు ఆపరేటర్లకు ప్రత్యమ్నాయ ఉపాధిమార్గం చూపిస్తాం తప్పా, వారి పొట్టకొట్టే ప్రసక్తేలేదని చెప్పినట్టు ఎండియు ఆపరేటర్ల సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు జూలైనెల నుండి ఎండియు ఆపరేటర్లద్వారానే రేషన్ పంపిణీచేయడానికి మంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు. తమ సమస్యలపై సానుకూలంగా స్పందించిన గిరిజనసంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్లమనోహార్‌లకు రాష్ట్ర ఎండియు ఆపరేటర్ల సంఘం తరపున కృతజ్ఞుతలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మన్యంజిల్లా ఎండియు ఆపరేటర్ల సంఘఅధ్యక్షుడు మన్మధ, జిల్లానాయకులు కంకిపాటినారాయణ, పలుమండలాల ఎండియు సంఘ ప్రెసిడెంట్లు, పెద్దసంఖ్యలో ఎండియుఆపరేటర్లు పాల్గొన్నారు.

## అరకొర వరి విత్తనాలు సరఫరాతో రైతుల ఇక్కట్లు

### సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు

కొయ్యూరు, జూన్28, ప్రభాతవార్త



ప్రస్తుత ఖరీఫ్‌సీజన్‌కు సంభంధించి రైతులకు సరిపడా వరివిత్తనాలను సరఫరా చేయకుండా, అరకొరగా వరివిత్తనాలను సరఫరా చేయడంతో రైతులు ఎంతోమంది రైతులు విత్తనాలకై ఇక్కట్లు పడుతున్నారని మండల సిపిఐ కార్యదర్శి ఇరువాడదేవుడు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ-మండలంలోని 33పంచాయితీల్లో ఒక్కో పంచాయితీకి ప్రస్తుతం 40బస్తాల చొప్పున మాత్రమే అధికారులు వరివిత్తనాలు అందించారని, ఇంకా పంచాయితీకి 400మంది చొప్పున రైతులు విత్తనాలకై ఎదురుచూస్తున్నారని తెలిపారు. దీనిపై వ్యవసాయాధికారులు స్పందించి డిమాండ్‌ను బట్టి రైతులకు వరివిత్తనాలను సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేసారు.

## మడమతిప్పిన జగన్..మాట తప్పని 'బాబు'

### - పింఛన్లు రూ.4 వేలకు పెంచడం చారిత్రాత్మకం-కూటమి నేతలు



కొయ్యూరు, జూన్28, ప్రభాతవార్త

ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలోతొక్కి, గత ముఖ్యమంత్రి మడమతిప్పితే, ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ఎన్టీఆర్‌భరోసా పింఛన్లు ఒక్కసారిగా రూ.4వేలకు పెంచడంతోపాటు, మూడునెలల పెండింగ్‌తోపాటు జూలైలో రూ.7వేలు ఇస్తూ సిఎం చంద్రబాబు మాట నిలబెట్టుకుంటున్నారని మండల ఎన్‌డిఎ కూటమినేతలు అన్నారు. శుక్రవారం టిడిపినేతలు గొలిసింగిసత్యనారాయణ, వై.వరహాలబాబు, కొర్రురామమూర్తి, పొటుకూరి సన్యాసిరావు, బిజెపినేత మురుకుర్తి అప్పలరాజు, జనసేననేత గూడెంలక్ష్మణ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ-చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, నరేంద్రమోఢీల కలయికతో రాష్ట్రం అభివృద్ధిపధాన పయనించనుందని ఆశాభావం వ్యక్తంచేసారు. ప్రతిపేదవాడి ఇంట్లో అభివృద్ధి, కంట్లో సంక్షేమం కనబడతాయన్నారు. రూ.1000లు పింఛన్ పెంచడానికి మాజీసిఎం జగన్ ఐదు సంవత్సరాలు సమయం తీసుకున్నారని ఎద్దేవాచేసారు. రూ.200లు ఉన్న పింఛన్‌ను రూ.1000లకు చేసిన ఘనత, అటుపై రూ.1000లు ఉన్న పింఛన్‌ను రూ.2000లకు పెంచిన ఘనత సిఎం చంద్రబాబుదేనన్నారు. దివ్యాంగులకు రూ.7వేలు పెంచడం ఎంతో సాహసోపేతమన్నారు. మున్ముందు ప్రజలు మరిన్ని అభివృద్ధి, సంక్షేమ వెలుగులు చూస్తారని ధీమా వ్యక్తంచేసారు.

## అంతర్జాతీయ స్థాయిలో హిందీ భాషకు గుర్తింపు

### విశ్వ హిందీ పరిషత్ చైర్మన్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

విశాఖపట్నం,జూన్28 ప్రభాతవార్త

అంతర్జాతీయ స్థాయిలో హిందీ భాషకు గుర్తింపు వచ్చేలా కృషి చేస్తున్నామని విశ్వహిందీ పరిషత్ చైర్మన్ పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఏయూ హిందీ విభాగంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని మోదీ హిందీ అంతర్జాతీయంగా ప్రాచుర్యం పొందేలా కృషి చేస్తున్నా రవి కొనియాడారు దేశంలోని అన్ని రాష్ట్రాల విద్యార్థులు హిందీ నేర్చుకోవాలి చట్టాలన్ని భవిషత్ లో హిందీ లో వస్తాయని వెల్లడించారు. విద్యార్థులంతా ఇప్పటి నుంచే హిందీ నేర్చుకోవాలని కోరారు. వైఎస్ఆర్ వైద్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ గా పునరుద్ధరించినందుకు సీఎం చంద్రబాబు వైద్యమంత్రి సత్యకుమార్ కు ధన్యవాదాలు ఎన్టీఆర్ కు భారతరత్న సాధిస్తామని సీబీఎన్ చెప్పడాన్ని స్వాగతిస్తున్నా హిందీ భాషను ఐక్యరాజ్య సమితికూడా అధికార భాషగా గుర్తించాలని ఆయన కోరారు.

## నేటి నుంచి కళాభారతిలో సురభి నాటకోత్సవాలు



జగదాంబ, జూన్ 28, ప్రభాతవార్త

భారతదేశ నాటక రంగ చరిత్రలో సురభికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని, గత 140 సంవత్సరాలుగా భారత్‌సహా బర్మా, ప్యారిస్ తదితర దేశాల్లో కూడా ఈ నాటకాలను ప్రదర్శించడంజరిగిందని, అటువంటి సురభి నాటకాలను విశాఖజిల్లా వాసులకు పరిచయం చేసింది బాదంగీరుసాయి అని ప్రముఖ పాత్రికేయుడు ఎన్.నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాదంగీరుసాయి నాటక సంఘం నేటి వరకు వందకు పైగా సురభి నాటకాలను విశాఖలో ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈనెల 29వ తేదీ నుంచి విశాఖపట్నం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియం వేదికగా వారంరోజులపాటు ఈ సురభి నాటకోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. జూన్ 29న మాయాబజార్, 30వ తేదీన భక్తప్రహ్లాద, జూలై1న లవకుశ, 2వ తేదీన భూకైలాస్,3న, పాతాళభైరవి, 4న శ్రీకృష్ణలీలలు,7వ తేదీన మాయాబజార్ నాటకాన్ని కళాభారతి యాజమాన్యం సహకారంతో ప్రదర ్శనజరుగుతుందని రంగసాయి నాటక సంఘం వ్యవస్థాపకుడు బాదంగీరుసాయి తెలిపారు.ఎస్ఆర్‌కె ఇన్‌ఫ్రాప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ ఎంఎస్ఎన్ రాజు, ఉపకార్ ట్రస్ట వ్యవస్థాపకులు కంచర్ల అచ్యుతరావు, కళాహాస్పిటల్ అధినేత డా.పి.విరమణమూర్తి, వివిరమణమూర్తి, వివివామనరావు,డా.సూరపనేని విజయ్‌కుమార్, మావూరి వెంకటరమణ,పైడా కృష్ణప్రసాద్ వంటి కొంత మంది నగర పెద్దల సహకారంతో ఈ సురభి నాటకోత్సవాలను ఉచితంగా ఏర్పాటుచేసినట్టు తెలిపారు.ఈ నాటకాలకు ప్రవేశ రుసుము లేదని వివరించారు. తమ సహాయ సహకారాలు అందించాలనుకునే వరా సురభిసహాయ నిధికి అందచేయగలరన్నారు. సమావేశంలో నాంచారయ్య,ఎన్ఎన్ఆర్, శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డవరలో వేరోక పిహెచ్‌సిని ఏర్పాటు చేయాలి

**శృంగవరపుకోట, జూన్ 28 ప్రభాతవార్త :**



బొడ్డవర ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బొడ్డవర ప్రాంతం పరిధిలో ఉన్న అటు గిరిజన ప్రాంత ప్రజలు ఇటు మైదాన ప్రాంతం ప్రజలు కోరుతున్నారు. బొడ్డవర ప్రాంతం పరిధిలో కొండ ప్రాంతంలో దారపర్తి గిరిజన పంచాయతీకు సంబందించి పలు గిరిజన గ్రామాలు అలాగే మూలబొడ్డవర పంచాయతీకు సంబందించి పలు గిరిజన గ్రామాలు మొత్తం 20 గిరిజన గ్రామాలు ఉన్నాయి. అలాగే బొడ్డవర ప్రాంతం పరిధిలో 50కు పైగా మైదాన ప్రాంత గ్రామాలు ఉన్నాయి. అదేవిధంగా బొడ్డవర ప్రాంతం శివారు అయిదు కిలోమీటర్ల దూరంలో అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబందించి కొండ ప్రాంతంలో పలు గిరిజన గ్రామాలు ఉన్నాయి ఇక దారపర్తి, మూలబొడ్డవర పంచాయతీలకు సంబందించి కొండ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు ఆరోగ్య సమస్యలు ఏర్పడితే కొండ ప్రాంతంలో నుంచి కాలినడకన కిందకు బొడ్డవర ప్రాంతానికి చేరుకుని అక్కడ నుంచి సుమారు ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎస్.కోట పట్టనానికి వెళ్ళి అక్కడి ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళాలి ఉంటుంది. ఇక మైదాన ప్రాంతంలో ఉన్న గ్రామాలకు సంబందించి ప్రజలు కూడా ఆరోగ్య సమస్యలు ఉంటే ఎస్‌కోట ఆసుపత్రులకు వెళ్ళాల్సిందే. అదేవిధంగా బొడ్డవర ప్రాంతం శివారులో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబందించి పలు ప్రాంతాల గిరిజనులు కూడా వైద్య చికిత్సల కోసం ఎస్.కోట వెళ్ళాల్సి ఉంటుంది అంతేకాకుండా కొండ ప్రాంతంలో ఉన్న గిరిజనులలో బాలింతలు, గర్భిణీలు వైద్య చికిత్స కోసం ఎస్‌కోట ఆసుపత్రులకు వెళ్ళడానికి నానా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది. బొడ్డవర ప్రాంతంలో పిహెచ్‌సి ఏర్పాటు చేస్తే అటు గిరిజన ప్రజలకు ఇటు మైదాన ప్రాంత ప్రజలకు ఉపయోగపడుతుంది. ఇప్పటికైనా రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వంకు సంబందించి ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి బొడ్డవరలో మరో పిహెచ్‌సిని ఏర్పాటు చేయాలని గిరిజన, మైదాన ప్రాంతం ప్రజలు కోరుతున్నారు.

# నైపుణ్యత ఆధారంగా పరిశ్రమలు స్థాపించాలి

**భోగాపురం, జూన్ 28 ప్రభాతవార్త :**



అభిరుచి, నైపుణ్యత ఆధారంగా ఉన్న తరహ పరిశ్రమలు స్థాపిస్తూ ఎక్కువగా విజయం సాధించవచ్చని జనసేన నేత లోకం ప్రసాద్ అన్నారు. గురువారం భోగాపురం మండల కేంద్రంలో నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం మాధవి ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పరిశ్రమల స్థాపనకు ఆసక్తిగల ఔత్సాహిక యువకులతో గురువారం సమావేశం నిర్వహించారు.

# తోటపల్లి నీరు విడుదల చేసిన మంత్రి

**గరుగుబిల్లి. జూన్ 28 ప్రభాతవార్త :**



సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు నీటిని ఖరీఫ్ పంటకు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శుక్రవారం విడుదల చేశారు. తోటపల్లి బ్యారేజి ప్రాజెక్టు కుడి ప్రదాన కాలువ వద్ద జరిగిన కార్యక్రమంలో పాలకొండ ఎమ్మెల్యే నిమ్మ జయకృష్ణ, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సమక్షంలో మంత్రి నీటిని విడుదల చేశారు. వర్షం కురుస్తున్నా లెక్క చేయక రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని నిరూపిస్తూ నీటిని విడుదల చేశారు. కుడి ప్రదాన కాలువ ద్వారా ప్రాజెక్టు కింద మొత్తం 1,231,221 ఎకరాల ఆకట్టుకు నీరు అందనుంది. కుడి ప్రదాన కాలువ కింద పార్వతీపురం మన్యం జిల్లాలో సీతానగరం, బలిజిపేట మండలాలలో 27 గ్రామాలకు చెందిన 13,684 ఎకరాలకు సాగునీరు అందుతుండగా విజయనగరం జిల్లాలో బొబ్బిలి, చీపురుపల్లి, నెల్లిమర్ల, రాజాం నియోజకవర్గాలకు 13 మండలాల్లో 66 గ్రామాలకు చెందిన 25,060 ఎకరాలు శ్రీకాకుళం జిల్లాలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో జి.సిగడాం, లావేరు, రణస్థలం మండలాల్లో 105 గ్రామాలకు 38,975 ఎకరాలు సాగునీరు అందుతుందన్నారు. పూడికలు, తుప్పలు తొలగించి శివారు భూములకు సైతం నీరు అందించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అపర భగీరథుడని, తోటపల్లి ప్రాజెక్టును ప్రారంభించి శ్రీకాకుళం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలను సస్యశ్యామలం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్‌కమార్, ఉత్తర కోస్తా జనవనరులశాఖ చీఫ్ ఇంజనీర్ ఎస్.సుగుణాకరరావు, పర్యవేక్షణ ఇంజనీరు రాజరాజేశ్వరి, కార్యనిర్వాహక ఇంజనీర్లు జి.రామచంద్రరావు, ఆర్.అప్పలనాయుడు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి వరం అన్నా క్యాంటీన్‌లు : మంత్రి సంధ్యారాణి

**సాలూరు, జూన్ 28 ప్రభాతవార్త :**



నందమూరి తారకరామారావు పేరు మీద గతంలో అన్నా క్యాంటీన్‌లు పథకం పెడితే గత వైసీపీ ప్రభుత్వంలో ఆకలితో ఉన్న పేదవారికి అనా యయం చేస్తూ అన్న క్యాంటీన్‌లను తీసేశారని మళ్ళీ ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని స్త్రీ,శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం పట్టణ ఎమ్మార్‌ో కార్యాలయం వద్ద అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి మంత్రి సంధ్యారాణి స్థల సేకరణ కోసం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్రం మొత్తం మీద మొదటి విడతగా 188 అన్న క్యాంటీన్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రికి భోజనం ఐదు రూపాయలకే దొరుకుతుందన్నారు. పేదవారి ఆకలి తీర్చడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సంధ్యారాణి తెలిపారు. ఎమ్మార్‌ో సింహాచలం, మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, నిమ్మాది చిట్టి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్టేట్‌బ్యాంకు బీమా పథకాలు బహుళ ప్రయోజనకరం

**రామభద్రపురం, జూన్ 28 ప్రభాతవార్త :**



భారతీయ స్టేట్ బ్యాంకు బీమా పథకాలు బహుళ ప్రయోజకకరమని రీజనల్ మేనేజర్ బూసన్ సాహు పేర్కొన్నారు. స్థానిక బ్రాంచ్ ఆవరణలో గురువారం బ్యాంకు బీమా పథకంలో చేరి ఆకస్మిక మరణానికి గురైన వ్యక్తి వారసులకు బీమా పరిష్కార చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతితక్కువ ప్రీమియంతో అధిక ప్రయోజనాలు ఇచ్చే బీమా పథకాలలో ఖాతాదారులు అధికంగా చేరాలన్నారు. గత ఏడాది విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఆరికతోట గ్రామానికి చెందిన జాగన పైడిరాజు భార్య నామిని అయిన పోలమ్మకు రెండు లక్షల రూపాయలు చెక్ బ్రాంచ్ మేనేజర్ హరింద్ర, ఎఫ ఐసి మేనేజర్ నిత్యానందం చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమేష్, లక్ష్మంనాయుడు, దర్మారావు, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులు యాంత్రిక విధానాలు అవలంబించాలి

**గరివిడి, జూన్ 28 ప్రభాతవార్త :**



మొక్కజొన న్న రైతులు ఆధునాతన విధానాలు అవలంభించిన పంట దిగుబడి పెంచుకోవాలని యాంత్రిక పద్దతులతో ఖర్చులు తగ్గించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వి.టి రామారావు అన్నారు. మండలంలోని కోడూరు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. పంటలను పరిశీలించిన మొక్కజొన్న రైతులకు పలు సూచనలు చేశారు. మొక్కజొన్న పంటలలో కలుపు నివారణ, ఎరువుల యాజమాన్యంపై వివరించారు. చేతులతో నెట్టుకని యంత్రం ద్వారా విత్తనాలు జల్లే పొలాన్ని ఆయన పరిశీలించారు. వరి రైతులు ఆరు సెంట్లు నారుమళ్లని తయారు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి.శైలజ వ్యవసాయ సహాయకులు ఎస్.కె.పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలి

**దత్తిరాజేరు, జూన్ 28 ప్రభాతవార్త :**



రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అమ్మాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు మహారాజన్ అన్నారు. మండలంలోని పెదమానాపురం సంతతోటలో శ్రీ కనకదుర్గ ట్రేడర్స్, కోల్లా నరసింహస్వామి సన్స్ విత్తనాలు ఎరువులు షాపులను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపులోని నిల్వలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ప్రతి ఒక్క రైతుకి బిల్లు విధిగా ఇవ్వాలని ఆదేశించారు. దీనిలో భాగంగా విత్తన నమూనాలు సేకరించి విత్తన పరీక్షా కేంద్రానికి పంపించాలని వ్యవసాయశాఖ అధికారి అనురాధకు తెలిపారు. విత్తనాల రేట్లు వివరాలు బోర్డును బయట అంటించాలని ఆదేశించారు. మొలక శాతం కట్టిన తరువాత నారు పోసుకోవాలని విత్తనశుద్ధి తప్పనిసరిగా రైతులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అనురాధ పాల్గొన్నారు.

# పార్టీకి తోడుగా ఉన్న ప్రతీ ఒక్క వైపిపీ కార్యకర్తకు అండగా ఉంటా

**బలిజిపేట, జూన్ 28 ప్రభాతవార్త :**



పార్టీకి తోడుగా ఉన్న ప్రతీ ఒక్క వైసిపి కార్యకర్తకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మంలంలోని వైసిపి పార్టీ సమీఓఆ సమావేశంలో ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని అయితే 25 ఏళ్ళగా తనకు తోడుగా నీడగా నిలుస్తూ వస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకులకు తాము ఇప్పుడు అండగా ఉంటానన్నారు. గత ఐదేళ జగనన్న పరిపాలన కాలంలో ప్రజలకు ఎంతోగానో మేలు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్ కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని ఖచ్చితంగా ప్రజలకు చేసిన మంచి అయతే వృదా పోదాన్నారు. మనకి భవిష్యత్ఓ ప్రజలు మళ్ళీ వాళ ల్లు తప్పును తెలుసుకుని మనవైపు నిలిచే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి అందరూ ధైర్యంగా ఉండి మీ గ్రామాలలో మన వర్గాకలు, మనల్ని నమ్ముకున్న ప్రజలకు అండగా నిలిచి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిడి గుడివాడ నాగమణి, జడ్పీటీసీ అలజంగి రవికుమార్, వైస్ ఎంపిపిలు బెవర హేమలత, సాయిరాం, మండ పార్టీ అద్యక్షుడు పావసల మురళీకృష్ణ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వ్యవసాయాధికారి ముమ్మర తనిఖీలు

**బాడంగి, జూన్ 28 ప్రభాతవార్త :**



మండల వ్యవసాయ అధికారి కె.శిరీష మండల కేంద్రంలో గ శ్రీ సిద్ధివినాయక ట్రేడర్స్ అండ్ ఫెర్టిలైజర్ షాప్‌ని తనిఖీ చేశారు. విత్తనాలు, ఎరువులు నాణ్యత ప్రమాణాలు కలిగినవి మాత్రమే విక్రయించాలని అధిక ధరలకే అమ్మిన నాణ్యత ప్రమాణాలు పాటించకపోయిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వరి మొక్కజొన్న విత్తనాలు తీసి పరీక్ష నిమిత్తం విత్తన పరీక్ష కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. ఈమె వెంట ఎఈఓ పుష్పలత కూడా పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి లక్ష్యం

**చీపురుపల్లి, జూన్ 28 ప్రభాతవార్త :**



రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి తెలుగుదేశం ప్రభుత్వం ఉమ్మడి కృషి జరుపుతుందని చీపురుపల్లి మాజీ శాసనసభ్యుడు గద్దేబాబూరావు అన్నారు. శుక్రవారం తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబునాయుడు పాలనలో రైతు సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను దశలవారీగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. పోలవలరం ప్రాజెక్టు నుంచి ప్రతి ఎకరాకు నీరు అందించే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వలసలు కూడా తగ్గుముఖం పడతాయన్నారు. పవన్‌కల్యాణ్ నాయకులు బావితరాలకు ఆధర్శంగా నిలుస్తారన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ఎన్డీఏ కూటమి పాలన రాష్ట్రంలో పరిపాలన చేయనున్నదన్నారు. చీపురుపల్లి పరిధిలో ఆర్‌ఇసిఎస్ ఉద్యోగాలు భర్తీ గత ప్రభుత్వంలో జరిగిన నియమకాలను రద్దు చేసే తాజాగా అర్హులైన వారని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

# వాహనాలు తనిఖీ

**కురుపాం, జూన్ 28 ప్రభాతవార్త :**



వాహనదారులు దృవీకరణ పత్రాలు కలిగి ఉంటూ ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని కురుపాం ఎస్.ఐ షణ్ముఖరావు అన్నారు. స్థానిక మెయిన్‌రోడ్డులో వాహనాలు తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టి, పలువురుకి అపరాధ రుసుము విదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

# ఆశీలు పాట వాయిదా

**గజపతినగరం, జూన్ 28 ప్రభాతవార్త :**



గజపతినగరం మేజర్ పంచాయతీ రోజువారి మార్కెట్ ఆశీలు వసూలుగాను శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన వేలం పాట వాయిదా పడింది. ఈవోపిఆర్‌డి జనార్ధనరావు, ఈవో మంత్రి రమణ, సర్పంచ్ నరవ కొండమ్మ సమక్షంలో చేపట్టిన ఈ వేలం పాటలో ఇద్దరు పాటదారులు మాత్రమే పాల్గొన్నారు. ప్రభుత్వ అప్సెట్ ధర మూడు లక్షల ఎనిమిది వేల 660 రూపాయలు కాగా, పాల దారులు సంచనా పైడిరాజు, గంటెడ అప్పలనాయుడు మధ్య జరిగిన వేలం పోటీలో పైడిరాజు 63 వేలు రూపాయలకు పాడారు. ప్రభుత్వ నిర్దేశ ధర కన్నా తక్కువ కావడంతో వచ్చే నెల మూడో తేదీకి ఆశీలు పాటను అధికారులు వాయిదా వేశారు.

# కర్రివలసలో ఘనంగా జరుపుకున్న బంగారమ్మ వారాలు



**పాచిపెంట, జూన్ 28 ప్రభాతవార్త :**

తరతరాలుగా హిందువుల్లో వస్తున్న ఆచారాలకు అనుగుణంగా కర్రివలస గ్రామంలో ఈ ఏడాది అందరూ సుభిక్షంగా ఉండాలని కర్రివలస గ్రామదేవత అయిన బంగారమ్మ వారాలు శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. ఏటా ప్రతి జూన్ నెలలో గ్రామ దేవతకు పసుపు కుంకాలతో పాటు కోళ్లు, చీరలు అమ్మవారికి గ్రామ ప్రజలు మొక్కులు తీర్చుకుంటారు. అందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ప్రసిద్ధి పంటలతో క్షేమంగా ఉండాలని బంగారమ్మ గుడి వద్ద మహిళలు తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఈ వారాలకు ఆబాల గోపాలలతో పాటు మహిళలు ఆడపిల్లలు అందరూ గ్రామ దేవత ఆశీర్వాదాలు తీసుకుంటారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

# ప్రోటోకాల్‌ను పాటించండి

**పార్వతీపురం, జూన్ 28 ప్రభాతవార్త :**



సార్వత్రిక ఎన్నికల అనంతరం మొట్టమొదటిసారిగా మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేగా గెలిచిన విజయ్‌చంద్ర సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటిసారిగా మున్సిపల్ కార్యాలయం చేసిన విజయచంద్రకు మున్సిపల్ కమిషనర్ సిబ్బంది ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం సమావేశ హాజరైన ఎమ్మెల్యే వైసీపి కౌన్సిలర్లను పరిచయం చేసుకున్నారు. అనరంతరం వైస్ చైర్మన్ గౌరీశ్వరి పుష్పగుచ్ఛంతో ఆయనకి సాదరంగా స్వాగతం పలికారు. గత ప్రభుత్వ హయాంలో చైర్‌పర్సన్ కుర్చీ పక్కనే ఎమ్మెల్యే కుర్చీ వేయడం ఆయన సమావేశాన్ని నడిపించడం వంటి కొత్త వరవడిలు చోటు చేసుకున్నాయి. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ప్రస్తుత ఎమ్మెల్యేకుప చైర్‌పర్సన్ కుర్చీ పక్కన తనకు కుర్చీ వేయడాన్ని ఎమ్మెల్యే సున్నితంగా తిరస్కరించారు. విశాఖ తదితర పట్టణ ప్రాంతాల్లో పలు సమావేశాలు చూశానని సభ నడిపించాల్సిన అధ్యక్షుడు పక్కన ఎమ్మెల్యేలు మంత్రులు కూర్చోవడం నేనెక్కడ చూడలేదని ఎమ్మెల్యే వివరించారు. సమావేశాల్లో గతంలో ఏం జరిగిందో తనకు అనవసరమని ఇక నుంచి అంతా నిబంధనల మేరకు అనుచరిస్తూ జరుగుతుందని కుర్చీని తొలగించాలని ఆయన వివరించారు. అధికారులు పోడియం దిగువన ఎమ్మెల్యే కుర్చీ ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో పట్టణ ప్రజలు ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి మంచి మెజారిటీ ఇచ్చారు .వారి ఆశలు ఆకాంక్షలు తీర్చేందుకు ప్రత్యేక శ్రద్ద చూపి రుణం తీర్చుకుంఉటానని అన్నారు. అజెండాల్లో 14 అంశాలను అధికారులు చదివి వినిపించారు. కౌన్సిలర్లు ఏవైనా సందేహాలు లేవెనెత్తితే ఎమ్మెల్యే ఎంతో సమయసూర్తితో సమాధానాలు ఇస్తూ సమస్య పరిష్కారానికి మార్గం చూపారు.

# విత్తనాల పంపిణీలో పాల్గొన్న ఎంపిపి

**లక్కవరపుకోట, జూన్ 28 ప్రభాతవార్త :**



మండలంలోని గనివాడ గ్రామంలోని శుక్రవారం జరిగిన ప్రభుత్వం సబ్సిడీపై అందించిన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎంపిపి గేదెల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులకు వరి విత్తనాలను సకాంలో అందజేయాలని విత్తనాల కొరత లేకుండా అధికారులు చర్లఉ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లు నాయుడు ఇతర నాయకులు ఆర్.బి.కె సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర టీడీపీ అద్యక్షుడు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**శృంగవరపుకోట, జూన్ 28 ప్రభాతవార్త :**



టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అమరావతిలోని టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావు శుక్రవారం టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పాల్గొని మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్ పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# నవధాన్యాలు సాగు పరిశీలన : స్టేట్ రీసోర్స్ పర్సన్

**గరుగుబిల్లి, జూన్ 28 ప్రభాతవార్త :**



మండలంలోని రావివలస, లఖనాపురం గ్రామాలలో 15 ఎకరాలనుంచి 30 ఎకరాలతో వేసుకున్న నవధాన్యాలు సాగును రైతు ముదిలి విజయంకుశం క్షేత్రంలో పరిశీలించడం జరిగింఇ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో వేసుకున్న నవధాన్యాలు వర్షాలు అనుకూలంగా ఉండటం వల్ల సాగు బాగా పెరగి, పచ్చి రొట్ట ఎరువుగా ఎక్కువగా తయారవుతుందని పశువుల దాణాతో పాటు, ఇంటికి అవసరమైన ఆకు కూరలు లభిస్తాయని 40 నుంచి 45 రోజులు లోపు భూమిలో కలియదున్నడం వల్ల ప్రదాన పంటకు అవసరమైన అన్ని రకాలు పోషకాలు పుష్కలంగా లబిస్తాయన్నారు. రైతు భరోసా కేంద్రాలు సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజనల తిమోటిక్ లీడ్ కె.ప్రకాష్, రీజన్ టెక్నికల్ అధికారి జి.హేమసుందర్, ఎస్ఎప్ఎ జి.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయంపై దృష్టి సారించాలి

## ఎంఎల్ఏ లోకం నాగ మాధవి -వల్లూరులో రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ

**నెల్లిమర్ల, జూన్ 28 ప్రభాతవార్త :**



రైతులు వ్యవసాయంపై దృష్టి సారించాలని ఎంఎల్ఏ లోకం నాగమాధవి అన్నారు. మండలంలోని వల్లూరు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ఎంఎల్ఏ నాగ మాధవి ముఖ్య అతిధిగా హాజరై తన చేతుల మీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సభలో ఆమె మాట్లాడుతూ భూములను సారవంతం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వ్యవసాయంలో సేంద్రియ పద్దతులను అవలంబించాలని ,ఉత్తమ ఫలితాలను , దిగుబడులను సాధించాలని అన్నారు. సబ్సిడీ విత్తనాలను అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో మహిళలు కూరగాయల పెంపకాన్ని చేపట్టాలని అన్నారు. సేంద్రియ ఎరువుల వినియోగం వల్ల మంచి ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుతాయని అన్నారు.గ్రామాల్లో పారిశుద్య వ్యవస్థను మెరుగు పరచేందుకు అధికారులుచర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంఎల్ఏ నాగమాధవి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌లతో పాటు టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి,ఎంపీపి అంబళ్ల సుధారాణి,టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్,బిజెపి నాయకుడు బూర్లె శ్రీధర్, సర్పంచ్ పంచాది జయలక్ష్మి, వ్యవసాయశాఖ జిల్లా అధికారి విటి రామారావు, చీపురుపల్లి ఎడిఎ ఎన్.కోటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి ఎం.పూర్ణిమ,ప్రకృతి వ్యవసాయ విభాగం అదికారి ఎం.ఆనందరావు,రైతు శిక్షణా కేంద్రం ఎఓ సంగీత, టిడిపి నాయకులు గేదెల రాజారావు, పోతల రాజప్పన్న,గురాన చక్రధర్, నల్లం శ్రీనివాసరావు,ఎంపీటీసీ లెంక నాగేశ్వరి, పంచాది జగన్నాధం, లెంక సన్యాసిరావు , ఎంపీడీఓ జి.రామారావు, తహసీల్దార్ డి.ధర్మరాజు , పంచాయితీ కార్యదర్శి ఎన్.మానస తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పీజీ సెట్ 2024 ఫలితాల్లో కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిల హవా



**శ్రీకాకుళం, జూన్ 28 ప్రభాతవార్త**

నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు గురువారం విడుదల చేసిన ఏపీ పీజీసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో శిరీష దుద్ది 7వ ర్యాంక్, 100 లోపు 7, 13, 16, 21, 24, 53, 66, 76 ర్యాంకులు మరియు ఫిజికల్ సైన్స్ విభాగంలో 25, 32 ర్యాంకులు మరియు స్టాటిస్టిక్ విభాగంలో 64, 100 ర్యాంకులు మరియు మ్యాథ్స్ విభాగంలో 15, 80 ర్యాంకులు మరియు ఎలక్ట్రానిక్స్ విభాగంలో 90వ ర్యాంకు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్ తెలిపారు. శివశంకర్ మాట్లాడుతూ కాకినాడ ఆదిత్య డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థినిలు ఐసెట్‌లోనే కాకుండా పీజీసెట్, ఎడ్‌సెట్ ఫలితాలలో కూడా ఉత్తమ ప్రతిభ చూపించారన్నారు. దీనికి కారణం తమ కళాశాలలో విద్యార్థి చేరిన మొదటి రోజు నుంచి సెట్స్‌పై అవగాహన తెచ్చి దానికి కావల్సిన శిక్షణ ఇవ్వడమే అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు మంచి క్యాంపస్ కొలువులు కూడా సాధించారన్నారు. కళాశాలలో ర్యాంకులను సాధించిన విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.వేణు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. ర్యాంకులను సాధించిన విద్యార్థినిలను కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ సుగుణారెరడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్.నాయుడు అభినందించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

## నౌపడలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

**సంతబొమ్మాళి, జూన్ 28 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలం నౌపడ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో డాక్టర్ ఫణి మాధవి శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఆయుష్ శాఖ సూచనలు మేరకు ముఖ్యంగా వృద్ధులు కోసం ఈ శిబిరం నిర్వహించారు. స్థానిక సత్యసాయి మందిరంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో వివిధ వ్యాధులతో బాధ పడుతున్న 52 మంది రోగులను ఆయుర్వేద వైద్యాధికారి ఫణి మాదవి వైద్యపరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందించారు. ఈ వైద్యశిబిరంలో బీపీ, షుగర్, హృదయ సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తులు, కీళ్ల నొప్పులు, గ్యాస్ట్రిక్, నరాల బలహీనత, చర్మవ్యాధులు తదితర వ్యాధులకు పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందించారు. ముఖ్యంగా ఆహార నియమాలు పాటించాలని యోగాసనాలు వేయడంతో ఆరోగ్యం మెరుగు పడుతుందని డాక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు యోగాసనాలు వేయించారు. ఈ వైద్య శిబిరంలో యోగా టీచర్ చంద్రశేఖర్, సత్తారు ఉషారాణి, వైద్య సిబ్బంది పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## గిరిధర్ మాస్టార్ దంపతులకు ఘన సన్మానం

**కంచిలి, జూన్ 28 ప్రభాతవార్త**

ఎక్కల ఎంపీపీ పాఠశాలలో హెచ్‌ఎంగా పని చేస్తున్న బాగా గిరిధర్ మాస్టార్ పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా గిరిధర్ దంపతులకు ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 ఎస్.శివరాంప్రసాద్, ఎంఈఓ2 చిట్టిబాబు, జెడ్పీహెచ్‌ఎస్1 డోలగోవిందపురం రమేష్, జెడ్పీహెచ్‌ఎస్ ఎంఎస్‌పల్లి భాస్కర్ రౌళో, కామేష్‌రెడ్డి, ఉమారావు మాస్టారు, జీవిత బెహరా రూపా సర్పంచ్ ప్రతినిధి ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక సదుపాయాల కల్పనకు రూ.58,285లు విరాళం

**కంచిలి, జూన్ 28 ప్రభాతవార్త**



ఉద్యోగ రీత్యా పోలాండ్ దేశంలో ఇచ్ఛాపురం మండలం లొద్దపుట్టి గ్రామానికి చెందిన యువకులు సామాజిక సేవలో తమ వంతు భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో లొద్దపుట్టి గ్రామానికి సమీపంలో ఉన్న సీతయ్య ఫౌండేషన్ స్వచ్ఛందసంస్థ సేవలకు తోడుగా ఆశ్రయం పొందుతున్న అభాగ్యులకు మౌళిక వసతుల కల్పనకు శుక్రవారం రూ.58,285 లను విరాళంగా అందజేశారు. ఆశ్రమ సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం పంచుకున్న లొద్దపుట్టి గ్రామయువతకు సీతయ్య ఫౌండేషన్ తరపున నిర్వాహకులు గుల్లరమేష్, మోహన్‌లు ధన్యవాదాలు తెలిపారు.

## మైక్రో క్రెడిట్ ప్లాన్ ద్వారా రుణాలు



**ఆముదాలవలస, జూన్ 28 ప్రభాతవార్త**

మండలంలో గల మహిళా సంఘాల సభ్యులకు మైక్రో క్రెడిట్ ప్లాన్ ద్వారా రుణాలు అందించేందుకు స్టేట్‌బ్యాంక్ సిద్ధంగా ఉందని బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ కామేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఎపిఎం కూర్మారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ స్వయంశక్తి సంఘాలకు సంఘాలలో పంచ సూత్రాలు పాటిస్తూ ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న సంఘాలకు మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం కావల్సినంత రుణం మంజూరు చేస్తామని చెప్పారు. మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు ద్వారా అధిక మొత్తంలో రుణం పొంది ఆర్థిక పరిపుష్టత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మితో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## అతిక్రమిస్తే నోటీసులు జారీ చేస్తాం

**రేగిడి, జూన్ 28 ప్రభాతవార్త**



రైతులకి ఎరువులు మరియు పురుగు మందులు అందుబాటులో ఉంచాలని అధిక ధరలకు అమ్మినట్టు తెలిస్తే అటువంటి విక్రయ కేంద్రాలను వెంటనే తనిఖీ చేసి స్టాఫ్ సేల్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని అగ్రికల్చర్ ఆఫీసర్ జి.మురళీకృష్ణ హెచ్చరించారు. మండలంలో గల ఉనుకూరు శ్రీలక్ష్మీ గణపతి ట్రేడర్స్, జోడుబందర శ్రీరామ ట్రేడర్స్, బూరాడ సెంటర్‌లో తదితర ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తున్న షాపులను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. షాప్ యజమానులతో ఏఓ మురళీకృష్ణ మాట్లాడుతూ రైతులకి అవసరమైన ఎరువులు, పురుగు మందులు రైతులకి అందుబాటులో ఉంచాలని అధిక ధరలకు అమ్మినట్లయితే తమ దృష్టికి వస్తే వెంటనే స్టాఫ్‌సేల్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని అలాంటి పరిస్థితి తెచ్చుకోవద్దని సూచించారు. ఏవో మురళీకృష్ణతో పాటు వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

## అప్పలనాయుడును కలిసిన గోవిందరావు



**సంతకవిటి, జూన్ 28 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ తూర్పు కాపు కార్పోరేషన్ ఛైర్మన్ కోళ్ల అప్పలనాయుడును శుక్రవారం సంతకవిటి మండలం మామిడిపల్లిలో రాజాం నియోజకవర్గ జనసేన అధ్యక్షులు గొర్లె గోవిందరావు, నియోజకవర్గ జనసేన నాయకులు మర్యాదపూర్వంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్, కొంచాడ త్రినాధరావు పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు రాక

**శ్రీకాకుళం, జూన్ 28 ప్రభాతవార్త**



కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఢిల్లీ నుంచి జిల్లాకు నేడు రానున్నారు. జిల్లాకు చేరుకుని శనివారం 80 అడుగుల రోడ్డులో గల క్యాంపు కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంటారు.

## సిపిఆర్‌పై అవగాహన అవసరం



**ఇచ్ఛాపురం, జూన్ 28 ప్రభాతవార్త**

అత్యవసర సమయంలో గుండెపోటు సంభవిస్తే ప్రథమ చికిత్సలో భాగంగా సిపిఆర్ అనే విధానంపై విద్యార్థులకు అవగాహన ఉండాలని వైద్యులు వెచ్చా సంతోష్ చెప్పారు. స్థానిక కస్తూర్బా బాలిక విద్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోవిడ్ తర్వాత గుండెపోటు మరణాలు అధికంగా ఉన్నాయని చెప్పారు. సిపిఆర్‌పై డెమో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెసిఐ అధ్యక్షులు షన్ముఖరావు, పవన్‌కుమార్, నవీన్, ఢిల్లేష్, రాజ్‌కుమార్, కాళ్ల జయదేవ్, స్పెషలాఫీసర్ శిరీష, సత్యవతి, జగదీశ్వరి, టంకాల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి : ఎమ్మెల్సీ నర్తు

**కంచిలి, జూన్ 28 ప్రభాతవార్త**



చేసిన సేవలు గుర్తింపునిస్తాయని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. శుక్రవారం కంచిలి మండలం జాడుపూడి గ్రామానికి చెందిన పిలక మోహనరావు రైల్వేలో ఉద్యోగం చేస్తూ పదవీ విరమణ చేసిన సందర్భంగా ఆయనను ఘనంగా పూలమాలతో సత్కరించారు. ఉద్యోగ నిర్వహణలో ప్రతి ఒక్కరూ చేస్తున్న పనిని బాధ్యతగా తీసుకుంటే గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రజల నుంచి కూడా మన్నన దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, బంగారు కురయ్య, మాదిన రామారావు, పిలక చినబాబు, బొడ్డ రాంకుమార్, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

## సంచార జాతుల కులాలుగా రెడ్డిక కులాన్ని గుర్తించాలి

**ఇచ్ఛాపురం, జూన్ 28 ప్రభాతవార్త**



సంచార జాతుల కులాలుగా రెడ్డిక కులాన్ని గుర్తించాలని రాష్ట్ర రెడ్డిక కులం సంఘం నాయకులు దుక్క లోకేశ్వరరావు చెప్పారు. ఈ మేరకు విజయవాడ స్టేట్ గెస్ట్‌హౌస్‌లో రాష్ట్ర డైరెక్టర్ భాట్పాయి పాట్నినకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. దేవుల మల్లిఖార్జునరావు, మహంకాళి శ్రీనివాసరావు, ఉప్పలపాటికి నాగలింగం తదితరులతో కలిసి రాష్ట్రంలో ఉన్న వివిధ సంచార, అర్ధసంచార విముక్త జాతుల సమస్యలను వివరించినట్లు చెప్పారు.

## పరిసరాల పరిశుభ్రతే ధ్యేయం



**కోటబొమ్మాళి, జూన్ 28 ప్రభాతవార్త**

గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టి వాటర్ ట్యాంకుల్లో, బావుల్లో క్లోరినేషన్ చేసి పరిసరాలు పరిశుభ్రత ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని టెక్కలి డిఎల్‌పిఓ ఐ.వి.రమణ అన్నారు. మండలం ఎత్తురాళ్లపాడు, శ్రీజగన్నాధపురం పంచాయతీల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ముందుగా సచివాలయంను సందర్శించి, సిబ్బంది హాజరు, పంచాయతీల రికార్డుల తనిఖీ చేశారు. గ్రామాల్లో ఆరోగ్య అవగాహన సర్వే చేస్తున్న సచివాలయం సిబ్బంది సర్వేపై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సనపల భాస్కరరావు, గుర్రయ్య మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యాభర్తల తగాదాలతో పిల్లలను అనాథులు చేయకండి

### జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత



**కోటబొమ్మాళి, జూన్ 28 ప్రభాతవార్త**

భార్యాభర్తలిద్దరూ చిన్న చిన్న మానసిక విభేదాలకు విడిపోవడం మంచిది కాదని దాని వల్ల మీ జీవితాలు అదే విధంగా మీ పిల్లలు జీవితాలు కూడా ఇబ్బందులలో పడతాయని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత అన్నారు. శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణలో వరకట్న నిషేద విషయాల కేసులు, భార్యాభర్తల కేసులపై చర్చలు జరిపి ఐదు జంటలను కలిపారు. భార్యాభర్తలు ఇద్దరు సంతోషంగా జీవితాన్ని గడపడానికి మరి పిల్లలతో పాటు సుఖశాంతులతో ఉండే విధంగా న్యాయమూర్తి కోర్టులోనే వారికి దండలు మార్పించి వారందరినీ సంతోషంగా ఇంటికి వెళ్లి సుఖంగా కలిసి ఉండమని వారికి అభినందనలు కూడా తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమం జరిపినందుకు న్యాయవాదులు అందరూ కూడా న్యాయమూర్తికి అభినందనలు తెలిపారు. వివాహం జరిగిన తర్వాత ఒక పవిత్ర బంధం జీవిత కాలం నిలబెట్టుకోవాలని న్యాయమూర్తిగా కోరారు. ఈకార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, ఏపీడీ డి.హరిప్రియ, ఎజిపి ఎస్.తిరుపతి, సీనియర్ న్యాయవాదులు, సిహెచ్.వెంకటరావు, వెలమన అప్పలనాయుడు, యు.తిరుమలరావు, వై.వెంకటరావు, కె.మన్మధరావు, పల్లి వాసుదేవరావు, పోలీస్ సిబ్బంది కక్షిదారులు పాల్గొన్నారు.

## 30న ఊడికలపాడులో సత్సంగ సమావేశం

**కోటబొమ్మాళి, జూన్ 28 ప్రభాతవార్త**

మండలం ఊడికలపాడు శ్రీరామ మందిర ప్రాంగణంలో ఈనెల 30వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సత్సంగ సమావేశం నిర్వహించడం జరుగుతుందని శ్రీరామకృష్ణ రమణ కరుణ గీతాశ్రమంకు చెందిన సనపల కరుణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సత్సంగ సమావేశానికి ప్రముఖ ప్రవచనకారులు దత్తపీఠం కాపు తెంబూరుకు చెందిన నిర్విషయానందస్వామి, దివ్య జీవన సంఘం సిపి పురంకు చెందిన ప్రకాశనందస్వామి, గీతోపాన్యాసకులు మక్కువకు చెందిన బొత్స హరిప్రసాదులు పాల్గొంటారని, ఉదయం 8 గంటలకు కోటబొమ్మాళి ఆర్య సమాజం వారిచే గాయత్రీ మహాయజ్ఞం నిర్వహిచడం జరుగుతుందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరు కావాలన్నారు. సత్సంగ సమావేశంలో పాల్గొన్న భక్తులకు నారాయణసేవ (అన్నప్రసాదం) ఉంటుందని ఆయన తెలిపారు.

శ్రీకాకుళం వార్త



## చెడు వ్యసనాలతో యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు : సీఐ

**రాజాం, జూన్ 28 ప్రభాతవార్త**



దేశానికి వెన్నెముక అయిన యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా భవిష్యత్తును చక్క దిద్దుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలు భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్, గంజాయి, వంటి మత్తు పదార్థాలకు, మద్యం, తదితర చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సలహాలు, సూచనలు చెప్పడంతో పాటు వారిని సన్మార్గంలో నడిపించే మార్గదర్శకులు కావాలని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదిగి ఉండాలే తప్పా తప్పుడు పనులు జోలికి వెళ్లొద్దని తెలిపారు.

## వరి విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**రణస్థలం, జూన్ 28ప్రభాతవార్త**

వరి విత్తనాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని తిరుపతిపాలేం సర్పంచ్ ఆకుల రవి కోరారు. శుక్రవారం ఆయన రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులంతా వరి విత్తనాలను సద్వినియోగం చేసుకొని పంట దిగుబడిని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండల రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి కాలువ తక్షణ మరమ్మత్తు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



**రణస్థలం, జూన్ 28ప్రభాతవార్త**

తోటపల్లి కాలువ తక్షణ మరమ్మత్తు పనులను శుక్రవారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ప్రారంభించారు. తోటపల్లి కాలువలో నియోజకవర్గం ప్రారంభ ప్రాంతమైన 12వ నెంబర్ కిలోమీటర్ నుండి కాలువ పూడికలతో నిండిపోయి ఉండటంతో గత నాలుగేళ్లుగా రైతులకు సాగు నీరు రాని పరిస్థితి నెల్కొంది. ఈ సమస్యను రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే తక్షణమే స్పందించి తోటపల్లి డీఈ హరిప్రసాద్, జేఈ రామలక్ష్మీలతో మాట్లాడి తక్షణ మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే స్థానిక రైతులు, ఎన్‌డిఏ కూటమి నాయకుల సమక్షంలో ప్రారంభించారు. మూడు కిలోమీటర్లు వరకు కాలువల్లో పూడికలు తీసిన వెంటనే రైతులకు సాగు నీరు అందుతుందని ఎమ్మెల్యేకు అధికారులు వివరించారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జోగిరాజు చిన్నమౌళి, ఇజ్జాడ శ్రీనివాసరావు, తెదేపా సీనియర్ నాయకులు పిషిణి జగన్నాధం, డీజీఎం ఆనందరావు, లంక శ్యామలరావు, ముప్పిడి సురేష్, ఇనపకుర్తి తోటయ్యదొర, డిజీఎం శ్రీనివాసరావు, నడుపూరి శ్రీను, మాతా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలే కొంప ముంచాయి

### -11 మంది నిందితులకు కటకటాల పాలు చేశాయి

**రాజాం, జూన్ 28 ప్రభాతవార్త**

రాజాం సమీపంలో గత మంగళవారం డొంకల మిల్లు సమీపంలో జరిగిన మద్యం మత్తులో కొట్లాటలో శ్రీకాకుళం పట్టణం గుజరాతిపేటకు చెందిన గౌతమ్‌పై దాడి చేసి గాయపర్చిన 11 మంది నిందితులను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. దాడికి పాల్పడిన వారిలో 11 మందితో పాటు ముగ్గురు మైనర్లు ఉన్నారని తెలిపారు. కుప్పిలి నవీన్‌పై గతంలో పలు కేసులు ఉన్నాయని తెలిపారు. పోలీసులు చెప్పిన వివరాలు ప్రకారం గుజరాతిపేటకు చెందిన గౌతం అనే వ్యక్తి రాజాం గొల్లవీధిలో జరిగిన ఒక ఫంక్షన్ కార్యక్రమానికి వచ్చి ఫంక్షన్ అనంతరం జీఎంఆర్ కేర్ జంక్షన్ వెళ్లి తిరిగి వస్తుండగా డొంకలమిల్లు సమీపానికి వచ్చేసరికి గురవాం గ్రామానికి చెందిన కుప్పిలి నవీన్, కోడిబోయిన కార్తీక్ అతినితో పాతకక్షతో మనసులో పెట్టుకుని ఆ సమయంలో బైక్‌పై వెళ్తున్న సమయంలో గౌతమ్‌ను గమనించిన కుప్పిలి నవీన్, కార్తీక్‌పై తన తోటి 14 మంది స్నేహితులతో కలిసి కర్రలు, కత్తులు చూపించి కొట్టడానికి ప్రయత్నించగా కార్తీక్ మరియు అతని స్నేహితులు పారిపోయే సమయంలో గౌతమ్ దొరకపోవడంతో అతను బైక్‌పై తీసుకుని వెళ్లి చిట్టినాయుడు తోటల సమీపంలో కర్రలతో, కత్తులతో, బెల్టులతో వాళ్లు ఇష్టానుసారం కొట్టినట్లు బెల్టు సహాయంతో గౌతమ్ మెడకు బిగించే సమయంలో జనాలు అలజడి ఉండడంతో అతన్ని విడిచిపెట్టి పారిపోయారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చగా 14 రోజులు రిమాండ్ విధించడంతో అంపోలు జైలుకు తరలించినట్లు రాజాం రూరల్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు.



# నేడే విశ్వ సమరం




## టి-20 ప్రపంచ విజేత ఎవరు?

### భారత్, దక్షిణాఫ్రికా మధ్య భీకర పోరు

### తుది అంకానికి వరల్డ్ కప్ 9వ ఎడిషన్

**న్యూఢిల్లీ:** క్రికెట్ సామ్రాజ్యంలో విశ్వ విజేతకై భీకర పోరు జరగనుంది. నేడు భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య వరల్డ్ కప్ ఫైనల్ పోరుకు సిద్ధమైంది. దీంతో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 టోర్నీ తుది అంకానికి చేరుకోనుంది. బార్బడోస్ వేదికగా 29వ తేదీ రాత్రి 8 గంటలకు ఫైనల్లో మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇందులో అమీతుమీ తేల్చుకునేందుకు టీమిండియా, దక్షిణాఫ్రికా సంసిద్ధులయ్యాయి. వీరిలో ఎవరు ప్రపంచ ఛాంపియన్ ఎవరనేది ఉత్కంఠత నెలకొంది. కాగా ఐసిసి టి-20 వరల్డ్ కప్ టోర్నీలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ 8 ఎడిషన్లు పూర్తయ్యాయి. ప్రస్తుతం 9వ ఎడిషన్ కొనసాగుతోంది. పూర్తయిన 8 ఎడిషన్లలో భారత్ ఒక్కసారి మాత్రమే ఛాంపియన్‌గా నిలిచింది. రెండోసారి వరల్డ్ కప్‌ను మళ్లీ సాధించుకోలేకపోయింది. టి-20 వరల్డ్ కప్ టోర్నీలు ప్రారంభమైనప్పటి నుండీ 8 ఎడిషన్లలో టీమిండియా తన మొదటి మ్యాచ్‌ల్లో ఓటమి కంటే అత్యధిక పర్యాయాలు విజయాలతోనే ప్రారంభమయ్యాయి. టీమిండియా ప్రపంచ కప్ గెలిచి 13 ఏళ్లు అవుతుంది. 2011లో భారత్ చివరిసారిగా ప్రపంచ కప్ సాధించింది. గత ఏడాది వన్డే వరల్డ్ కప్‌లో ఫైనల్స్‌కు చేరినా ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలై రన్నరప్‌గా నిలిచింది. టి 20 వరల్డ్ కప్ విషయానికి వస్తే పొట్టి ప్రపంచ కప్‌ను టీమిండియా 2007 ఆరంగేట్రం ఎడిషనల్‌లో సాధించింది. ఆ తర్వాత 2014 సంవత్సరంలో జరిగిన ప్రపంచ కప్ టోర్నీలో ఫైనల్‌కు చేరినా శ్రీలంక చేతిలో ఓటమిపాలై అప్పుడు కూడా రన్నరప్‌తో సరిపెట్టుకుంది. మళ్లీ ఇన్నాళ్లకు భారత్‌కు విశ్వ కప్‌ను గెలిచే అవకాశం వచ్చింది. ప్రస్తుత టి 20లో భారత్‌ను విశ్వ విజేతగా నిలపాలని రోహిత్ నాయకత్వంలోని భారత్ టీమ్ గట్టి పట్టుదలతో ఉంది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసి 13 ఏళ్ల విశ్వ విజేతగా నిలవాలని టీమిండియా గట్టి పట్టుదలతో ఉంది. భారత్ జట్టు ఈ టోర్నీలో ఇప్పటి వరకూ అజేయ జట్టుగా కొనసాగుతోంది. అయితే సూపర్-8లో భారత్ కెనడాతో ఆడాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. తదుపరి రెండో సెమీస్‌లో ఇంగ్లండ్‌ను 68 పరుగుల తేడాతో చిత్తు చేసి టీమిండియా ఫైనల్‌కు చేరింది. ఇక దక్షిణాఫ్రికా విషయానికి వస్తే ఈ జట్టు వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరడం ఇదే మొదటిసారి. 1992లో తొలి వన్డే కప్ ఆడిన సఫారీలు ఆ తర్వాత 8 వన్డే ప్రపంచకప్‌లు, 9 టీ 2 ప్రపంచ కప్‌లు ఆడితే తొలిసారి 2024, 9వ ఎడిషన్‌లో ఫైనల్‌కు అర్హత సాధించింది. 33 ఏళ్ల తమ పరిమిత ఓవర్ల క్రికెట్ చరిత్రలో లభించిన తొలి అవకాశాన్ని సఫారీలు అందిపుచ్చు కోవాలని తహతహలాడుతున్నారు. వరల్డ్ గెలవడం దక్షిణాఫ్రికన్ల చిరకాల కోరికగా మిగిలిపోయింది. ఇదిలా ఉంటే మార్క్రమ్ నేతృత్వంలోని దక్షిణాఫ్రికా తొలి సెమీ ఫైనల్లో పలు సంచలనా లకు కారణమైన ఆఫ్గనిస్థాన్‌పై ఘన విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ఈ టోర్నీలో ఇప్పటి వకూ ఆడిన 8 మ్యాచ్‌లోల్లోన వరుస విజయాలు సాధించిన దక్షిణాఫ్రికా అజేయ జట్టుగా కొనసాగుతోంది.




## ఒక్క రోజే 525 పరుగులతో

# వరల్డ్ రికార్డ్ బ్రేక్

### డాషింగ్ స్టార్ షఫాలీ వర్మ 205తో విధ్వంసం

### చరిత్రను తిరగరాసిన భారత్ అమ్మాయిలు

**న్యూఢిల్లీ:** టీమిండియా మహిళల జట్టు యంగ్ బ్యాటర్ షఫాలీ వర్మ విధ్వంసంతో వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేసింది. మహిళల టెస్ట్ మ్యాచ్‌లో ఒక్క రోజులో 4 వికెట్ల నష్టానికి అత్యధికంగా 525 పరుగులతో భారత్ అమ్మాయిలు చరిత్రను తిరగరాశారు. 2002లో బాంగ్లాదేశ్‌పై శ్రీలంక 9 వికెట్ల నష్టానికి 509 పరుగులు స్కోర్ చేయడంతో రికార్డు బద్దలైంది. దీన్ని అధిగమించి భారత్ తొలి రోజే 525 పరుగులు చేసింది. చెన్నై వేదికగా చెపాక్ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో శుక్రవారం ప్రారంభమైన ఏకైక టెస్టు మ్యాచ్‌లో మహిళల క్రికెట్‌లోనే డాషింగ్ ఓపెనర్ షఫాలీ అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ సాధించింది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా బౌలర్లను ఉతికి ఆరేస్తూ ఆమె 197 బంతుల్లో 205 పరుగులు, 23 ఫోర్లు, 8 సిక్స్‌లతో చెలరేగిపోయింది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా బ్యాటర్ అనటెల్ 248 బంతుల రికార్డ్‌ను షఫాలీ బ్రేక్ చేసింది. కాగా టీమిండియా నుండి టెస్టుల్లో డబుల్ సెంచరీ సాధించిన రెండో బ్యాటర్‌గా నిలిచింది. 2002లో అప్పటి భారత్ కెప్టెన్ మిథాలీ రాజ్ ఈ మార్క్ అందుకుంది. అంటే దాదాపు 22 ఏళ్ల తర్వాత మహిళల క్రికెట్‌లో టీమ్ ఇండియా బ్యాటర్ డబుల్ సెంచరీ కొట్టింది. ఇక షఫాలీ ఓవరాల్‌గా మహిళా క్రికెట్‌లో టెస్టు డబుల్ సెంచరీ సాధించిన 10వ బ్యాటర్‌గా నిలిచింది. ఇక వన్డే సిరీస్‌లో రెండు సెంచరీలతో మెరిసిన మరో ఓపెనర్ స్మృతి మంధాన శతక గర్జన చేసి రఫ్ఫాడించింది. షఫాలీతో కలిసి స్కోర్ బోర్డును ముందుకు నడిపించింది. ఈ మ్యాచ్‌లో మంధాన 161 బంతుల్లో 149 పరుగులు, 26 ఫోర్లు, 1 సిక్స్‌తో అదరగొట్టింది. అయితే ఒక్క పరుగు తేడాతో కెరీర్‌లో తొలి 150 పరుగులు మిస్ చేసుకుంది. వీరిద్దరూ తొలి వికెట్‌కు 292 పరుగుల భారీ భాగస్వామ్యం నిర్మించారు. ఇది మహిళల టెస్టు క్రికెట్‌లో అత్యధిక తొలి వికెట్ పార్ట్‌నర్‌షిప్ కావడం విశేషం. ఇక క్రీజులో హర్మన్ ప్రీత్ సింగ్ 42 పరుగులు, రీచా ఘోష్ 43 పరుగులు, జెమీమా రోడ్రిగ్స్ 55 పరుగులు చేసి జట్టు స్కోరును పెంచడంలో కీలకంగా వ్యవహరించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో దిల్మి టక్కర్ 2 వికెట్లు, క్లర్క్ 1 వికెట్‌ను పడగొట్టారు.

## పోర్చుగల్‌పై జార్జియా విజయం

### ముగిసిన యూరోకప్ లీగ్ దశ మ్యాచ్‌లు



**న్యూఢిల్లీ:** యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీలో పాల్గొంటున్న తొలి సారే జార్జియాజట్టు నాకౌట్ దశకు అర్హత సాధించింది. దీంతో యూరో టోర్నీ లీగ్ దశ మ్యాచ్‌లన్నీ పూర్తయ్యాయి. గ్రూప్ ఎఫ్‌లోభాగంగా జర్మనీలోని గెల్‌సెస్ కిర్చెస్‌లో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో జార్జియా 2-0 గోల్స్ తేడాతో 2016 ఛాంపియ్ పోర్చుగల్ జట్టుపై సంచలన విజయం నమోదు చేసింది. రెండో నిముషంలోనే క్వరాత్‌స్కెలియా గోల్‌తో జార్జియా 1-0తో ఆధిక్యతను సంపాదించింది. ఆ తర్వాత 57వ నిముషంలో లభించిన పెనాల్టీ కిక్‌ను మికడ్జె లక్ష్యాన్ని చేర్చడంతో జార్జియా ఆధిక్యం 2-0కు పెరిగింది. ఆ తర్వాత ఈ ఆధిక్యాన్ని కాపాడుకున్న జార్జియా విజయాన్ని ఖాయం చేసుకుంది. పోర్చుగల్ దిగ్గజ ప్లేయర్, కెవేటన్ క్రిస్టియానో రొనాల్డో 66 నిముషాల పాటు ఆడి ఆ తర్వాత మైదానం వీడాడు. రోనాల్డోను పక్కా ప్రణాళికతో కట్టడి చేయడంలో జార్జియా డిఫెండర్లు సఫలమయ్యారు. జార్జియా చేతిలో ఓడినపపటికీ ఇదే గ్రూప్‌లో ఆడిన తొలి రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన పోర్చుగల్ కూడా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గ్రూప్ ఎఫ్‌లోని మరో మ్యాచ్‌లో టర్కీ 2-1తో చెక్ రిపబ్లిక్‌ను ఓడించి నాకౌట్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. కాగా యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీ లీగ్‌దశ మ్యాచ్‌లన్నీ పూర్తికావడతో ఈ నెల 29నుండి ప్రిక్వార్టర్ ఫైనల్స్ జరుగనున్నాయి.

## ప్రపంచకప్‌లో రోహిత్ సూపర్ రికార్డ్

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రపంచ కప్‌లో సూపర్ రికార్డు సాధించాడు. ఐసిసి టి20 వరల్డ్ కప్ చరిత్రలోనే నాకౌట్ మ్యాచ్‌లో అర్ధ శతకం బాదిన తొలి భారత కెప్టెన్‌గా అరుదైన ఘనతను అందుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ కప్, 9వ ఎడిషన్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో 68 పరుగుల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ పోరులో రోహిత్ శర్మ 39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌ల సాయంతో 57 పరుగులతో హాఫ్ సెంచరీ బాదాడు. దీంతో టి20 వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ నమోదు చేసిన మొట్ట మొదటి టీమిండియా సారథిగా నిలిచాడు. 2007 టి20 ప్రపంచకప్ సెమీ ఫైనల్‌లో అప్పటి టీమిండియా కెప్టెన్ ధోనీ 21 బంతుల్లో 36 పరుగులు చేశాడు. ఇప్పటి వరకూ నాకౌట్ మ్యాచ్‌ల్లో భారత్ కెప్టెన్ చేసిన అత్యధిక స్కోర్ ఇదే. ఇప్పుడు రోహిత్ శర్మ ఆ రికార్డును బ్రేక్‌చేశాడు. అలాగే అంతర్జాతీయ టి 20ల్లో అత్యధిక విజయాలు మోదు చేసిన కెప్టెన్‌గాను రోహిత్ శర్మ రికార్డు సృష్టించి తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలోనే అతడు బాబర్ అజామ్ రికార్డును అధిగమించాడు. ఇప్పటి వరకూ 61 మ్యాచ్‌లకు కెప్టెన్సీ వహించిన రోహిత్ శర్మ 49 మ్యాచ్‌ల్లో జట్టును గెలిపించాడు. బాబర్ అజామ్ 85 మ్యాచ్‌ల్లో 48 విజయాలు అందుకున్నాడు. ఇక టి20 వరల్డ్ కప్ చరిత్రలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన తొలి టీమిండియా బ్యాటర్‌గా కూడా రోహిత్ శర్మ నిలిచాడు. టి 20 ప్రపంచ కప్‌లో ఇప్పటి వరకూ ఈ హిట్ మ్యాన్ 50 సిక్స్‌లు బాదాడు. కాగా టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో 5 వేలపరుగుల మార్క్‌ను టచ్‌చేశాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ 12,883 పరుగులతో అగ్రస్థానంలో నిలిచాడు. ధోనీ 11,307 పరుగులు, మహ్మద్ అజారుద్దీన్ 8,095 పరుగులు, గంగూలీ 7,643 పరుగులతో రోహిత కన్నా ముందున్నారు.

## పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ యువ అథ్లెట్ కిరణ్




**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ యువ అథ్లెట్ కిరణ్ పహల్ అర్హత సాధించింది. జాతీయ ఇంటర్ స్టేట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా పంచకులలో జరిగిన మహిళల 400 మీటర్ల రేసును 50.92 సెకన్లలో ముగించడం ద్వారా విశ్వ క్రీడల బెర్తు దక్కించుకుంది. ఇదే పోటీలో పాల్గొన్న దేవి అనిబ 53.44 సెకన్లలోను, స్నేహ 53.51 సెకన్లలోను వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచారు. 400 మీటర్ల విభాగంలో అర్హత మార్క్‌ను 50.95 సెకన్లగా నిర్ణయించగా, కిరన్ తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన కనపరిచింది.

# అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా..

**ముంబై, జూన్ 28:** దేశంలోనే అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా అగ్ర స్థానంలో నిలిచింది. బ్రాండ్ ఫైనాన్స్ ఇండియా నుంచి వెలువడిన 2024 నివేదిక ప్రకారం గతేడాదితో పోలిస్తే 9శాతం వృద్ధితో 28.6 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువతో టాటా గ్రూప్ మొదటి స్థానం దక్కించుకుంది. ఐపిఎల్ స్పాన్సర్‌షిప్ ద్వారా టాటా గ్రూప్ చాలా లాభపడింది. ఐపిఎల్‌లో టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించడం ద్వారా టాటా బ్రాండ్ విలువ గతంతో పోలిస్తే పెరిగిందని అంచనా వేస్తున్నారు. వివిధ బ్రాండ్‌ల విలువపై పరిశోధన, సలహా సేవలను అందించే బ్రాండ్ ఫైనాన్స్ కంపెనీ నివేదిక విడుదల చేసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ని స్పాన్సర్ చేయడం ద్వారా టాటా బ్రాండ్ విలువ 9 శాతం పెరిగిందని అంచనా వేసింది. ఒక భారతీయ బ్రాండ్ విలువ దాదాపు 30 బిలియన్ డాలర్లకు చేరుకోవడం ఇదే తొలిసారి. ఇండియన్ మార్కెట్లో టాటా తర్వాత అత్యంత విలువైన బ్రాండ్ ఇన్ఫోసిస్ నిలిచింది. గత యేడాది ఐటి రంగం మందగించినప్పటికీ, ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువ 9శాతం పెరిగి 14.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బలమైన భారత ఆర్థిక వ్యవస్థ ఇందుకు కారణంగా భావిస్తున్నారు. రెండవ అత్యంత విలువైన బ్రాండ్ ఇన్ఫోసిస్ యొక్క 14.2 బిలియన్ డాలర్ల విలువతో పోలిస్తే, నంబర్ వన్ టాటా బ్రాండ్ విలువ 28.6 బిలియన్ డాలర్ల వద్ద 101.41 శాతం ఎక్కువ. అంటే రెట్టింపు కంటే ఎక్కువ. హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ విలీనం తర్వాత, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఇప్పుడు మూడవ అతిపెద్ద బ్రాండ్‌గా మారింది. దీని బ్రాండ్ విలువ 10.4 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. ఐటి రంగలో బ్రాండ్ విలువ పరంగా టిసిఎస్ బ్రాండ్ 19.2 బిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో ఉంది. గత యేడాది హెచ్‌సిఎల్ టెక్ బ్రాండ్ విలువ 16శాతం పెరిగి 7.6 బిలియన్ డాలర్లకు చేరుకుంది. విప్రో విలువ 8 శాతం తగ్గి 5.8 బిలియన్ డాలర్లకు చేరుకోగా, టెక్ మహీంద్రా అండ్ విలువ 10శాతం తగ్గి 3.1 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బ్యాంకింగ్ బ్రాండ్లలో ఇండియన్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంకు, యూనియన్ బ్యాంకులు రెండంకెల వృద్ధిని నమోదు చేశాయి. టెలికం రంగం బ్రాండ్ విలువలో 61శాతం వృద్ధి కనిపించింది. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి దిగ్గజాలు రాణించడం ఇందుకు దోహదం చేసింది. ఆతర్వాత రంగాలవారీ వృద్ధివిషయంలో బ్యాంకింగ్, గనులు, ఇనుము, ఉక్కు రంగాలు నిలిచాయి.




## టారిఫ్‌లు పెంచిన ఎయిర్‌టెల్..

**ముంబై, జూన్ 28:** టెలికం కంపెనీలు వినియోగదారులకు షాక్ ఇస్తున్నాయి. ఇప్పటికే జియో టారిఫ్‌లను భారీగా పెంచగా, తాజాగా ఎయిర్‌టెల్ కూడా టారిప్లను పెంచింది. భారతీ ఎయిర్‌టెల్ శుక్రవారం మొబైల్ టారిఫ్‌లను జులై 3 నుంచి 11శాతం-21శాతం పెంచనుంది. రిలయన్స్ జియో మొబైల్ టారిఫ్‌లలో 12-27శాతం పెంచిన విషయం విదితమే. దీంతో దేశంలోని ప్రధాన టెలికం సంస్థలు టారిఫ్‌లు పెంచడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అపరిమిత వాయిస్ ప్లాన్‌లలో ఎయిర్‌టెల్ టారిఫ్‌ను రూ.179 నుంచి రూ.199కి, రూ.455 నుంచి రూ.599కి, రూ.1,799 నుంచి రూ.1,999కి పెంచినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. ఎయిర్‌టెల్ తన మొబైల్ టారిఫ్‌లను కూడా సవరిస్తుంది. సవరించిన టారిఫ్‌లు జులై 3, 2024 నుంచి అమల్లోకి వస్తాయి. ఎంట్రీ లెవల్ ప్లాన్‌లపై చాలా తక్కువ ధర పెరుగుదల ఉండేలా మేము నిర్ధారించాము అని భారతీ ఎయిర్‌టెల్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. భారతీ ఎయిర్‌టెల్ భారతదేశంలోని టెల్కోలకు ఆర్థికంగా ఆరోగ్యకరమైన వ్యాపార నమూనాను ప్రారంభించడానికి మొబైల్ సగటు ఆదాయం ప్రతి వినియోగదారు రూ.300 కంటే ఎక్కువగా ఉండాలని పేర్కొంది. ప్రారంభ ట్రేడింగ్‌లో, భారతీఎయిర్‌టెల్ షేర్లు రూ.18.25 పెరిగి రూ.1,490.05వద్ద ట్రేడయ్యాయి. వొడాఫోన్ ఐడియా కూడా టారిఫ్‌లు పెంచే అవకాశం ఉంది. ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అక్షయ మూంద్రా కూడా మే 17న ఎర్నింగ్స్ కాల్ సందర్భంగా టారిఫ్ పెంపునకు పిలుపు నిచ్చారు. వొడాఫోన్ ఐడియా యొక్క టర్న్ అరౌండ్ వ్యూహం టారిఫ్ పెంపుపై ఆధారపడి ఉంటుంద న్నారు. నెట్‌వర్క్ విస్తరణలో పెట్టుబడి లేకపోవడం వల్ల కంపెనీ నష్టాలను నివేదిస్తోందని పేర్కొన్న విషయం విదితమే.




## రిలయన్స్ టర్నోవర్ రూ.21 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, జూన్ 28:** ముఖేష్‌అంబానీ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి అరుదైన ఘనత సాధించింది. మార్కెట్ విలువపరంగా రూ.21 లక్షల కోట్లతో సరికొత్త మైలురాయిని చేరుకుంది. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ కంపెనీగా రిలయన్స్ నిలిచింది. శుక్రవారం మార్కెట్ ప్రారంభంలోనే కంపెనీ షేరు సరికొత్త గరిష్టానికి చేరింది. ఒకానొక సమ యంలో కంపెనీ షేరు విలువ 1.69 శాతం పెరిగి రూ.3,129కి చేరుకోవడంతో మార్కెట్ విలువ పెరిగింది. దీంతో రిలయన్స్ ఈ ఘనత సొంతం చేసుకుంది. ఈ యేడాది ప్రారంభం నుంచి స్టాక్ విలువ ఇప్పటివరకు 20 శాతానికి పైగా పెరిగింది. తన టారిఫ్‌లను పెంచనున్నట్లు టెలికం సంస్థ రిలయన్స్ జియో ప్రకటించింది. ఒక్కో ప్లాన్ మీద కనిష్టంగా 12.5 శాతం నుంచి గరిష్టంగా 25శాతం వరకు పెంచింది. కొత్త రీఛార్జి ప్లాన్లనూ తీసుకొచ్చింది. కొత్త టారిఫ్ అమలు నాటి నుంచి రోజుకు 2జిబి కంటే ఎక్కువ డేటా ఇచ్చే ప్లాన్లలో మాత్రమే అపరిమిత 5జి డేటా సౌకర్యం ఉంటుందని వెల్లడించింది. ఈ కొత్త ధరలు జులై 3 నుంచి అమల్లోకి వస్తాయి. ఈ ప్రకటనతో షేర్లు పుంజుకున్నాయి. అదే సమయంలో బ్రోకరేజ్ సంస్థలు కూడా సానుకూల రేటింగ్‌లు ఇవ్వడం రిలయన్స్‌కు కలిసొచ్చింది.




# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 210 పాయింట్లు నష్టపోయి 79,032 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 33పాయింట్లు నష్టపోయి 24,010 పాయింట్ల వద్ద స్థిరపడింది. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, టైటాన్ కంపెనీ, ఎస్‌పిఐఎన్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటిసి, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, ఎల్‌అండ్‌టి, అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీలో ఒఎన్‌జిసి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా మోటార్స్ అత్యధికంగా లాభపడగా, ఇండస్ ఇండ్ బ్యాంకున భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐఇసై బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెక్టోరల్‌లో హెల్త్‌కేర్, మెటల్, పిఎస్‌యు బ్యాంకు, ఆయిల్ అండ్ గ్యాస్, రియాల్టీ 0.5-1శాతం పెరగ్గా, బ్యాంకు ఇండెక్స్ ఒకశాతం, కేపిటల్ గూడ్స్ ఇండెక్స్ 0.4శాతం క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5శాతం చొప్పున పెరిగాయి. సానుకూల దేశీయ మార్కెట్లు, ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోల కారణంగా భారత్ రూపాయి స్వల్పంగా 0.02శాతం లాభపడింది. జెపి మోర్గాన్ ఎమర్జింగ్ మార్కెట్స్ బాండ్ ఇండెక్స్‌లో భారతీయ బాండ్లను చేర్చడం వల్ల రూపాయి ముందు రోజు 83.3750కి పెరిగింది. అయితే సానుకూల యుఎస్ డాలర్, ముడి చమురు ధరల పెరుగుదల భారీ లాభాలను పరిమితం చేసింది.



## బ్రెజిల్‌లో 'బజాజ్ ఆటో' కొత్త యూనిట్

**బ్రసిలియా, జూన్ 28:** ప్రముఖ టూ వీలర్ తయారీ సంస్థ 'బజాజ్ ఆటో' బ్రెజిల్‌లో కొత్తప్లాంట్ ప్రారంభించింది. ఈ కొత్త సదుపాయంతో కంపెనీ సంవత్సరానికి 20వేల యూనిట్ల వాహనాలను ఉత్పత్తిచేస్తుంది. ఇప్పటికే వంద దేశాల్లో కంపెనీ తన వాహనాలను విక్రయిస్తోంది. ఈ కొత్త ప్లాంట్‌లో ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. కాబట్టి మరిన్ని దేశాలకు బజాజ్ వాహనాలు ఎగుమతి అయ్యే అవకాశం ఉంది. కంపెనీ ఈ కొత్త ప్లాంట్‌లో తన ఉత్పత్తి సామర్థ్యాన్ని 50వేల యూనిట్లకు విస్తరించనున్నట్లు తెలిసిందే. ఇందులో కేవలం వాహనాలు మాత్రమే కాకఉండా వాహనాలకు కావలసిన విడి భాగాలను కూడా ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. ప్రారంభంలో కంపెనీ బజాజ్ డామినర్ బైకులను మాత్రమే ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. బ్రెజిల్ దేశంలో ఉత్పత్తి చేసిన డామినార్ బైకులు లాటిన్ అమెరికన్ మార్కెట్‌లో విక్రయించనున్నారు. కంపెనీ సొంత ప్లాంట్ ఏర్పాటు చేయడంతో ఉత్పిత్తి పెరుగుతుంది. తద్వారా కస్టమర్లకు త్వరితగతిన వాహనాలను డెలివరీ చేయవచ్చని బజాజ్ ఆటో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేష్ శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ యేడాది మొదటి ఐదు నెలల్లో బ్రెజిల్‌లో మోటార్ సైకిల్ అమ్మకాలు 20శాతం కంటే ఎక్కువ పెరిగాయి. డేటా ప్రకారం 2024లో దక్షిణ అమెరికా మోటార్ సైకిల్ మార్కెట్ భారీగా పుంజుకుంది. భారతదేశంలో కూడా బజాజ్ ఆటో అమ్మకాలు ఆశాజనకంగానే ఉన్నట్లు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ వెల్లడించింది.



## హెచ్‌సిఎల్ టెక్‌లో బ్లాక్ డీల్..

**ముంబై, జూన్ 28:** హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌కు చెందిన 1.24 కోట్ల ఈక్విటీ షేర్లు జూన్ 28, శుక్రవారం విక్రయించారు. మొత్తం రూ.1,788.3 కోట్ల విలువైన బ్లాక్ డీల్ జరిగింది. విక్రయదారులు లేదా కొనుగోలుదారుల వివరాలు వెంటనే తెలియరాలేదు. బ్లాక్ డీల్‌లో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌లో 0.45శాతం ఈక్విటీ వాటా ఒక్కో షేరుకు రూ.1,440.5గామారినట్లు తెలిసింది. ఇదిక్రితం ముగింపుతో పోలిస్తే దాదాపు ఒకశాతం తగ్గింపుతో ఉంది. యుఎస్‌లో బలహీనమైన క్లయింట్ వ్యయంతో ఐటి సంస్థలు కష్టపడుతున్నందున, హెచ్‌సిఎల్ టెక్ స్టాక్ ఈ సంవత్సరం ఇప్పటి వరకు దాదాపు 2 శాతం క్షీణించింది. ఇదే కాలంలో బెంచ్‌మార్క్ నిఫ్టీ50 పది శాతానికి పైగా లాభపడింది. అయితే గత నెలలో ఈ స్టాక్ నిఫ్టీ50ని అధిగమించింది. ఈ వారం మాక్వేరీ హెచ్‌సిఎల్ టెక్ స్టాక్‌పై తన రేటింగ్‌ను 'అవుట్ పెర్ఫార్మ్'కి అప్‌గ్రేడ్‌చేసింది. అయితే టార్గెట్‌ధరను రూ.1,800కి పెంచింది. ఇది చివరి ముగింపు ధర కంటే దాదాపు 24 శాతం పెరుగుదలను సూచిస్తుంది. హెచ్‌సిఎల్ టెక్, లాభాల మార్జిన్‌లు గత కొన్ని సంవత్సరాలుగా వేగవంతమైన నియామకాలు, వ్యాపార వృద్ధికి మద్దతుగా వర్క్‌ఫోర్స్ విస్తరణ కారణంగా ఒత్తిడిలో ఉన్నాయి. ఇది తాత్కాలికంగా ఖర్చులను పెంచింది. సంస్థ ఇటీవల తక్కువ వేతన స్కేల్స్‌లో ఫ్రెషర్‌లను ఆన్ బోర్డింగ్ చేయడం ద్వారా నియామక వ్యూహాన్ని మార్చిందని, వర్క్ ఫోర్స్ ఖర్చులను తక్కువగా ఉంచిందని మాక్వేరీ పేర్కొంది. 2025లో హెచ్‌సిఎల్‌టెక్నాలజీస్ మార్జిన్‌లుఇప్పటికీ మ్యూట్‌గా ఉండవచ్చని భావిస్తున్న ప్పటికీ, కంపెనీ కొత్త వర్క్‌ఫోర్స్, పెరిగిన వినియోగం 2026, 2027లో మార్జిన్ విస్తరణకు సహాయపడుతుందని పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.